


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**ముమ్మిడివరంలో యువకుల గల్లంతుపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి**
- రాష్ట్రంలో నీటి వనరుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశం 4




## పసుపుమయం 'కడప' గడప

# నేటి నుంచే 'మహానాడు' పండుగ!



- కడప చేరుకున్న సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్, అగ్రనాయకులు
- లోకేష్ మార్క్.. మరో చరిత్రకు నాంది
- సిక్స్ పాయింట్ ఫార్ములాతో పార్టీకి కొత్త రూపు
- మూడు రోజుల మహా సంబరానికి ఘనంగా ఏర్పాట్లు
- నేడు, రేపు ప్రతినిధుల సభ
- తీర్మానాలపై చర్చ, జాతీయ అధ్యక్షుడి ఎన్నిక
- చివరి రోజు 29న 5 లక్షల మందితో భారీ బహిరంగసభ

- వివరాలు 2,3లో...

## ముగిసిన కుప్పం పర్యటన 4

చంద్రబాబుకు సాదర వీడ్కోలు

## సౌర విద్యుత్ హబ్‌గా ఏపీ

సీఎం చంద్రబాబు 5

## గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమే లక్ష్యం

సీఎం చంద్రబాబు 4

## నైరుతి ముందస్తు పలకరింపు 5

శుభపరిణామం: సీఎం చంద్రబాబు

కుప్పంలోని నూతన నివాసంలో..

## ప్రజలను కలుసుకున్న మంత్రి లోకేష్

- వివిధ సమస్యలపై వినతులు స్వీకరణ
- సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామీ 6





ప్రధాని మన్‌కీ బాత్‌లో యోగాంధ్ర ప్రస్తావన
- మంత్రి లోకేష్ ధన్యవాదాలు 6

మహానాడుకు వెళుతూ..

## కార్యకర్త టీ కొట్టుకు మంత్రి లోకేష్



- అభిమాన నేత కదిలిరావడంతో చెంగాచారి భావోద్వేగం 5
- ఆత్మీయ పలకరింపుతో అవధులు దాటిన ఆనందం

చైతన్యరథం




# పసుపుమయం 'కడప' గడప

## నేటి నుంచే 'మహానాడు' పండుగ!

- కడప చేరుకున్న సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్, అగ్రనాయకులు
- లోకేష్ మార్క్.. మరో చరిత్రకు నాంది
- సిక్స్ పాయింట్ ఫార్ములాతో పార్టీకి కొత్త రూపు
- మూడు రోజుల మహా సంబరానికి ఘనంగా ఏర్పాట్లు
- నేడు, రేపు ప్రతినిధుల సభ
- తీర్మానాలపై చర్చ, జాతీయ అధ్యక్షుడి ఎన్నిక
- చివరి రోజు 29న 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ

కడపలో మూడు రోజులుపాటు జరిగే పసుపు పండుగ మహానాడుకు సర్వం సిద్ధమైంది. మంగళవారం నుంచి జరిగే తెలుగుదేశం పార్టీ మహానాడుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున మహానాడుకు తరలివస్తున్నారు. ఇప్పటికే పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్‌తో పాటు పార్టీకి చెందిన అగ్ర నేతలు అందరూ కడపకు చేరుకున్నారు. కడప గడ్డపై జరిగే తొలి మహానాడు చరిత్రలో నిలిచిపోయేలా న భూతో న భవిష్యత్ అనేలా నిర్వహించనున్నారు. అందుకు తగ్గ ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. ఇతర ప్రాంతాల్లో జరిగిన మహానాడు కంటే వినూత్నంగా.. విభిన్నంగా ఏర్పాట్లు పూర్తి చేశారు. లక్షలాదిగా ప్రజలు నాయకులు తరలి రానున్న నేపథ్యంలో అందుకు అవసరమైన వసతి, భోజన సౌకర్యం, తాగునీరు, వైద్య సదుపాయం, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ముఖ్య నాయకులు, అధికారులతో మంత్రులు సమీక్షలు నిర్వహించారు. ఈ వేడుక దిగ్విజయంగా పూర్తి చేసి చరిత్రలో నిలిచిపోయేలా ఈ మహానాడు గురించి చెప్పుకునేలా విజయవంతం చేద్దామని మంత్రులు



పిలుపు ఇచ్చారు.

### లోకేష్ మార్క్

కడప మహానాడుపై మంత్రి లోకేష్ మార్క్ కనిపించనుంది. పార్టీకి కొత్త లుక్ తెచ్చేలా సిక్స్ పాయింట్ ఫార్ములాలను ఆయన రూపొందించారు. తెలుగు జాతి – విశ్వ ఖ్యాతి, స్త్రీ శక్తి, పేదల సేవలో, యువగళం, అన్నదాతకు అండ, కార్యకర్తే అధినేత.. అనే ఆరు కొత్త విధానాలకు రూపకల్పన చేశారు. పార్టీ మూల సిద్ధాంతాల స్ఫూర్తితో.. ప్రస్తుత, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా కొత్త విధానాలపై మంత్రి లోకేష్ కసరత్తు చేశారు. ఫ్రెష్ లుక్.. యంగ్ బ్లడ్ థీమ్‌తో కడప మహానాడు ఉండబోతోందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మహానాడును తొలిసారిగా కడపలో చేపట్టనుండటంతో దీనిపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. ఇప్పటి వరకు రాయలసీమలో తిరుపతి మినహా మరే ప్రాంతంలోనూ మహానాడు జరగలేదు. ఇప్పటి వరకు మొత్తంగా 30 మహానాడులు జరిగాయి. ఈ 30లో ఎక్కువగా హైదరాబాద్‌లోనే జరిగాయి.

### ప్రతినిధుల నమోదుతో ప్రారంభం

27, 28, 29 తేదీల్లో మహానాడు జరగనుండగా తొలి రెండు రోజులు పార్టీ ప్రతినిధుల సభ జరుగుతుంది. సుమారు 30 వేల మంది ప్రతినిధులు అవుతారని అంచనా వేస్తున్నారు. దీనికి తగినట్లగా సభప్రాంగణం, భోజన సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నారు. చివరి రోజున 5 లక్షల మందితో భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు చేస్తున్నారు. తొలిరోజు మంగళవారం ఉదయం 8.30 గంటలకు ప్రతినిధుల నమోదుతో మహానాడు ప్రారంభం కానుంది. అనంతరం పార్టీ చరిత్రను వివరిస్తూ రూపొందించిన ఫొటో ఎగ్జిబిషన్, రక్తదాన శిబిరాల్ని ప్రారంభిస్తారు. తర్వాత పార్టీ జెండా ఆవిష్కరణ, జ్యోతి ప్రజ్వలన, ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించనున్నారు. మా తెలుగు తల్లికి గీతాలాపనతో కార్యక్రమం లాంఛనంగా ప్రారంభం కానుంది. అనంతరం మరణించిన పార్టీ కార్యకర్తలకు, నేతలకు మహానాడు వేదిక ద్వారా సంతాపం తెలపనుంది. పార్టీ ప్రధాన కార్యదర్శి నివేదిక, రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు స్వాగత ప్రసంగం, పార్టీ జమా ఖర్చులపై కోశాధికారి నివేదిక ఉంటాయి. 11.50కి పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభోపన్యాసం చేస్తారు. పార్టీ సంస్థాగత నిర్మాణం, భవిష్యత్తు కార్యాచరణ, పార్టీ మౌలిక సిద్ధాంతాలపై శ్రేణులకు నేతలు దిశానిర్దేశం చేయనున్నారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రూపొందించిన ఆరు సూత్రాల ఆవిష్కరణ. నియమావళిలో సవరణలపై ప్రధానంగా చర్చ జరగనుంది. ఆరు సూత్రాల్లో మొదటి రెండు సూత్రాలపై మొదటిరోజు చర్చ జరుగనుంది. అలాగే పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నికకు నోటిఫికేషన్ ఇవ్వనున్నారు.

భోజన విరామం అనంతరం ఆరు సూత్రాల్లో మొదటిదైన కార్యకర్తే అధినేత అంశంపై చర్చించనున్నారు. ఇందులో భాగంగా పార్టీ సంస్థాగత నిర్మాణం, కుటుంబ సాధికార సారథి, క్యూబ్స్, మై టీడీపీ యాప్‌తో పాటు శ్రేణుల సంక్షేమం కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై విస్తృతంగా చర్చిస్తారు. సాయంత్రం ఆరు సూత్రాల్లో రెండోదైన యువగళం అంశంపై చర్చ ఉంటుంది. ఇందులో భాగంగా యువత సంక్షేమం కోసం తీసుకోవాల్సిన చర్యలు, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు, రాష్ట్రంలో అభివృద్ధి వికేంద్రీకరణ– వెనుకబడిన ప్రాంతాలపై శ్రద్ధ, ప్రజా పాలనలో సాంకేతిక విజ్ఞానం–వాట్సప్ గవర్నెన్స్‌పై చర్చలు జరగనున్నాయి.

### యుగపురుషుడికి నివాళి

మహానాడు రెండో రోజు పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ 102వ జయంతి సందర్భంగా యుగపురుషుడికి మహానాడు వేదిక ద్వారా ఘన నివాళి అర్పించనున్నారు. అదే రోజు కూటమి ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై రూపొందించిన తీర్మానాలపై ప్రధానంగా చర్చించనున్నారు. తెలుగుజాతి – విశ్వఖ్యాతి అంశంపై కీలక చర్చ జరగనుంది. ఇందులో భాగంగా సంస్కరణల్లో మేటి ఎన్టీఆర్, చంద్రబాబు పాలనలో ప్రగతిపథంలో రాష్ట్రం, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు, తెలుగుదేశం ఘన విజయాలు–40 ఏళ్ల టీడీపీ ప్రస్థానంపై చర్చ జరుగుతుంది.

### పలు అంశాలపై చర్చలు

భోజన విరామం అనంతరం స్త్రీ శక్తి అంశంపై చర్చించనున్నారు. ఇందులో భాగంగా మహిళా సంక్షేమం, సాధికారత, పటిష్టంగా శాంతిభద్రతలు అంశాలపై చర్చలు జరగనున్నాయి సాయంత్రం సామాజిక న్యాయం–పేదల ప్రగతిపై చర్చిస్తారు. పేదిరికం లేని సమాజం పీ4 సంకల్పం, స్వర్ణాంధ్ర విజన్‌ఏ2047 సాధన దిశగా, గృహనిర్మాణం, అందరికీ అందుబాటులో విద్య, వైద్యం విషయాలపై చర్చలు జరుపుతారు.

అదే రోజు చివర్లో అన్నదాతకు అండ అనే అంశంపై చర్చించనున్నారు. ఇందులో భాగంగా సాంకేతిక పరిజ్ఞానంతో లాభసాటి వ్యవసాయం, శరవేగంగా సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, విద్యుత్ రంగంలో విప్లవాత్మక నిర్ణయాలపై చర్చించి తీర్మానించనున్నారు. తీర్మానాల అనంతరం

- (మిగతా వివరాలు 3లో)

# పసుపుమయం 'కడప' గడప







(2వ పేజీ తరువాయి)

పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నిక, ప్రమాణం, అధ్యక్షుడి ప్రసంగ కార్యక్రమాలు జరుగనున్నాయి. పలు రాష్ట్రాల్లో వరుసగా ఒకే పార్టీ ప్రభుత్వాలు ఎన్నిక అవుతుండటం, అందువల్ల అక్కడ జరుగుతున్న సుస్థిరాభివృద్ధితో ఆయా రాష్ట్రాలు ముందువరుసలో ఉంటున్నాయి. రాష్ట్రంలోనూ సుస్థిర ప్రభుత్వంతోనే స్వర్ణాంధ్ర కల సాకారమవుతుందనే విషయాన్ని కడప గడ్డపై జరిగే 3 రోజుల మహానాడు వేదికగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు టీడీపీ సిద్ధమైంది.

మహానాడులో మూడోరోజు 5 లక్షల మందితో భారీ బహిరంగ సభను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు తెలుగుదేశం కసరత్తు చేస్తోంది. 27, 28 తేదీల్లో ప్రతినిధుల సభ, వివిధ తీర్మానాలపై చర్చ, ఆమోదం తెలపనుండగా 29న బహిరంగ సభ మాత్రమే జరగనుంది. ఇక చివరి రోజు భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఈ సభకు దాదాపు 5 లక్షల మంది రానున్న నేపథ్యంలో ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. 460 మంది కూర్చునేలా సభావేదిక నిర్మించారు.

## మంత్రుల పర్యవేక్షణ

సభా ప్రాంగణాన్ని మంత్రులు, మహానాడు నిర్వహణ కమిటీ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, టీడీపీ నాయకులు పరిశీలించారు. మహానాడుకి వచ్చే టీడీపీ నాయకులు, కార్యకర్తలకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మహానాడు ఏర్పాట్లను పరిశీలించిన వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు.. రాష్ట్ర నాలు మూలల నుంచి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరవుతున్న దృష్ట్యా ఎలాంటి ఇబ్బందులూ రాకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. రాయలసీమ వాసుల ఆకాంక్షలు నెరవేర్చేలా కడపలో మహానాడు నిర్వహిస్తున్నామన్నారు. రాయలసీమ డిక్లరేషన్‌పై ప్రధానంగా చర్చించనున్నట్లు వెల్లడించారు.

మహానాడుకి వచ్చే తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. కడప నగరంలోని ఆర్టీసీ కార్యాలయంలో అధికారులతో మంత్రులు మావేశం నిర్వహించారు. మహానాడు చివరి రోజు 29న నిర్వహించే భారీ బహిరంగ సభకు చేపట్టాల్సిన రవాణా ఏర్పాట్లపై చర్చించారు.

## కడప పసుపుమయం

కడప జిల్లా చరిత్రలో తొలిసారిగా మహానాడు నిర్వహిసున్నందున ఏర్పాట్లు ప్రతిష్టాత్మకంగా చేస్తున్నారు. కడప నగరం మొత్తం పార్టీ జెండాలు, ఫ్లెక్సీలతో నిండిపోయింది. కడప నగరం పసుపుమయంగా మారింది. కడప గడపలో తొలిసారి జరుగుతున్న టీడీపీ మహా వేడుక కోసం నగరంలో భారీ తోరణాలు స్వాగతం పలుకుతున్నాయి. పట్టణ శివారులోని పబ్బపురంలో జరిగే 'మహానాడు'లో రాష్ట్ర సర్వతోముఖాభివృద్దే ప్రధాన అజెండాగా తీర్మానాలు సిద్ధమయ్యాయి. ఇదే వేదికపై నుంచి కూటమి ప్రభుత్వ ఏడాది పాలనా విజయాలను నాటనున్నారు. రాయలసీమ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిపెడుతూ మొత్తం 14 తీర్మానాలను ప్రవేశపెట్టనున్నారు. ఇప్పటికే మంత్రులంతా తరలివచ్చారు. పార్టీ తోరణాలు, కటౌట్లు, ఫ్లెక్సీలతో మహానాడు ప్రాంగణం, కడప, కమలాపురం నియోజకవర్గాలు పసుపుమయమయ్యాయి. కడప నగర శివార్లలో ఉన్న కమలాపురం నియోజకవర్గం సచ్చాపురం సమీపంలోని 150 ఎకరాల విస్తీర్ణంలో మహానాడు నిర్వహించనున్నారు.

## పార చేతబట్టిన మంత్రి నిమ్మల

మంత్రి నిమ్మల రామానాయుడు మహానాడు ప్రాంగణం వద్ద స్వయంగా పనులు చేపట్టారు. పార పట్టుకుని మట్టి పనులు చేసిన మంత్రి.. తాను ఒక కార్యకర్తనే అనే విషయానే చెప్పకనే చెప్పారు. వర్షం వల్ల మహానాడు ప్రాంగణంలోకి నీళ్లు చేరాయి. మహానాడు సభా ప్రాంగణ కమిటీ కన్వీనర్‌గా ఉన్న మంత్రి నిమ్మల.. ఈ విషయాన్ని గమనించి స్వయంగా పార పట్టి సభా ప్రాంగణంలో మట్టిని చదును చేశారు. మరోవైపు మంత్రి సవిత కూడా సైకిల్‌పై మహానాడుకు బయలుదేరారు. 44 మంది తెలుగు దేశం కార్యకర్తలతో పెనుకొండ నుంచి కడపకు సైకిల్‌పై ర్యాలీగా పయనమయ్యారు. సత్యసాయి జిల్లా పెనుగొండ పట్టణంలో మంత్రి సవిత ఆధ్వర్యంలో సైకిల్ యాత్ర చేపట్టారు. స్థానిక పార్టీ కార్యాలయం వద్ద పచ్చ జెండా ఊపి మంత్రి సవిత సైకిల్ యాత్రను ప్రారంభించారు. అనంతరం వైజంక్షన్ వరకు దాదాపు రెండు కిలో మీటర్ల మేర మంత్రి సైకిల్ తొక్కారు.

## క్లీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ ఏర్పాట్ల పరిశీలన

మహానాడులో క్లీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్యక్రమాలను రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ పరిశీలించారు. "స్వచ్ఛ మహానాడు" కార్యక్రమానికి డ్రెస్ కోడ్ జాకెట్లు ధరించి కార్యకర్తలకు విధివిధానాలను తెలియజేశారు. మహానాడును శుభ్రమైన, ఆకర్షణీయమైన వేదికగా మార్చేందుకు అన్ని చర్యలు చేపట్టబడుతున్నాయని వెల్లడించారు, మంత్రులు అచ్చెన్నాయుడు, నిమ్మల రామానాయుడు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్ గారు, బీసీ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు, రుద్రరాజు పద్మరాజు మరియు ఇతర కమిటీ సభ్యులు పాల్గొని ఈ కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి సారించి మహానాడును విజయవంతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.

## రాయలసీమ అభివృద్ధిలో టీడీపీ మార్క్

కడపలో మహానాడు అంటే, ఏదో జగన్ కోసం, రాజకీయం కోసమో కాదు. రాయలసీమని అక్కున చేర్చుకుంది, అభివృద్ధి చేసింది టీడీపీ మాత్రమే.. రాయలసీమలో మీటింగ్ పెట్టి ప్రజలకు దగ్గర అయ్యే హక్కు టీడీపీకి మాత్రమే ఉంది..

కుటుంబాలని ఛిన్నాభిన్నం చేసిన ఫ్యాక్షన్‌పై అత్యంత కఠినంగా వ్యవహరించి, ఫ్యాక్షన్ లేకుండా చేసారు.

సీమకు సాగునీరు ఇవ్వడం ద్వారా అక్కడి స్థితిగతులు మార్చాలనేది టీడీపీ సంకల్పం.

హంద్రీనీవా, గాలేరు – నగరి, తెలుగుగంగ, ముచ్చుమర్రి లిఫ్ట్ వంటివి అందులో భాగమే.

రాయలసీమకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి తాగు, సాగు నీరిచ్చిన ఘనత టీడీపీది.

డ్రిప్ ఇరిగేషన్ ద్వారా సీమలో కరువుకు చెక్.

ఒకవైపు కరువు సీమను సస్యశ్యామలం చేస్తూ మరోవైపు పారిశ్రామికీకరణకు పెద్దపీట.

కడప జిల్లా కొప్పర్తిలో పారిశ్రామిక హబ్, నెల్లూరు జిల్లా రామాయపట్నంలో బీపీసీఎల్, కర్నూలులో ఓర్వకల్ హబ్, అనంతపురం జిల్లాలో కియా, విండ్ పవర్, సోలార్ ద్వారా సీమలో ప్రగతి వేగవంతం.

తిరుమల, తిరుపతి అభివృద్ధి జరిగిందంటే టీడీపీ హయాంలోనే

కడప, కర్నూలు ఎయిర్ పోర్టు నిర్మించింది కూడా తెలుగుదేశం ప్రభుత్వమే

రాయలసీమని హార్టీకల్చర్ హబ్ గా తీర్చిదిద్దింది టీడీపీ

అనంతపురం ఆటోమొబైల్ హబ్ గా, చిత్తూరు ఎలక్ట్రానిక్స్ హబ్ గా, కర్నూల్, కడప సోలార్, గ్రీన్ ఎనర్జీ హబ్‌గా తీర్చి దిద్దటం టీడీపీ లక్ష్యం









# ముగిసిన కుప్పం పర్యటన

## చంద్రబాబుకు సాదర వీడ్కోలు

గుడిపల్లి (చైతన్య రథం): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మూడురోజులు చిత్తూరు జిల్లా కుప్పం నియోజక వర్గ పర్యటన విజయవంతంగా ముగియడంతో.. నియోజకవర్గ ప్రజలు సాదర వీడ్కోలు పలికారు. సోమవారం ఉదయం సొంతింటి నుంచి బయలుదేరిన ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసేందుకు వచ్చిన ప్రజానీకానికి అభివాదం చేస్తూ.. రోడ్డుమార్గంలో హెలీపాడ్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా తనను కలిసిన ప్రజల నుంచి వినతులను స్వీకరించిన ముఖ్యమంత్రి, వాటిని పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను ఆదేశించారు. అనంతరం గుడిపల్లి మండలం ద్రావిడ యూనివర్సిటీ ఇందిరాగాంధీ స్టేడియంలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ నుంచి బెంగళూరు ఎయిర్‌పోర్టుకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా చంద్రబాబుకు సీఎం ముఖ్య కార్యదర్శి ప్రద్యుమ్న, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, అనంతపురం రేంజ్ డిఐజీ షిమోషి, జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎస్పీ మణికంఠ చందోలు తదితర అధికారుల, నాయకులు సాదర వీడ్కోలు పలికారు.






## గ్రామీణ ఆర్థిక వ్యవస్థ

# బలోపేతమే లక్ష్యం

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

కుప్పం (చైతన్య రథం): రైతుల ఆదాయాలను పెంచడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈమేరకు సోమవారం ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. 'కుప్పంలో శ్రీజ మిల్క్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్, మదర్ డెయిరీ ప్రతినిధులతో సమావేశమయ్యాను. స్వర్ణాంధ్ర దార్శనికతకు అనుగుణంగా, జీరో పేదరికం సాధనకు ఆయా కంపెనీల పెట్టుబడి ప్రణాళికలపై చర్చించాము. కుప్పంలో పారిశ్రామిక యూనిట్ల స్థాపనకు ఆయా కంపెనీలకు భూమి కేటాయించాము. శ్రీజ మిల్క్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ నెలకొల్పనున్న పశుగ్రాస ప్రాసెసింగ్ యూనిట్, మదర్ డెయిరీ నెలకొల్పనున్న పండ్ల గుజ్జు ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా 8వేల ఉద్యోగాలను సృష్టించే అవకాశం దక్కుతుంది. స్థానిక రైతుల నుంచి పాలు, ఉద్యానవన ఉత్పత్తులను



నేరుగా సేకరించడం ద్వారా రైతుల ఆదాయాలను పెంచుతూ.. తద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాం. ఈ ప్రాంత సమగ్రాభివృద్ధి కాంక్షిస్తూ.. గతంలో కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీతో చేసుకున్న ఒప్పందంలో ఇది భాగం కావడం సంతోషించదగ్గ విషయం. రెండు కంపెనీలు తమ ప్రాజెక్టులను 15నుంచి 18 నెలల్లోపు పూర్తి చేయాలని వారిని కోరాను' అని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

## ముమ్మిడివరంలో యువకుల గల్లంతుపై

# సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

### రాష్ట్రంలో నీటి వనరుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశం

అమరావతి (చైతన్య రథం): అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం కమినిలంక సమీపాన గోదావరిలో ఎనిమిది మంది యువకులు గల్లంతవ్వడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.


గోదావరిలో స్నానానికి దిగి ఎనిమిది మంది యువకులు గల్లంతైన విషయంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఘటనపై జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో సీఎం చంద్రబాబు మాట్లాడారు. గల్లంతైన యువకుల కోసం చేపట్టిన గాలింపు చర్యల గురించి ముఖ్యమంత్రి చంద్రబాబుకు కలెక్టర్ వివరించారు. గల్లంతైనవారిని రక్షించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు.



బాధిత కుటుంబ సభ్యులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని సీఎం సూచించారు.

### హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయండి

నీటి ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో అధికారులకు సీఎం పలు కీలక ఆదేశాలు ఇచ్చారు. రాష్ట్రంలోని నీటి వనరులు ఉన్న అన్ని ప్రాంతాల్లో ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. నీటి కుంటలు, చెరువులు వంటి ప్రాంతాలను గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా గుర్తించి



హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాల వద్ద హెచ్చరిక బోర్డులు కనిపించకపోయినా, నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం హెచ్చరించారు.

చైతన్యరథం

## మహానాడుకు వెళుతూ..

# కార్యకర్త టీ కొట్టుకు మంత్రి లోకేష్









- **అభిమాన నేత కదిలిరావడంతో చెంగాచారి భావోద్వేగం**
- **ఆత్మీయ పలకరింపుతో అవధులు దాటిన అనందం**

కుప్పం/శాంతిపురం (చైతన్యరథం): సాధారణంగా నాయకులకు, కార్యకర్తలకు మధ్య దూరం ఉంటుంది. కానీ కొందరు నాయకులు మాత్రం ఆ దూరాన్ని చెరిపేసి, ఆప్యాయంగా పలకరించి, కార్యకర్తలను కుటుంబ సభ్యులుగా చూస్తారు. సరిగ్గా అలాంటి ఘటనే కుప్పం నియోజకవర్గం శాంతిపురంలో చోటుచేసుకుంది. అభిమాన నేత ఆప్యాయ పలకరింపుతో ఆ కార్యకర్త కళ్ళల్లో ఆనంద భాష్పాలు కనిపించాయి. టీడీపీ కార్యకర్త ఒకరు బతుకుదెరువు కోసం టీ కొట్టు నడుపుతూ జీవనం సాగిస్తుండగా, మంత్రి లోకేష్ అకస్మాత్తుగా ఆ కొట్టు ముందు ప్రత్యక్షమై .. అన్నా, టీ ఇస్తావా అని అడగడంతో అతడు సంభ్రమాశ్చర్యాలతో ఉబ్బితబ్బిబ్బయ్యాడు. తన అభిమాన నాయకుడు దగ్గరకు వచ్చి ఆత్మీయంగా పలకరించటంతో అతడు పట్టరాని ఆనందంతో పులకరించిపోయాడు.

కుప్పం నియోజకవర్గం శాంతిపురానికి చెందిన చెంగాచారి సాధారణ టీడీపీ కార్యకర్త. గృహప్రవేశం నిమిత్తం కుప్పం వచ్చి గత రెండురోజులుగా బిజీబిజీగా ఉన్న రాష్ట్ర మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కలిశాడు. చెంగాచారి బాగోగులను వాకబుచేసిన లోకేష్ మాటల్లో ఏం చేస్తుంటావని అడిగాడు. తాను తెలుగుదేశం పార్టీ వీరాభిమానినని, శాంతిపురంలో టీకొట్టు నడపుతూ జీవనం సాగిస్తున్నానని చెప్పాడు. ఈ క్రమంలో కుప్పం నుంచి కడప మహానాడుకు బయలుదేరిన యువనేత లోకేష్ సోమవారం సాయంత్రం అకస్మాత్తుగా చెంగాచారి టీకొట్టు వద్దకు వెళ్లాడు. అన్నా... చాలా దూరం వెళ్లాలి... టీ ఇస్తావా అని అడిగాడు. చెంగాచారికి కొద్దిసేపు నోటమాట రాలేదు. యువనేత లోకేష్ కు టీ గ్లాసు అందించాడు. వ్యాపారం ఎలా ఉందని అడగ్గా చెంగాచారి స్పందిస్తూ... సర్... నేను 1994 నుంచి తెలుగుదేశం పార్టీలో ఉంటున్నా. చంద్రబాబు అంటే అభిమానం. నేను టీడీపీకి చెందిన వాడినన్న కోపంతో గత అయిదేళ్లుగా నా టీ అంగడిని మూయించేశారు. గత ఏడాది జూన్ 12న చంద్రబాబు సీఎంగా ప్రమాణ స్వీకారం చేశాక 17వ తేదీ మళ్లీ టీకొట్టు ప్రారంభించా. నాకు ఇద్దరు ఆడబిడ్డలు, ఒకబిడ్డకు పెళ్లయింది... మరో కూతురికి పెళ్లి చేయాలి. మీరు మా అంగడికి రావడం నమ్మలేక పోతున్నా చిన్నయ్యా అంటూ భావోద్వేగానికి గురయ్యాడు. చెంగాచారి భుజం తట్టిన యువనేత లోకేష్... ఇప్పుడు నువ్వు ఎవరికీ భయపడాల్సిన పనిలేదు. నీ వెంట నేనున్నా... ఏ అవసరమొచ్చినా నాకు ఫోన్ చెయ్యి అని చెప్పి ముందుకు సాగారు. కార్యకర్తకు యువనేత లోకేష్ ఎంతటి ప్రాధాన్యత నిస్తారనడానికి ఇదొక మచ్చుతునక. కార్యకర్తల పట్ల ఆ యువనేత చూపిన ఈ ఆత్మీయత, వారి కష్టాలను గుర్తుపెట్టికొని స్వయంగా తెలుసుకునే ప్రయత్నం... పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపిందని చెప్పాలి. మహానాడుకు వెళ్లే ముందు లోకేష్ చూపిన ఈ ఆత్మీయత, కార్యకర్తలను ఆనందపరచడమే కాకుండా.. తాము ఒంటరి వాళ్లం కాదనే భరోసాను ఇచ్చింది.

# సౌర విద్యుత్ హబ్‌గా ఏపీ

## సీఎం చంద్రబాబు నాయుడు



అమరావతి (చైతన్య రథం): సౌర విద్యుదుత్పత్తిని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రపొందించిన సమగ్ర విధానమే –రాష్ట్రాన్ని సౌర విద్యుత్ హబ్‌గా నిలబెట్టనుందని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఈమేరకు ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ '2030 నాటికి భారత్ 500 జిడబ్ల్యు సౌర విద్యుదుత్పత్తి సాధనకు స్వదేశీ తయారీ సామర్థ్యాలను అభివృద్ధి చేయడంలో స్పష్టమైన దృక్పథంతో ముందుకెళ్తోంది. అదే సమయంలో ఏపీ ప్రభుత్వం సౌర విద్యుదుత్పత్తిని ప్రోత్సహించేందుకు రూపొందించిన సమగ్ర విధానం సత్ఫలితాలిస్తోంది. భారతదేశ సౌర విద్యుదుత్పత్తి కేంద్రంగా ఏపీ అభివృద్ధి చెందుతుండటం సంతోషకరం. రాష్ట్రానికి మరింతగా పెట్టుబడులను ఆకర్షించి.. భారతదేశం యొక్క హరిత పరివర్తనకు నాయకత్వం వహించడమే కాదు, ప్రజలకు లక్షలాది ఉద్యోగాలను సృష్టిస్తామని చెప్పడానికి సంతోషిస్తున్నా' అని చంద్రబాబు పేర్కొన్నారు.

# నైరుతి ముందస్తు పలకరింపు శుభపరిణామం: సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): నైరుతి రుతుపవనాలు ముందుగానే రాష్ట్రంలో ప్రవేశించడం ఎంతో సంతోషాన్నిచ్చిందని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఈమేరకు ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ 'చాలా కాలం తర్వాత మే నెలలోనే రాష్ట్రానికి నైరుతి పలకరింపు శుభ పరిణామం. రానున్న రోజుల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ అంచనాలు మరింత ఆనందాన్నిస్తోంది. రైతులకు, రాష్ట్రానికి మేలు జరగాలని కోరుకుంటున్నాను. వ్యవసాయా ధారిత రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిస్తేనే రైతన్న బాగుం టాడు. అన్నదాత సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.







## కుప్పంలోని నూతన నివాసంలో..

# ప్రజలను కలుసుకున్న మంత్రి లోకేష్

- వివిధ సమస్యలపై వినతులు స్వీకరణ
- సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామీ


కుప్పం (చైతన్యరథం): ప్రజాదర్బార్ ద్వారా సామాన్యులకు అండగా నిలుస్తున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సోమవారం సాయంత్రం చిత్తూరు జిల్లా కుప్పంలోని నూతన నివాసంలో ప్రజలను కలుసుకున్నారు. వివిధ సమస్యలతో బాధపడుతున్న వారి నుంచి స్వయంగా వినతులు స్వీకరించారు. ఆయా విజ్ఞప్తులను పరిశీలించి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. సమస్యల త్వరితగతిన పరిష్కారం కోసం కృషిచేస్తానని బాధితులకు హామీ ఇచ్చారు. అనంతరం ప్రతి ఒక్కరితో కలిసి ఫోటోలు దిగారు.

















## ప్రధాని మన్ కీ బాత్‌లో

# యోగాంధ్ర ప్రస్తావన

**- మంత్రి లోకేష్ ధన్యవాదాలు**

అమరావతి (చైతన్యరథం): ప్రధాని మోదీ మన్ కీ బాత్‌లో యోగాంధ్రను ప్రముఖంగా ప్రస్తావించినందుకు విద్య, ఐటీశాఖల మంత్రి ధన్యవాదాలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్‌కు ఇది గర్వకారణం అన్నారు. 10 లక్షల మంది అభ్యాసకులతో రాష్ట్రంలో యోగా సంస్కృతిని పాదుకొల్పేందుకు కృషి చేస్తున్నామన్నారు. మన్‌కీ బాత్‌లో ప్రధాని మాటలు తమకు ఎంతో ప్రేరణ ఇచ్చాయన్నారు. ఆ స్ఫూర్తిలో వచ్చే నెలలో విశాఖపట్నంలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో మరింత ఉత్సాహంగా పాల్గొంటామన్నారు. యువత, స్టార్టప్‌లు, కార్పొరేట్ సంస్థలు ఇందులో పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నాయన్నారు. విశాఖపట్నంలో జరిగే యోగా దినోత్సవానికి హాజరవుతున్న ప్రధాని మోదీకి స్వాగతం పలికేందుకు తామంతా ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నామన్నారు. ఎదురుచూస్తున్నాము!

# జర్మనీలో మినీ మహానాడు వేడుకలు



- పాల్గొన్న ఎమ్మెల్యే గౌతు శిరీష, మన్నవ
- విజయవంతం చేసిన కమిటీకి సత్కారం

జర్మనీ: మినీ మహానాడు వేడుకలు జర్మనీలోని ఫ్రాంక్ ఫర్ట్‌లో ఘనంగా నిర్వహించా రు. మూడోరోజు ముగింపు వేడుకల్లో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, మిర్చి యార్డ్ మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి ఘనంగా నివా ళులర్పించారు. మినీ మహానాడు విజయవంతానికి కృషిచేసిన తెలుగుదేశం విభాగం, వివిధ కమిటీల సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌతు శిరీ ష మాట్లాడుతూ ఫ్రాంక్ ఫర్ట్ మహానాడు వేడుకల విజయవంతానికి కృషిచేసిన ప్రతిఒ క్కరికీ అభినందనలు తెలిపారు. మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ పీ-4 కార్యక్రమంపై పలువురు ప్రవా సాంధ్రులు ఉత్సాహంగా ఉన్నారని పేర్కొన్నారు. జర్మనీలో మినీ మహా నాడు వేడుకలు అద్భుతంగా నిర్వహించిన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. శ్రీకాంత్ కుడితి పూడి మాట్లాడుతూ అమెరికాకు ద్వారాలు మూసుకుపోవడంతో ఎక్కువ మంది జర్మన్ దేశం వైపు మొగ్గుచూపుతున్నారని, రాష్ట్రంలోనే జర్మన్ భాషను నేర్చుకుని రావడం వల్ల ఇక్కడ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సులువుగా లభిస్తాయని వివరించారు. అనంతరం శ్రీకాంత్ కుడితిపూడి, నీలిమ దంపతులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆహ్వాన కమిటీ సభ్యులు సుమంత్ కొర్రపాటి, కళ్యాణ్ సుంకు, రాజశేఖర్, ఫుడ్ కమిటీ సభ్యులు వంశీ ఉండవల్లి, దినేష్ కోవి, నరేంద్ర నాదెళ్ల, మహేంద్ర కొండారెడ్డి, వెంకట్ కాంద్ర, నరేష్ కోనేరు, దినేష్ పాకలపాటి, ఫుడ్ సర్వింగ్ కమిటీ సభ్యులు మనోజ్ గుట్లపల్లి, కొం డలరావు గుట్లపల్లి, కిషోర్ నల్లపాటి, హరి గుడ్ల, మారుతి, శశిధర్ అమ్మిరెడ్డి, హాస్పిటాలి టీ కమిటీ సభ్యులు అనుదీప్ మేదరమెట్ల, ఫర్హత్ మిర్జా, సుజాత, సుచరిత, శివాని, అఖిల్, ప్రసన్న, కేదార్, సాంస్కృతిక కార్యక్రమాల కమిటీ సభ్యులు విక్రమ్, నేహా, ఫైనాన్స్ కమిటీ సభ్యులు పవన్ కుర్రా, శివశంకర్ లింగం, వంశీ దాసరి, శ్రీనివాస్ ధామ, రామ్ బొల్లా, స్టేజ్ కమిటీ సభ్యులు శివ బత్తుల, టిట్లు మద్దిపట్ల, డెకరేషన్ కమిటీ సభ్యులు సురేంద్ర, సునీత అనగా తదితరులు పాల్గొన్నారు.



# గుండెనిండా.. పసుపు జెండా!

## పసుపు శుభకరం.. పసుపు జెండా ప్రగతిపథం

### (పసుపు పండగ మహానాడు సందర్భంగా ప్రత్యేక వ్యాసం)

సకల శుభాలకు పసుపు మంగళకరమైంది. పసుపు కేవలం సుగంధ ద్రవ్యమే కాదు, హిందువులకు.. ముఖ్యంగా తెలుగు వాళ్ళకి పవిత్రమైనది, శుభకరమైంది. తెలుగువాళ్లు పసుపుని దైవకార్యాలకు వినియోగిస్తారు. పసుపు రంగుని బట్టే కాదు, గుణాన్ని బట్టీ బంగారమే. పసుపువల్ల ఎన్ని ప్రయోజనాలో.. పసుపు రంగు జెండాతోనూ అన్నే ప్రయోజనాలు. 1982లో ఆంధ్రప్రదేశ్‌లో నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి కర్షకుల చిహ్నమైన నాగలి, కార్మికుల చిహ్నం చక్రం, పేదవాడి గుడిసెను ముద్రించి శుభప్రదమైన పసుపురంగుతో జెండాను రూపొందించారు. పవిత్రమైన ఆ జెండా సకల సమస్యలు తీరుస్తూ.. తెలుగు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతోంది. తెలుగు సంస్కృతికి పసుపు ప్రతీక అయితే, తెలుగువాళ్ల అభివృద్ధికి పసుపు జెండా ప్రగతి రథం. పసుపు జెండా -తెలుగు ప్రజల ఆశల ప్రతీక. పసుపు జెండా శాంతికి, శ్రమకి సూచిక. పాలనలో పారదర్శకతకు ప్రతిరూపం. తెలుగుజాతికి వెలుగునిస్తూ.. తెలుగు ఆత్మగౌరవాన్ని మహోన్నత శిఖరాలపై నిలిపిన మహా కేతనం -పసుపు జెండా. 43ఏళ్ల ప్రస్థానంలో అనిర్వచనీయ విజయాలు సాధించిన, సాధిస్తోన్న పసుపు జెండా -నేడు పండుగ చేసుకుంటోంది.

భారత రాజకీయాల్లో ప్రతి పార్టీకి ఒక గుర్తింపు ఉంటుంది. కానీ తెలుగువారి హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న జెండా పసుపు జెండా. ఇది ఒక పార్టీ గుర్తే కాదు, ఒక ఉద్యమానికి.. ఒక భావోద్వేగానికి.. ఒక అభివృద్ధి ఆశయానికి ప్రతీక. తెలుగుదేశం పార్టీ స్థాపనతో రూపొందిన ఈ జెండా, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో రాజకీయంగా, అభివృద్ధిపరంగా కొంత పుంతలు తొక్కింది. 1982లో నందమూరి తారక రామారావు పసుపు జెండాను ఆవిష్కరించినప్పుడు, అది ఒక పార్టీ ప్రారంభం కాదు, అదొక ప్రజల స్వాభిమానానికి సంకేతమైంది. తెలుగువాడు తలదించుకోవాల్సిన అవసరం లేదనే ఎన్టీఆర్ నినాదం ప్రజల హృదయాల్లో ముద్రపడింది. ఆనాటి కాంగ్రెస్ పాలకుల ఏకపక్ష అధికారానికి, అహంకారానికి ప్రత్యామ్నాయంగా పసుపు జెండా ఒక కొత్త దారి చూపింది. ఆత్మగౌరవం అనే మాట ప్రజలకు ఆయుధమైంది. పసుపు రంగు టీడీపీకి పవిత్ర గుర్తుగా నిలిచింది. ఇది పార్టీలో నమ్మకానికి, స్థిరత్వానికి నిదర్శనం. పసుపురంగు చూసిన వెంటనే తెలుగుదేశం పార్టీని గుర్తు చేస్తుంది. పసుపు రంగు పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహం, పోరాటస్ఫూర్తిని పెంపొందించడంలో ఉపయోగపడింది. పసుపురంగు సమాజంలో ప్రశాంతత, ఐక్యతను సూచిస్తుంది. పసుపురంగు ప్రకాశవంతంగా ఉండటంతో ఆనందం, సానుకూలతను ప్రసరిస్తుంది. కాంగ్రెస్ పార్టీ ఆధిపత్యాన్ని తొలగించి ప్రాంతీయంగా తన శక్తిని చాటింది. ఎన్టీఆర్, చంద్రబాబు నాయకత్వం తరతరాల ప్రజల్లో నమ్మకాన్ని కలిగించింది. తెలుగుదేశం పాలనలో పారదర్శకత, నిర్దుష్ట లక్ష్యంతో పని చేయడం జరిగింది. ఆత్మగౌరవం అనే నినాదంతో పసుపు జెండా ఒక భావోద్వేగాన్ని కలిగించింది. ముఖ్యంగా గ్రామీణ మరియు మధ్యతరగతి ప్రజల్లో చైతన్యం నింపింది. పసుపు జెండా హయాంలో నీటి ప్రాజెక్టులపై దృష్టి పెట్టడం జరిగింది. హంద్రీ-నీవా, గాలేరు-నగరి, పోలవరానికి పునాది, రైతు రుణ మాఫీ, మద్దతుధరలు వంటి పథకాలతో రైతుల పక్షాన నిలబడ్డది పసుపు జెండా. సంప్రదాయానికి ప్రతీకగా, అభివృద్ధికి వేదికగా మారింది పసుపు జెండా. గ్రామీణాభివృద్ధి, రహదారులు, విద్యుత్, జలవనరుల విస్తరణలో పసుపు జెండాది కీలక పాత్ర. అభివృద్ధి పథకాలు, ముఖ్యంగా పల్లెలో స్వయం సహాయక సంఘాలు, మహిళా సాధికారతకు అదే పునాది. పెట్టుబడుల ఆకర్షణలో కీలకమైన మార్పులు, పాలనలో ఆధునికతకు శ్రీకారం చుట్టింది. జన్మభూమి, క్లీన్ అండ్ గ్రీన్‌వంటి సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టిన తీరు.. అభివృద్ధిపై పార్టీ అంకితభావానికి నిదర్శనమైంది. తాత్కాలిక ప్రజాదరణకన్నా స్థిరమైన అభివృద్ధి పథకాలు రూపొందించి, పాలనను ప్రణాళికాత్మకంగా నడిపించి ప్రజలతో భద్రమైన. బలమైన బంధాన్ని నెలకొల్పడంలో పసుపు జెండా విజయవంతమైంది. ఐటీ రంగాన్ని ఆంధ్రప్రదేశ్‌కు తీసుకురావడం, పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా రాష్ట్రాన్ని జాతీయస్థాయిలో నిలబెట్టింది. ఈ మార్పుల వలన యువతకు ఉద్యోగావకాశాలు ఏర్పడటంతో పసుపు జెండా అనేది అప్పటినుంచి అభివృద్ధికి మారు పేరైంది. పసుపు రంగు భారత సంప్రదాయంలో పవిత్రతకు, విజయానికి సంకేతం. అదే రంగుతో రాజకీయ చైతన్యం కలిపి ప్రజల్లో నూతన ఉద్యమం తీసుకురావడంలో తెలుగుదేశం పార్టీ ముందుంది. ఇది ఒకవైపు సాంస్కృతిక విలువలపై గౌరవాన్ని చూపించగా, మరోవైపు నూతన ఆధునికతకు నాంది పలికింది. అంటే ఉద్యమానికి చిహ్నమై ప్రజల గుండెల్లో నిలిచిన ఈ జెండా, నేటి రోజుల్లో ఆధునికతతో మిళితమైన అభివృద్ధి దిశగా నడిపించే మార్గదర్శకంగా నిలిచింది. పసుపు జెండాను భుజాన మోయడమంటే.. గర్వంగా తలెత్తుకుని నిలబడడమే కాదు, భవిష్యత్తును ఆశాజనకంగా నిర్మించడాన్నీ సూచిస్తుంది.

పవిత్రమైన పసుపు జెండా అంటే.. తెలుగు ప్రజల సంక్షేమం. అట్టడుగు ప్రజల సముద్ధరణ. ఆడపడుచుల అభ్యుదయం. రైతు సంక్షేమం. యువశక్తి, వికాసం, గ్రామసీమల సౌభాగ్యం, నిష్కళంకమైన పరిపాలన. అసమర్ధ అవినీతి పాలకుల నుంచి రాష్ట్రాన్ని, పేదరికం నుంచి బడుగు బలహీన వర్గాలను, నిరుద్యోగం నుంచి యువతను, కష్టాల కడలినుంచి కర్షకులను, వివక్ష నుంచి మహిళలను కాపాడిందీ -పసుపు జెండానే. ఆదర్శవంతమైన, క్రమశిక్షణ కలిగిన ప్రజాసేవకు అంకితమైంది. పేదల అభ్యున్నతికి కృషి చేసింది. ప్రతి ఏటా ఎన్టీఆర్ జయంతి సందర్భంగా మే 27నుంచి 29వరకు అన్ని వర్గాలను ఆహ్వానించి నిర్వహించే విశాల వేదిక మహానాడు. కార్యకర్తలు మూడు రోజులు జరుపుకొనే అతిపెద్ద పసుపు పండుగ. ప్రజాస్వామ్య విలువల సంకల్పం, పసుపు జెండా పవిత్రతను నిలబెట్టే బాధ్యత నాయకులపై, కార్యకర్తలపై ఉంది. కార్యకర్తలకు కొన్ని నిర్దిష్టమైన బాధ్యతలుంటాయి. ప్రభుత్వ విధానాలు, దీర్ఘకాలంలో, స్వలకాలంలో చేయగల మంచిని ప్రజలకు అర్ధమయ్యే రీతిలో చెప్పడం వారి ప్రధాన బాధ్యత. ప్రజలను చైతన్యపర్చడం అనేది నిరంతర ప్రక్రియగా కొనసాగించాలి. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే ప్రజల్లో చైతన్యం వెల్లివిరిసింది. ప్రజల్లో చైతన్యం ఎలా వచ్చింది? అది తెలుగుదేశం కార్యకర్తల ద్వారానే వచ్చింది. ఎవరెన్ని చెప్పినా తెలుగువాడికి రాజకీయం నేర్పింది. పాలన ప్రజల వాకిళ్ళకు తెచ్చింది. ప్రజల కనీసావసరాలు తీర్చడం ప్రాథమిక బాధ్యత అని, వారి శ్రేయస్సును కాంక్షించి, తెలుగు ప్రజల అభివృద్ధి, సంక్షేమ పథకాలు, రాజకీయ, సామాజిక, ఆర్ధికరంగాల్లో గణనీయమైన మార్పులు తెచ్చింది పసుపు జెండా.

పల్లెల్లో, పేదల గుండెల్లో వెలుగులు నింపింది. నిరుపేదల ఆకలి గాయాలకు చికిత్స అందించింది పసుపు జెండా. పేదోడికి పట్టెడన్నం, పక్కా ఇల్లు నిర్మించి నీడనిచ్చింది. పేదలకు సగం ధరకు చీర ధోవతి అందించింది. పేదవర్గాలకు గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసింది. తాలూకాలు, సమితుల స్థానంలో మండల వ్యవస్థను తెచ్చి పాలనను ప్రజల వాకిటకు చేర్చింది. తెలంగాణలో పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు చేసి.. మహిళలకు ఆస్తి హక్కునిచ్చి.. దేశంలో మొదటిసారి వృద్ధాప్య పింఛన్ల పథకాన్ని ప్రవేశపెట్టి, నడుమొంగిన వ్యవసాయ కార్మికులు, దివ్యాంగులు, వితంతువులకూ పింఛనులిచ్చింది. ఇలా చెప్పుకుంటూ పోతే పసుపు జెండా అందించిన సంక్షేమం చెప్పలేనంత. హైదరాబాద్‌ను ఐటీ శిఖరంగా మార్చడం, లక్షల తెలుగు యువతకు ఐటీ కొలువులకు నిలయంగా నిలిపడం, సైబరాబాద్ అనే ఒక శివారు నగరమే నిర్మితమవ్వడం, ఏటా వేలకోట్ల రూపాయల ఐటి ఎగుమతులు సాధ్యమవడానికి పసుపు జెండానే కారణం. ఐఎస్‌బి మొదలు ఎన్నో సంస్థలను రాష్ట్రానికి మళ్లించింది. పసుపు జెండా సాధించిన గ్రోత్‌ని, చూపించిన ఫలితాలను ఏ కొలతలతో కొలవగలం. సంక్షోభం ఎదురైనప్పుడల్లా రెట్టింపు బలంతో ప్రజలకు చేరువైంది పసుపు జెండా. కుట్రలకు, బెదిరింపులకు అదరక బెదరక.. ఎన్ని గడ్డు పరిస్థితులొచ్చినా నిలదొక్కుకున్నది. రాష్ట్ర ప్రతిష్టను జాతీయంగానేకాక అంతర్జాతీయంగా ఇనుమడింప చేసింది పసుపు జెండా. ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి, సమర్ధవంతమైన ఆదర్శవంతమైన పాలన అందించి, అధికారంలోవున్నా లేకున్నా ప్రజాసేవలో ముందుండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసింది పసుపు జెండా.

లక్షలాది కార్యకర్తలకు వెన్నుదన్నుగా, ప్రజాప్రయోజనాలే పరమావధిగా, పేదల శ్రేయస్సే ధ్యేయంగా నాలుగు దశాబ్దాలకుపైగా పాటుపడుతుంది పసుపు జెండా. అభివృద్ధిని, సంక్షేమాన్ని సమపాళ్లలో మేళవించి తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి బాటలు వేసింది పసుపు జెండానే. ఆ జెండా పాలనకిందే తెలుగు ప్రజలు వెలిగారు. సుఖసంతోషాలతో వున్నారు. దేశంలోవున్న రాజకీయ పార్టీల జెండాల రంగులు కన్నా.. ఎన్టీఆర్ పసుపురంగుతో రూపొందించిన పసుపు జెండా ఆకర్షణీయం, అత్యంత పవిత్రం. పసుపు జెండా అధికారంలో లేకుంటే ఏం జరిగిందో, ఏం జరుగుతుందో.. జగన్ జమానాలోని ఐదేళ్ల విధ్వంస పాలనే నిలువెత్తు ఉదాహరణ. అది అర్ధం చేసుకుంటే.. పసుపు జెండాను ఎప్పటికీ గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత అర్ధమవుతుంది!

- నీరుకొండ ప్రసాద్

చైతన్యరథం

# ఆయుష్‌పై వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం

- కూటమి పాలనలో బలోపేతం
- రాజధాని అమరావతిలో గ్లోబల్ మెడిసిటీ
- ఆయుష్ ఆధారిత పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు చర్యలు
- ఏపీలోని అన్ని పర్యాటక ప్రదేశాల్లో హెల్త్ వెల్‌నెస్ సెంటర్లు
- చెన్నైలో దక్షిణాది మంత్రుల ఆయుష్ సదస్సులో మంత్రి సత్యకుమార్



చెన్నై: ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వం ఆయుష్‌ను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చాక ఆయుష్‌ను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, అందుకనుగుణంగా కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేశామని చెప్పారు. దేశీయ, అంతర్జాతీయ పర్యాటకుల్ని ఆకర్షించడంతో పాటు వారికి మెరుగైన ఆరోగ్యాన్ని అందించేందుకు కేంద్ర ఆయుష్ మంత్రిత్వశాఖ సహకారంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త పర్యాటక విధానానికి రూపకల్పన చేసిందని ఆయన చెప్పారు. కేంద్ర పర్యాటక శాఖతో నిరంతరం కూటమి ప్రభుత్వం సంప్రదింపులు జరుపుతోందన్నారు. ఆయుష్ మంత్రిత్వ శాఖ సోమవారం చెన్నయ్‌లో నిర్వహించిన దక్షిణాది రాష్ట్రాల మంత్రులు, అధికారుల రెండవ ఆయుష్ సదస్సులో ఆయన పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా ఆయుష్ ఆధారిత ఆరోగ్య పర్యాటకాన్ని ప్రచారం చేసేందుకు ఆయుష్ మంత్రిత్వ శాఖ చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా గతేడాది సెప్టెంబరులో ముంబయిలో మొదటి సదస్సును నిర్వహించింది.

పర్యాటకంలో ఆయుష్ వెల్‌నెస్ మిళితం

సోమవారం నాడు చెన్నైలో జరిగిన రెండవ సదస్సులో మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ... రాష్ట్రంలో మహానంది, బెలుం గుహల వంటి పర్యాటక కేంద్రాలతో పాటు సుదీర్ఘమైన సముద్ర తీరం కూడా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేకించి 960 కిలో మీటర్ల సుదీర్ఘమైన తీర ప్రాంతం ఉందన్నారు. దీంతో పాటు అత్యంత సుందరమైన బీచ్‌లు కూడా ఏపీలో పర్యాటకులను ఆకర్షిస్తున్నాయన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఏపీ ప్రభుత్వం కొత్త పర్యాటక విధానాన్ని రూపొందించిందన్నారు. ఈ కొత్త విధానంలో ఆయుష్ వెల్నెస్ వంటి అంశాలను సమ్మిళితం చేశామన్నారు. రాష్ట్రంలో పర్యాటకులను యాత్రా స్థలాలకన్నా మిన్నగా పర్యాటక కేంద్రాలు ఆకర్షిస్తున్నాయన్నారు. రాష్ట్ర పర్యటనకొచ్చే వారిలో దేశీయ పర్యాటకులతో పాటు అంతర్జాతీయ పర్యాటకులు కూడా అధిక సంఖ్యలో ఉన్నారన్నారు. రాష్ట్రంలో యాత్రా స్థలాలతో పాటు పర్యాటక కేంద్రాలను కూడా విస్తరించి అక్కడ పర్యాటకుల ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన ఆయుష్ వెల్నెస్ సెంటర్లు ఏర్పాటు చేయాలని భావిస్తున్నామని మంత్రి చెప్పారు.

అమరావతితో గ్లోబల్ మెడిసిటీ

అంతర్జాతీయ పర్యాటకుల్ని ఆకర్షించేందుకు కేంద్ర ప్రభుత్వ పథకం కింద ఖతార్ ప్రభుత్వంతో కలిసి గ్లోబల్ మెడిసిటీని పీపీపీ విధానంలో నెలకొల్పనున్నామన్నారు. ఇందులో ఆధునిక వైద్యం, ఆయుష్ సౌకర్యాల్ని అందిస్తూ మాల్ వంటి రిక్రియేషన్ ను ఏర్పాటు చేస్తామన్నారు. ఇందుకోసం 200 నుండి 400 ఎకరాల స్థలాన్ని రాజధాని అమరావతి ప్రాంతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేటాయించారన్నారు.


గత ప్రభుత్వం ఐదేళ్లలో ఆయుష్‌ను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందనీ, కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చాక మంత్రిగా తాను రూ. 83 కోట్ల మేర నిధుల్ని కేంద్రం నుంచి పాత స్టేట్ యానువల్ ప్లాన్ కింద ఏపీకి తీసుకొచ్చానన్నారు. గత ఐదేళ్లలో నేషనల్ ఆయుష్ మిషన్ కింద కేవలం రూ.38 కోట్లు మాత్రమే నిధుల్ని తీసుకొచ్చారన్నారు. కొత్త స్టేట్ యానువల్ ప్లాన్ కింద రూ.150 కోట్లు కావాలని గత నెలలో ఢిల్లీ వెళ్లినప్పుడు ప్రతిపాదించగా, అందుకు కేంద్రం సానుకూలంగా స్పందించిందని మంత్రి సత్యకుమార్ చెప్పారు. స్టేట్ యాన్యువల్ ప్లాన్ కింద ఆయుర్వేద ఆసుపత్రుల్ని రాష్ట్రంలో ఏర్పాటు చేసుకునేందుకు వీలవుతుందన్నారు. ఏపీలో 58 హెల్త్ వెల్నెస్ సెంటర్లున్నాయన్నారు. రాష్ట్రంలోని 128 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ల్లో 89 మందిర్‌లు ఎన్‌బిహెచ్ అక్రిడేషన్ పొందాయని, మిగతా వాటికి కూడా ఎన్ఎబిహెచ్ అక్రిడిటేషన్ పొందేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో యోగా ట్యూటర్లు ఉన్నారన్నారు.

ప్రతి ఆరోగ్య మందిరంలోనూ ఆయుష్ విధానంలో వైద్యానికి సంబంధించిన అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో వుంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని మంత్రి సత్యకుమార్ చెప్పారు. ఆరోగ్య విలువలు, వెల్నెస్ పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు ఆయుష్, టూరిజం మంత్రిత్వ శాఖలు సంయుక్తంగా ఆయుష్ వీసాను ప్రవేశపెట్టడమే కాకుండా, ఈ రంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు పలు కార్యక్రమాల్ని చేపట్టాయన్నారు. రాష్ట్రంలోని అన్ని టూరిస్ట్ ప్రదేశాల్లో హెల్త్ వెల్నెన్ సెంటర్లను విస్తరించనున్నామని, గుర్తింపు పొందిన ఆసుపత్రుల వివరాలతో పాటు ఆయుష్ సౌకర్యాల్ని తెలుసుకునేందుకు గాను పోర్టల్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు.

కేంద్ర ఆయుష్ మంత్రి ప్రతాప్‌రావు జాదవ్, దక్షిణాదిలోని తమిళనాడు, కేరళ, కర్నాటక, తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఆరోగ్య శాఖా మంత్రులు, అధికారులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

# టీడీపీని నడిపించే సత్తా లోకేష్‌కు ఉంది

## - సీనియర్ నేత అశోక్ గజపతిరాజు



అమరావతి (చైతన్యరథం): మంత్రి నారా లోకేష్‌కు టీడీపీని ముందుకు నడిపించే లక్షణాలు ఉన్నాయని తెలుగుదేశం సీనియర్ నేత, పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు అశోక్ గజపతి రాజు స్పష్టం చేశారు.. వైసీపీ నేతలు కావాలనే నారా లోకేష్‌పై 2019కు ముందు దుష్ప్రచారం చేశారని మండిపడ్డారు. వైసీపీ హయాంలో లోకేష్ ధైర్యంగా పోరాడారని గుర్తుచేశారు. లోకేష్ లీడర్‌గా నిరూపించుకున్నారని ఉద్ఘాటించారు. తెలుగుదేశంతోనే ఏపీ భవిష్యత్తు ముడిపడి ఉందని అశోక్ గజపతి రాజు వెల్లడించారు.

సోమవారం మీడియాతో అశోక్ గజపతి రాజు మాట్లాడారు. కాలంతో పాటు మార్పు అనివార్యమని.. మానవ జీవితంతో పాటు టీడీపీలో కూడా మార్పు రావాలని సూచించారు. టీడీపీ వ్యవస్థాపకుడు, దివంగత నేత నందమూరి తారకరామారావు తెలుగువారి ఆత్మగౌరవం కోసం పాటుపడ్డారని అన్నారు. తెలుగువారికి ప్రపంచవ్యాప్తంగా ఎన్టీఆర్ గుర్తింపు తీసుకువచ్చారని ఉద్ఘాటించారు. చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నేత.. ఆయన పార్టీని ముందుకు నడిపారని కొనియాడారు.

ఐటీలో చంద్రబాబు చాలా మార్పులు తీసుకువచ్చారని అశోక్ గజపతి రాజు ప్రశంసించారు. యువతకు ఆత్మవిశ్వాసం కల్పించారన్నారు. చంద్రబాబు చాలా సంక్షోభాలను కూడా ఎదుర్కొన్నారని.. విలువలను కాపాడుతూ పోరాటం చేశారని గుర్తుచేశారు. కార్యకర్తలు కూడా అనేక త్యాగాలు చేశారని ఉద్ఘాటించారు. జగన్ పాలనలో వైసీపీ నేతలకు ఎదురు నిలబడి కార్యకర్తలు ప్రాణాలు ఇచ్చారని, వారి విలువైన సమయం టీడీపీ కోసం కేటాయించారని కొనియాడారు. విలువలు, ధర్మాన్ని కూడా కాపాడుకుంటూ కార్యకర్తలను కలుపుకొని వెళ్తే పార్టీ భవిష్యత్తు బాగుంటుందన్నారు.

యువత, మహిళలు పార్టీలోకి ఎక్కువగా రావాలని... అందుకు అందరం కృషిచేయాలని అశోక్ గజపతి రాజు పిలుపునిచ్చారు. అప్పుడే పార్టీలో నూతనోత్తేజం వస్తుందన్నారు. ప్రజలు కూడా ఆలోచించుకోవాలని.. దేవుడు మనకు ఆలోచనాశక్తి ఇచ్చారని తెలిపారు. అందరూ తమ శక్తిని ఉపయోగించి ధర్మం, విలువలు పాటించే టీడీపీకి అండగా నిలవాలని కోరారు. ధర్మం, విలువలు, కాపాడటంతోనే పార్టీ 43 సంవత్సరాలు నిలబడగలిగిందని అశోక్ గజపతి రాజు పేర్కొన్నారు.

# గోదావరిలో 8మంది గల్లంతుపై హోంమంత్రి అనిత దిగ్భ్రాంతి

## - గాలింపు చర్యలు ముమ్మరం చేయాలని అధికారులకు ఆదేశం



అమరావతి (చైతన్యరథం): బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం కమినిలంక వద్ద గోదావరిలో 8 మంది యువకులు గల్లంతయిన ఘటనపై హోంమంత్రి అనిత ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత జిల్లా కలెక్టర్ మహేశ్ కుమార్, ఎస్పీ కృష్ణారావుతో హోంమంత్రి అనిత ఫోన్ చేసి అప్రమత్తం చేశారు. కె.గంగవరం మండలం శురుల్లంకలో శుభకార్యానికి వెళ్లిన యువకుల్లో 11 మంది స్నానం కోసం గోదావరిలో దిగి గల్లంతైనట్లు కలెక్టర్... హోంమంత్రికి వివరించారు. గల్లంతైన యువకుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేయాలని హోంమంత్రి అనిత ఆదేశించారు. ఏపీఎస్డీఆర్ఎఫ్ ఐజీ రాజకుమారితోనూ హోంమంత్రి అనిత ఫోన్ చేసి మాట్లాడి అప్రమత్తం చేశారు. రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించి భద్రత బలగాల ద్వారా సత్వరం గాలింపు చర్యలు చేపట్టాలని హోంమంత్రి అనిత ఆదేశించారు.

# వైఎస్సార్ జిల్లా పేరు మార్పు

అమరావతి (చైతన్యరథం): వైఎస్సార్ జిల్లా పేరును వైఎస్సార్ కడప జిల్లాగా పేరు మారుస్తూ ఏపీ ప్రభుత్వం జీవో జారీ చేసింది. దీనిపై ఇటీవల నిర్వహించిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో తాజాగా ఉత్తర్వులు వెలువడ్డాయి. మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం కడప జిల్లా పేరును వైఎస్సార్ కడప జిల్లాగా మార్పు చేశారు. అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ.. కడప పేరును తొలగించి వైఎస్సార్ జిల్లాగా పరిగణించడంపై గతంలో ప్రజాసంఘాలు, పౌరహక్కుల సంఘాలు, కొన్ని రాజకీయ పార్టీలు తీవ్ర అభ్యంతరాలు లేవనెత్తాయి. గతంలో జిల్లాలో ప్రతిపక్ష నేత హోదాలో పర్యటించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పేరు మార్పుపై హామీ ఇచ్చారు. మంత్రి సత్యకుమార్ సైతం పేరు పై అభ్యంతరం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రికి లేఖ రాశారు. పేర్ల పిచ్చితో మాజీ సీఎం జగన్.. కడప అనే పదాన్ని లేకుండా వైఎస్సార్ జిల్లాగా మార్చడాన్ని తప్పుబట్టారు. ప్రజల నుంచి కూడా పలు వినతులు రావడంతో వైఎస్సార్ కడప జిల్లాగా నామకరణం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన అభిప్రాయానికి వచ్చి.. పేరు మార్పుపై నిర్ణయం తీసుకుంది.

# పూర్తిస్థాయి డీజీపీగా హరీష్ కుమార్ గుప్తా



అమరావతి (చైతన్యరథం): ప్రస్తుతం ఏపీ ఇన్చార్జి డీజీపీగా ఉన్న హరీశ్ కుమార్ గుప్తా పూర్తిస్థాయి డీజీపీగా నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రెండేళ్లపాటు ఆయన ఆ పదవిలో కొనసాగనున్నారు. హరీశ్ కుమార్ గుప్తా 1992 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. జమ్మూకశ్మీర్‌కు చెందిన ఆయన.. ఖమ్మం ఏఎస్పీగా తన తొలి పోస్టింగ్ పొందారు. మెదక్, పెద్దపల్లిలో ఏఎస్పీగా సేవలందించారు.

కృష్ణా, నల్గొండ జిల్లాల ఎస్పీగా, హైదరాబాద్ సౌత్ జోన్ డీసీపీగా కీలక బాధ్యతలు నిర్వహించారు. గుంటూరు రేంజ్ ఐజీగా, శాంతిభద్రతల విభాగం, ప్రొవిజన్స్ అండ్ లాజిస్టిక్స్ విభాగం అదనపు డీజీపీగా పనిచేశారు. పోలీసు నియామక మండలి చైర్మన్‌గా, రైల్వే డీజీగా విధులు నిర్వహించారు. 2022 మే నుంచి హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా సేవలందించారు. జనవరి 31న అప్పటి డీజీపీ ద్వారకా తిరుమలరావు పదవీ విరమణ చేయడంతో.. ఇన్చార్జి డీజీపీగా హరీశ్ కుమార్ గుప్తాను ప్రభుత్వం నియమించింది. తాజాగా పూర్తిస్థాయిలో బాధ్యతలు అప్పగించింది.

చైతన్యరథం

# సినీ పరిశ్రమ మనుగడకు ప్రభుత్వ సహకారం అవసరం

- ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు, నిర్మాతలకు అండగా ఉంటాం
- సంపూర్ణ సహకారానికి కూటమి ప్రభుత్వం సిద్ధం
- అందరికీ ఆమోదయోగ్యంగా నూతన ఫిల్మ్ పాలసీ
- సినీ రంగ అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కృషి
- సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టీకరణ



రాజమహేంద్రవరం (చైతన్యరథం): సినీ పరిశ్రమ మనుగడకు ప్రభుత్వం సహకారం అవసరమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టంచేశారు. రాజమహేంద్రవరంలోని హుకుంపేట క్యాంపు కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సినీ రంగంలో ఇటీవల చోటు చేసుకున్న పరిణామాలపై మంత్రి దుర్గేష్ మాట్లాడారు. సినిమా పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని స్పష్టంగా వివరించారు. ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు, నిర్మాతలు అందరూ కలిసి కట్టుగా వస్తే ఎవరికీ ఇబ్బంది లేకుండా సంపూర్ణంగా న్యాయం చేసేందుకు, అనుకూలంగా నిర్ణయాలు తీసుకునేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. సినీ ప్రముఖులు వచ్చి కలవాలన్నది తమ ఉద్దేశం కాదని, కలిసినా కలవకపోయినా సినీ రంగంపై తాము కక్ష సాధించబోమన్నారు. సినిమాకు సంబంధించిన అనుమతులు, టికెట్ రేట్ల నిర్ణయాల్లో తక్షణ స్పందనతో పరిశ్రమకు మద్దతు అందిస్తున్నామని తెలిపారు. చిత్రపరిశ్రమ అభివృద్ధికి నూతన ఫిల్మ్ పాలసీ రూపొందించేందుకు కూటమి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. జూన్ 1 నుండి థియేటర్లు మూసివేయాలన్న నిర్ణయంపై హోం శాఖ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో విచారణ జరుగుతోందని, హోం శాఖ విచారణ అనంతరం నివేదిక అందించిన తర్వాత వాస్తవాలు వెల్లడిస్తామన్నారు. జూన్ 12న విడుదల కానున్న "హరిహర వీరమల్లు" చిత్రం విషయంలో ఈ తరహా సంక్షోభాలు ఎందుకు వస్తున్నాయో వాస్తవాలు వెలికితీస్తామన్నారు. పూర్తి వివరాలు తెలిసిన తర్వాతే అందరికీ ఆమోదయోగ్యంగా ఉండేలా భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని స్పష్టం చేశారు. పరిశ్రమలో పనిచేసే వర్గాల హితం, కళాకారుల హక్కులు, ప్రజల అభిరుచి కూటమి ప్రభుత్వానికి ముఖ్యమైనవిగా తాము భావిస్తున్నామని పేర్కొన్నారు. సినీ పరిశ్రమను అస్థిరపరిచే చర్యలు ఎవరి నుంచి వచ్చినా సహించమని, చిత్ర పరిశ్రమను బలోపేతం చేయడమే ధ్యేయంగా తాము పనిచేస్తున్నామని, ఎవరి ప్రభావంతోనైనా పరిశ్రమలో కల్లోలం సృష్టించాలన్న యత్నాలను ఉపేక్షించమని హెచ్చరించారు. గత ప్రభుత్వంలో సినిమావాళ్లను వేధించారని, కూటమి ప్రభుత్వం వచ్చాక సినీరంగాన్ని ప్రోత్సహిస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.

### అందరికీ ఆమోదయోగ్యంగా..

సినిమా టికెట్ల రేట్లు పెంచమని సినీ రంగం నుండి నిర్మాతలు విడివిడిగా వచ్చి తమను కలుస్తారని, తాము కూడా అందుకు సరే అని చెబుతున్నామని మంత్రి దుర్గేష్ అన్నారు. ఈ క్రమంలో ఎవరో ఒకరు కోర్టుల్లో పిల్ వేస్తున్నారని తద్వారా అధికారులు కోర్టులు చుట్టూ తిరిగే దుస్థితి నెలకొందన్నారు. టికెట్ల ధరల పెంపుపై దశాబ్దాలుగా వివాదం కొనసాగుతోందన్నారు. ఈ విధానాలన్నింటికి చెక్ పెట్టి నూతన ఫిల్మ్ పాలసీ ద్వారా అందరికీ ఆమోదయోగ్యంగా ఉండే విధానాల ను తీసుకురావాలని భావించామన్నారు. సినిమా పరిశ్రమ అభివృద్ధి కోసమే తాము రేట్ల పెంపునకు అనుమతిస్తున్నామన్నారు. తమ సమస్యలు తామే పరిష్కరించుకుంటామని కొందరు అహంభావంతో మాట్లాడుతున్నారని ఆగ్రహించారు. ఇది సరైన విధానం కాదని సూచించారు. సినిమా రంగం వ్యాపారమని కొందరు మాట్లాడుతున్నట్లుగా సినిమా రంగానికి ప్రభుత్వంతో సంబంధం లేనప్పుడు గత ప్రభుత్వాన్ని సినీ ప్రముఖులు ఎందుకు కలిశారని ప్రశ్నించారు. తహసిల్దార్‌లను థియేటర్ల దగ్గర పెట్టి రేట్లను ఎందుకు నియంత్రించారని మంత్రి దుర్గేష్ ప్రశ్నించారు. ఇక మీదటైనా అందరూ కలిసికట్టుగా, సరైన రీతిలో వ్యవహరించాలన్నారు. సినిమా థియేటర్ల అంశంపై అల్లు అరవింద్ మాట్లాడింది సహేతుకంగా ఉందన్నారు. సినీ పరిశ్రమ మనుగడకు ప్రభుత్వ సహకారం అవసరమన్నారు.

### సినీ రంగ అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కృషి

సినీ రంగం అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎంతో కృషి చేస్తున్నారని మంత్రి దుర్గేష్ తెలిపారు. సినిమా తీయడం కోసం వేలాది మంది కృషి చేస్తారని, వందలాది మంది దీనిపై ఆధారపడుతున్నారన్న అంశం దృష్టిలో పెట్టుకొని ఎప్పటికప్పుడు సినిమా టికెట్ల రేట్ల పెంపునకు సహకరిస్తూనే ఉన్నామన్నారు. సినిమా షూటింగ్‌లకు త్వరితగతిన అనుమతులు జారీ చేస్తున్నామన్నారు. సినిమా టికెట్‌పై రూపాయి పెంచితే ప్రభుత్వానికి 25పైసలు జీఎస్టీ వస్తుందన్నారు. ఈ అంశాన్ని ఇటీవల రాజమహేంద్రరంలో జరిగిన గేమ్ ఛేంజర్ మూవీ ప్రీ రిలీజ్ వేడుకల్లో సాక్షాత్తు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేసినట్లు మంత్రి దుర్గేష్ గుర్తు చేశారు. పవన్ కళ్యాణ్ సినిమా విడుదల సమయంలోనే తరుచూ ఇలాంటి వివాదాలు సృష్టిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే సినిమాటోగ్రఫీ మంత్రిగా నిర్మాతలకు తాను ఒక లేఖ రాశానని, అంతా కలిసి కూర్చొని సినీరంగ సమస్యలు పరిష్కరించుకుందామని లేఖలో పేర్కొన్నట్లు మంత్రి దుర్గేష్ వివరించారు. ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు, నిర్మాతలు ఎవరికీ ఇబ్బంది లేకుండా నిర్ణయాలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు.

### మాజీమంత్రి పేర్ని పిచ్చి ప్రేలాపనలు

సినీ ప్రముఖులు ప్రభుత్వాన్ని కలవలేదని తాము ఎప్పుడైనా పరిశ్రమకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకున్నామా అని ప్రశ్నించారు. డీజీపీని తామేదో అరెస్ట్‌లు చేయమన్నామని వక్రభాష్యాలు చెప్పేవాళ్లు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని హితువు పలికారు. సినిమా విడుదల సమయంలో ఇలాంటి వాతావరణం ఏంటని ప్రశ్నించామన్నారు. తాము కేవలం విచారణ మాత్రమే చేయమన్నామని, అరెస్ట్ చేయాలని ఎక్కడా చెప్పలేదని స్పష్టతనిచ్చారు. తద్వారా భవిష్యత్‌లో స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్లడమే తమ ఉద్దేశమన్నారు. సినిమా విషయాలపై పరిజ్ఞానం లేకుండా అజ్ఞానంతో మాట్లాడటం సరికాదని తెలిపారు. జంతు సమాన మూర్ఖత్వానికి నమూనా అని ఈ సందర్భంగా జంధ్యాల వ్యాఖ్యలను ఉదహరించారు. రాజకీయ లబ్ధి పొందాలనుకున్న వైసీపీ మాజీమంత్రి పేర్ని నాని వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని హెచ్చరించారు. మాజీ మంత్రి ఇష్టారీతిన మాట్లాడుతున్నారని ఆగ్రహించారు. మాజీ మంత్రి ఆలోచనా విధానమేంటి, ఆయనకు కనీస మానవత్వం ఉందా అన్నారు. ఒక స్వాతంత్ర్య సమరయోధుడి కథతో తెరకెక్కిన హరిహర వీరమల్లు సినిమా ఫ్లాఫ్ అని ఇష్టమొచ్చినట్లు మాట్లాడతారా అని ప్రశ్నించారు. ఇది ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. పిచ్చి ప్రేలాపనలు తగదని హెచ్చరించారు. సినిమా అంటే ఆషామాషీ విషయం కాదని దాని వెనుక ఎంతో మంది కృషి ఉంటుందనే విషయం గ్రహించాలన్నారు. సినిమా విడుదల కాకముందే ఒక రకమైన జడ్జిమెంట్ ఇవ్వడమంటే వేలాది కుటుంబాల జీవితాలతో ఆడుకోవడమేనన్నారు. నాడు బాధ్యత గల మంత్రిగా పనిచేశావా అని ప్రశ్నించారు. బాధ్యత గల ప్రజాప్రతినిధిగా అలా మాట్లాడటం సరైనదేనా అన్నారు. సినిమా విడుదలకు ముందే హిట్లో ఫ్లాఫో చెప్పేంత దైవాంశ సంభూతుడివా అని ప్రశ్నించారు. ఒక అంశంలో మీ పార్టీకి సంబంధించిన వ్యక్తే చనిపోతే ఫర్వాలేదనే రాజకీయం నడుపుతున్నారంటే, ఆయన చావును బట్టే ఈ ప్రభుత్వ పతనం ప్రారంభం అవుతుందని అన్నారంటే ఆయన చనిపోవాలని మీరు కోరుకుంటున్నారా, ఆయన చనిపోవడం ద్వారా రాజకీయ ప్రయోజనాలు ఆశిస్తున్నారా అని ప్రశ్నించారు. ఎక్కడైనా తప్పు ఉంటే చట్టపరంగా శిక్షించడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉంటుందన్నారు. అంతే తప్ప ఎవరూ చనిపోవాలని కోరుకోవడం లేదన్నారు. సినిమా రంగంపై మిడిమిడి జ్ఞానంతో మాట్లాడితే, అర్థరహితంగా వ్యాఖ్యలు చేస్తే అది ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.

### కక్ష సాధింపు చర్యలు ఉండవు

సినిమా అనే రంగాన్ని తాము ఉన్నతంగా చూస్తామన్నారు. అది ప్రజలకు వినోదాన్ని కలిగించే మాధ్యమంగా భావిస్తున్నామన్నారు. అంతేతప్ప గత ప్రభుత్వంలా తాము సినిమా హీరోలను, సినీ పెద్దలను కించపరచబోమన్నారు. సినీ రంగంపై కక్ష సాధింపు చర్యలు తీసుకోబోమని స్పష్టతనిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సినీ రంగ ప్రముఖులతో సమావేశాన్ని నిర్వహించిన విషయం గుర్తుచేశారు. సినీ రంగ సమస్యలను పరిష్కరించేందుకు తాము కట్టుబడి ఉంటామని భరోసానిచ్చామన్నారు. సినిమాటోగ్రఫీ మంత్రిగా తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. సినీ ఇండస్ట్రీలో కొందరు ఏ ప్రయోజనాన్ని ఆశించి తమ సమస్యలు తామే పరిష్కరించుకుంటామని అంటున్నారో అర్థం కావడం లేదన్నారు. థియేటర్ల బంద్ అనే అంశం తెరపైకి వచ్చినప్పుడే ఈ విషయంపై సినిమా వారు స్పష్టతనిచ్చి ఉంటే ఈ సమస్య ఉత్పన్నమయ్యేది కాదన్నారు. సినిమా రంగం, ప్రభుత్వం మధ్య అనుకూలమైన వాతావరణం ఉన్న సమయంలో తమకు ఎవరితో ఏ అవసరం లేదని ఫిలిం ఛాంబర్ సెక్రటరీ దామోదర ప్రసాద్ అనడం ఎంతవరకు సరైనదో ఆలోచించుకోవాలన్నారు. థియేటర్ల బంద్ వ్యవహారంపై హోంశాఖ విచారణ కొనసాగుతోందన్నారు. సినీ పరిశ్రమకు సంపూర్ణ మద్దతు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని భరోసానిచ్చారు.

### కూటమి ప్రభుత్వ సమిష్టి విజయం

తెలుగుభాషపై ఉన్న మక్కువతో నాటి సీఎం ఎన్టీఆర్ తెలుగు విశ్వవిద్యాలయాన్ని రాజమహేంద్రవరంలో ఏర్పాటు చేశారని మంత్రి దుర్గేష్ ఆ ప్రస్థానాన్ని వివరించారు. అందుకు ప్రస్తుత ఎమ్మెల్యే గోరంట్లబుచ్చయ్య చౌదరి సహకరించారన్నారు. ప్రస్తుతం రాజమహేంద్రవరంలో తెలుగు విశ్వవిద్యాలయం పునరుద్ధరణ అంశాన్ని కేబినెట్ దృష్టికి, సీఎం, డిప్యూటీ సీఎం, విద్యాశాఖ మంత్రి దృష్టికి తాను తీసుకెళ్లానన్నారు. ఇందులో సహజంగానే స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం ఉంటుందన్నారు. నిర్ణయం వచ్చిన వెంటనే కేబినెట్‌కు సైతం ధన్యవాదాలు తెలిపామన్నారు. తెలుగు విశ్వవిద్యాలయం పునరుద్ధరణ కూటమి ప్రభుత్వ సమష్టి విజయంగా భావిస్తున్నామన్నారు.

## గోదావరిలో 8 మంది గల్లంతుపై మంత్రి సుభాష్ దిగ్భ్రాంతి

అమరావతి (చైతన్యరథం): డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మడివరం మండలం శేరిలంక వద్ద స్నానానికి వెళ్లి 8 మంది పిల్లలు గల్లంతు అవ్వటం పట్ల రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద సంఘటన తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్, ఎస్పీలతో మాట్లాడి ఈ దుర్ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఇది చాలా దురదృష్టకరమైన ఘటన అని, పిల్లల కుటుంబ సభ్యులంతా మనోధైర్యంగా ఉండాలని కోరారు. కడప మహానాడు కార్యక్రమంలో ఉన్న మంత్రి సుభాష్ పిల్లల గల్లంతు విషయం తెలిసిన వెంటనే తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.



మంత్రి సుభాష్ ఆదేశాల మేరకు ఆయన పీఏ మణికాంత్ సంఘటన జరిగిన ప్రాంతంలో సేవలు అందిస్తున్నారు.

## కాకాణికి 14 రోజుల రిమాండ్



వెంకటగిరి (చైతన్యరథం): అక్రమ మైనింగ్ వ్యవహారంలో అరెస్టయిన వైసీపీ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి నెల్లూరు జిల్లా వెంకటగిరి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. కాకాణిని ఆదివారం బెంగళూరులో పోలీసులు అదుపులోకి తీసుకునని నెల్లూరు తరలించిన సంగతి తెలిసిందే. భారీ పోలీసు బందోబస్తు మధ్య నెల్లూరులోని జిల్లా పోలీసు ట్రైనింగ్ కాలేజీ నుంచి సోమవారం ఆయనను వెంకటగిరి కోర్టుకు తరలించారు. తొమ్మిది పోలీసు వాహనాల్లో, ప్రత్యేక పోలీసు బలగాలు మధ్య వెంకటగిరికి తీసుకొచ్చారు. న్యాయమూర్తి ఎదుట హాజరుపరచగా.. న్యాయస్థానం రిమాండ్ విధించింది. దీంతో ఆయన్ని నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించారు. క్వార్ట్జ్ అక్రమ తవ్వకాలు,అక్రమ రవాణా,నిబంధనలకు విరుద్ధంగా పేలుడు పదార్థాల వినియోగం.అభ్యంతరం వ్యక్తం చేసిన గిరిజనులపై బెదిరింపులకు తెగబడటం తదితర అభియోగాలపై శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా పొదలకూరు పోలీసు స్టేషన్లో నమోదైన కేసులో కాకాణి నాలుగో నిందితుడి(ఏ4)గా ఉన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమగ్రాభివృద్ధికి చర్యలు

● మహిళా వసతి గృహ నిర్మాణానికి ఎంపీ శ్రీ భరత్ శంకుస్థాపన



శృంగవరపుకోట (చైతన్యరథం): ఎస్.కోట నియోజకవర్గంలో ఉన్న ఏకైక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని విశాఖ ఎంపీ శ్రీభరత్ అన్నారు. ఆదివారం మధ్యాహ్నం కళాశాల ప్రాంగణంలో పీఎం-ఉషా నిధులు రూ.6 కోట్లతో మంజూరైన మహిళా వసతి గృహం నిర్మాణానికి ఎంపీ శంకుస్థాపన చేశారు. విద్యార్థుల రాకపోకలకు ఆర్టీసీ బస్సు వేయాలని, సరిహద్దులు సర్వే చేసి అప్పగించేలా చూడాలని ప్రిన్సిపల్ కేశవరావు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అంతకుముందు గిరిశిఖర గూనపాడు గ్రామానికి పీఎం జన్మన్ కింద మంజూరైన రూ.11.30 కోట్లతో రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారితో కలిసి ఎల్.కోట మండలం గేదెలవానిపాలెంలో సీసీ రోడ్లు, కల్వర్టులు, రక్షణ గోడలు, వేపాడ మండలం వీలుపర్తిలో సచివాలయ భవనం, పాటూరులో రైతుసేవా కేంద్రం భవనాలను ఆయన ప్రారంభించారు. జామి మండలంలో తానవరం- విజినిగిరి గోస్తనీనదిపై వంతెన, రామభద్రపురం వద్ద బీటీ రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాంప్రసాద్, డీసీఎంఎస్ ఛైర్మన్ గొంప కృష్ణ, పర్యాటక సంస్థ డైరెక్టరు సుబ్బలక్ష్మి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మహానాడు పయనమైన విజయనగరం జిల్లా నేతలు



అయ్యన్నపేట (చైతన్యరథం): కడపలో భారీ ఎత్తున నిర్వహించనున్న మహానాడుకి విజయనగరం జిల్లా కేంద్రం నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సోమవారం బయలుదేరారు. కేంద్ర మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతిరాజు, విజయనగరం ఎమ్మెల్యే అదితి విజయ లక్ష్మి గజపతి రాజు కడప పయనమయ్యారు. తెలుగు ప్రజల కోసం, తెలుగు రాష్ట్రాల ప్రగతి కోసం మహానాడు నిర్వహించబోతున్నట్లు అశోక్ తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. తెలుగు ప్రజల ఆత్మ గౌరవం కాపాడేందుకు ముఖ్యమంత్రి రేయింబవళ్లు పనిచేస్తున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో లక్షలాది పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## మహానాడు పయనమైన విజయనగరం జిల్లా నేతలు





ఆనందపురం (చైతన్యరథం): భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలం టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కడపలో జరుగనున్న మహానాడు కార్యక్రమానికి సోమవారం భారీగా బయలుదేరారు. ఈ మేరకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తనయుడు గంటా రవితేజ టీడీపీ జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. కార్యకర్తలు నాయకులతోపాటు గంటా రవితేజ కడపకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ప్రజాప్రతినిధులు, ఎంపీటీసీలు, సర్పంచులు, అభిమానులు పాల్గొన్నారు. 27, 28, 29 తేదీల్లో పార్టీ కార్యకలాపాలు, ప్రభుత్వం పనితీరు తదితర అంశాలపై చర్చ జరుగుతుందని, 29న సుమారు ఐదు లక్షల మంది శ్రేణులతో భారీ బహిరంగ సభ నిర్వహిస్తారని వెల్లడించారు. నియోజకవర్గానికి సంబంధించి కీలక అంశాలను మహానాడులో ప్రస్తా వించే అవకాశం ఉన్నందున తప్పనిసరిగా అందరూ పాల్గొనాలని కోరారు.

## మహానాడు ఏర్పాట్లను పరిశీలించిన టీడీపీ నేత అశోక్ గజపతి



అయ్యన్నపేట: కడపలో రేపటి నుంచి మూడు రోజులపాటు టీడీపీ మహానాడు నిర్వహించనున్నారు. ఇందుకు ప్రతినిధుల నమోదు కమిటీలో సభ్యులుగా ఉన్న విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు మహానాడు ప్రాంగణం వద్ద ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆమెతోపాటు పొలిట్‌బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతిరాజు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సభా ప్రాంగాణాన్ని పరిశీలించి, నేతలతో ముచ్చటించారు. 43 ఏళ్ల పార్టీ చరిత్రలో కడపలో మహానాడును జరుపుకోవడం ఇదే తొలిసారి అని అన్నారు. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున పార్టీ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ప్రజల వినతులను 24 గంటల్లో పరిష్కరించాలి



అయ్యన్నపేట: ప్రజా వినతుల పరిష్కార వేదికకు వచ్చిన వినతులను 24 గంటల్లో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ అధికారులకు ఆదేశించారు. సోమవారం వినతులు స్వీకరించిన కలెక్టర్ అంతకుముందు అధికారులతో సమీక్షించారు. ఆన్లైన్లో ఇంకనూ చూడవలసిన వినతులు 8 ఉన్నాయని, గడువు దాటిన వినతులు 2 ఉన్నాయని, వినతుల పరిష్కారంలో గడువు దాటినందుకు సంబంధిత అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తున్నట్లు తెలిపారు. సాయంత్రంలోగా వారు వివరణలు ఇవ్వాలన్నారు. రీ ఓపెన్ కేసులు లేకుండా చూడాలని, జిల్లా ఆడిట్ టీం కూడా పెండింగ్ లేకుండా ఎప్పటి వినతులు అప్పుడే ఆడిట్ చేయాలని సూచించారు.

## చలో మహానాడు... పార్వతీపురం నుంచి తరలిన నేతలు

పార్వతీపురం (చైతన్యరథం): ఎన్నికల్లో ఘన విజయం సాధించిన తర్వాత టీడీపీ తొలిసారిగా కడపలో నిర్వహించనున్న మహానాడుకు బయల్దేరేందుకు తెలుగు తమ్ముళ్లు సిద్ధమవుతున్నారు. ఈ నెల 27, 28, 29 తేదీల్లో జరగనున్న పసుపు పండగకు హాజరయ్యేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. జిల్లా నుంచి ప్రత్యేక బస్సుల్లో వెళ్లేందుకు సన్నద్ధ మవుతున్నారు. టీడీపీ ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించే మహానాడును ఈ సారి వైఎస్ కుటుంబానికి పెట్టని కోటగా భావించే కడపలో మొదటి సారిగా నిర్వహించడం ఓ ప్రత్యేకత. దీంతో శ్రేణులంతా జోష్‌లో ఉన్నారు. ఈసారి ఎలాగైనా మహానాడుకు వెళ్లాలని ఆసక్తి చూపిస్తున్నారు. ప్రతి గ్రామం, పట్టణం నుంచి పెద్ద ఎత్తున తరలివెళ్లాలని భావిస్తున్నారు. ఈ మేరకు సోమవారం రాత్రి సాలూరు, పార్వతీపురం, కురుపాం, పాలకొండ నియోజకవర్గాల నుంచి ప్రత్యేక బస్సుల్లో కడపకు ప్రయాణం కానున్నారు. మరికొంతమంది నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక వాహనాల్లో మహానాడుకు చేరుకోనున్నారు. మరోవైపు మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఇప్పటికే మహానాడు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు కమిటీలో సభ్యురాలిగా ఉన్న ఆమె వేదుక ఏర్పాట్లలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. మహానాడుకు హాజరయ్యే పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపడుతున్నారు. 'జిల్లా నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు మహానాడుకు తరలిరానున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలతో కార్యక్ర మాన్ని విజయవంతం చేయడమే లక్ష్యంగా ఏర్పాట్లు చేస్తున్నాం.' అని ఆమె తెలిపారు. ఇదిలా ఉండగా ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర, పాలకొండ నుంచి టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పడాల భూదేవి ఈ కార్యక్రమానికి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు.

## నాలుగో రోజు సిరాజ్, సమీర్ పోలీస్ కస్టడీ



ఉగ్ర లింకుల కేసులో దర్యాప్తు వేగవంతంగా కొనసాగుతోంది. ఉగ్రవాద సానుభూతిపరులతో సంబంధాలున్న సిరాజ్, సమీర్‌ను వారం రోజుల కస్టడీకి కోర్టు అనుమతి ఇవ్వడంతో పోలీసులు దూకుడు ప్రదర్శిస్తున్నారు. ఈ క్రమంలో సిరాజ్, సమీర్ పోలీస్ కస్టడీ సోమవారం నాటికి నాలుగో రోజుకు చేరింది. ఢిల్లీ నుంచి ఐబీ టీమ్ విజయనగరం చేరుకుంది. ఎన్ఐఏ, యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్, తెలుగు రాష్ట్రాల కౌంటర్ ఇంటెలిజెన్స్, ఎస్‌బీ బృందాలు విజయనగరంలో మకాం వేశాయి. మూడు రోజులుగా జరిగిన విచారణలో నిందితులు ముక్తసరిగా సమాధానాలు ఇచ్చారు. కాగా దేశ, విదేశాలకు సిరాజ్, సమీర్ నెట్‌వర్క్ విస్తరించింది. వరంగల్‌కు చెందిన మొహిద్దీన్, ఉత్తర ప్రదేశ్‌కు చెందిన బాధల్, మరో ఆరుగురు కీలక నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. సామాజిక మాధ్యమాలలో సిరాజ్, సమీర్‌లు జరిపిన పూర్తి చాటింగ్‌పై దర్యాప్తు బృందాలు ఓ అవగాహనకు వచ్చాయి. కాగా, ఉగ్రవాద సానుభూతిపరులు సిరాజ్ ఉర్ రెహ్మాన్, సయ్యద్ సమీర్‌ల విచారణ కొనసాగుతోంది. ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్న పలు అభియోగాలపై ఎన్ఐఏ, ఏటీఎస్ అధికారులు స్థానిక పోలీసులతో కలిసి దర్యాప్తు వేగవంతం చేశారు. మహారాష్ట్ర, తమిళనాడుకు చెందిన ఏటీఎస్ అధికారులూ విజయనగరంలోని పోలీస్ శిక్షణ కళాశాలకు చేరుకున్నారు. సిరాజ్, సమీర్‌ల ద్వారా విజయనగరం సహా పలు ఇతర రాష్ట్రాల్లో భారీ పేలుళ్లకు కుట్ర పన్నినట్లు, ఐసిస్ లేదా ఇతర ఉగ్ర సంస్థలు వారిని ప్రేరేపించినట్లు విచారణలో నిర్ధారణకు వచ్చారని సమాచారం. ప్రధానంగా ఆర్థిక లావాదేవీలపై ప్రశ్నిస్తున్నట్లు తెలిసింది. సిరాజ్ కుటుంబం, అతని స్నేహితుల గురించి ఆరా తీశారు. సిరాజ్ ల్యాప్‌టాప్‌లో ఉన్న వివిధ అంశాలపైనా కూపీ లాగారు. సిరాజ్ గత నవంబర్ 22న ముంబైకి వెళ్లినప్పుడు 10 మందితో కలిసి హక్ ఇండియాలో లైవ్ సెషన్‌కు హాజరైనట్లు విచారణలో తెలిసింది. అక్కడ ఎవరెవరిని కలిశాడు.. అక్కడి నుంచి ప్లాన్, పేలుడు సామగ్రి తీసుకువచ్చాడా? అనే కోణంలోనూ అధికారులు కూపీ లాగుతున్నారు. అదే విధంగా ఈ ఏడాది జనవరి 26 ఢిల్లీకి ఏ పని మీద వెళ్లాడు.. అక్కడ ఎవరిని కలిశాడని ప్రశ్నించారని తెలిసింది. బిహార్‌కు చెందిన అబూతాలెం అలియాస్ అబూముసబ్ సూచనలతో సిరాజ్, సమీర్‌లు సిగ్నల్ యాప్ ద్వారా జిహాదీ కార్యక్రమాలను తెలుసుకునేవారు. ఇందుకు సంబంధించిన పోస్టులు పెడుతూ ఇతరుల ద్వారా మరిన్ని విషయాలను తెలుసుకుని అటువైపు ఆకర్షితులైనట్లు విచారణలో అంగీకరించినట్లు తెలిసింది. గోషామహల్ ఎమ్మెల్యేపై ద్వేషం ఉండేదని, అతను పెట్టిన వీడియోలకు వ్యతిరేకంగా పోస్టులు పెట్టినట్లు సిరాజ్ తెలిపినట్లు సమాచారం. ఈ పోస్టులను చూసిన విశాఖలోని ఓ ప్రభుత్వ ఉద్యోగి తనను మెచ్చుకున్నట్లు విచారణలో చెప్పినట్లు తెలిసింది. మరోవైపు సిరాజ్, సమీర్ ఆరోగ్య పరిస్థితిపై అధికారులు శ్రద్ధ తీసుకుంటున్నారు. వైద్యులు తనిఖీ చేసిన తర్వాత మాత్రమే వారికి ఆహారం అందిస్తున్నారు.

# చరిత్రలో నిలిచిపోయేలా మహానాడు : మంత్రి నిమ్మల



రాజంపేట (చైతన్యరథం): కడపలో నేటి నుంచి నిర్వహిస్తున్న టీడీపీ మహానాడు చరిత్రలో  నిలిచిపోతుందని.. సీమ ప్రజలు మహానాడు కోసం ఎదురు చూస్తున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. రాజంపేటలో ఏబీ చంద్రారెడ్డి కల్యాణ మండపంలో నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలతో మహానాడు జన సమీకరణపై పార్టీ జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి నిమ్మలతో పాటు చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, మహానాడు నియోజకవర్గ ఇన్చార్జి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కూటమి అధికారంలోకి వచ్చాక నిర్వహిస్తున్న మొదటి మహానాడుని విజయవంతం చేయాలన్నారు. ఈ నేపథ్యంలో రాయలసీమలో మహానాడు నిర్వహించాలని అధిష్ఠానం నిర్ణయం తీసుకుందన్నారు. వారం రోజులుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు మహానాడు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారన్నారు. గ్రామ స్థాయి నుంచి జన సమీకరణ జరగాలన్నారు. రాజంపేట నియోజకవర్గాన్ని మరింత బలోపేతం కావాలని.. వచ్చే ఎన్నికల్లో ఇక్కడ తెదేపా జెండా ఎగురవేయాలని సూచించారు. రాజంపేట ప్రాంతానికి న్యాయం జరిగేలా చూస్తామన్నారు.

**సభా ప్రాంగణాన్ని చదును చేసిన నిమ్మల**

రాష్ట్రానికి మంత్రి అయినా పార్టీకి మాత్రం కార్యకర్తనే అంటూ నిమ్మల రామానాయుడు మహానాడు పనుల్లో స్వయంగా పాల్గొన్నారు. మహానాడు సభా ప్రాంగణ కమిటీ కన్వీనర్ గా ఉన్న ఆయన.. వర్షం వల్ల సభా ప్రాంగణంలోకి నీళ్లు రావడంతో స్వయంగా రంగంలోకి దిగారు. పార పట్టి దగ్గరుండి సభా ప్రాంగణాన్ని చదును చేశారు.

# గోదావరి నదిలో 8 మంది యువకులు గల్లంతు





ముమ్మిడివరం (చైతన్యరథం): కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం కమినిలంక వద్ద గోదావరిలో 8 మంది యువకులు గల్లంతయ్యారు. కె.గంగవరం మండలం శురుల్లంకలో శుభకార్యానికి వెళ్లిన యువకుల్లో 11 మంది స్నానం కోసం గోదావరి నదిలో దిగారు. లోతైన ప్రాంతం కావడంతో 8 మంది గల్లంతుకాగా.. ముగ్గురు సురక్షితంగా బయటకు వచ్చారు. గల్లంతైన వారిని కాకినాడ, రామచంద్రపురం, మండపేటకు చెందిన క్రాంతి, పాల్, సాయి, సతీష్, మహేశ్, రాజేశ్, రోహిత్, మహేశ్ గుర్తించారు. గల్లంతైన యువకుల కోసం పోలీసులు, స్థానికులు గాలింపు చర్యలు చేపట్టారు. విషయం తెలుసుకున్న యువకుల కుటుంబసభ్యులు ఘటనాస్థలికి చేరుకున్నారు. శేరిలంక నుంచి వచ్చిన 11 మంది యువకులు గోదావరిలో స్నానానికి దిగారు. లోతైన ప్రాంతం కావడంతో 8 మంది గల్లంతు కాగా ముగ్గురు యువకులు సురక్షితంగా బయటపడ్డారు. సబ్బిత మాన్యూల్, సబ్బిత పాల్, తాతిపూడి నితీశ్, ఎలుమర్తి సాయి రోహిత్, ఎలిపే మహేశ్, వడ్డి మహేశ్, వడ్డి రాజేశ్ గల్లంతయ్యారు. యువకుల గల్లంతుతో బాధిత కుటుంబాలు శోకసంద్రంలో మునిగాయి.

**చంద్రబాబు దిగ్భ్రాంతి**

గోదావరి నదిలో యువకులు గల్లంతుపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కోనసీమ జిల్లా కలెక్టర్లో ఫోన్లో మాట్లాడారు. గల్లంతైన వారిని రక్షించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గాలింపు చర్యల వివరాలను చంద్రబాబుకు కలెక్టర్ వివరించారు.

**కలెక్టర్తో మాట్లాడిన డిప్యూటీ సీఎం పవన్**

గోదావరిలో యువకుల గల్లంతు ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కోనసీమ జిల్లా కలెక్టర్ నుంచి ఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. గల్లంతైన యువకుల ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేయాలని అధికారుల్ని ఆదేశించారు.

# తెలుగుదేశం పార్టీకి అసలైన మార్గదర్శి, సరైన లక్ష్యసాధకుడు లోకేశ్ : మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

**●సమర్థత, ప్రతిభతో ప్రభుత్వంలో, పార్టీలో ఇప్పటికే లోకేశ్ తానేంటో నిరూపించుకున్నాడు**

**●టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలు లోకేశ్ కు అప్పగిస్తే 40 ఏళ్లపాటు పార్టీకి తిరుగుండదు**



చిలకలూరిపేట (చైతన్యరథం): "తెలుగుదేశం పార్టీకి అసలైన మార్గదర్శి, సరైన లక్ష్యసాధకుడు లోకేశ్.  తనప్రతిభ సమర్థతతో పార్టీలో, ప్రభుత్వంలో ఇప్పటికే తానేంటో నిరూపించుకున్నాడు. జగన్ కక్షసాధింపులో భాగంగా తప్పుడుకేసులో చంద్రబాబు నాయుడు జైల్లో ఉన్నప్పుడు, ఏమాత్రం వెనకడుగు వేయకుండా లోకేశ్ వైసీపీప్రభుత్వ దుర్మార్గపాలనపై పోరాడాడు. సంక్షోభాలు, సవాళ్లను ఛాలెంజ్ గా తీసుకొని యువగళం పాదయాత్రతో లోకేశ్ కార్యకర్తల హృదయాలు గెలుచుకున్నాడు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలు లోకేశ్ కు అప్పగిస్తే టీడీపీకి ఎదురేఉండదు. మరో 40 ఏళ్లపాటు పార్టీ ఎలాంటి ఒడిదొడుకులు లేకుండా ముందుకు సాగుతుందనడంలో అతిశయోక్తి లేదు. పదవులు, హోదాలకోసం లోకేశ్ ఏనాడూ వెంపర్లాడలేదు. పార్టీ సిద్ధాంతాలే ప్రాతిపదికగా తనకు అప్పగించిన ప్రతి బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాడు. తన ఆలోచనలకు సాంకేతిక పరిజ్ఞానం జోడించి  పార్టీ సభ్యత్వ నమోదును కొత్తపుంతలు తొక్కించాడు. రికార్డ్ స్థాయిలో టీడీపీ సభ్యత్వాలు కోటిమార్క్ దాటడం వెనుక లోకేశ్ కృషి ఎంతో ఉంది. కార్యకర్తలకు రూ.5లక్షల ప్రమాద బీమా కల్పించి, వారి కుటుంబాలకు పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందనే భరోసా కల్పించాడు.  2014-19లో గానీ, ఇప్పుడు గానీ తనకు అప్పగించిన శాఖల్ని సమర్థతతో నిర్వహిస్తూ తనదైన పనితీరు కనబరుస్తున్నాడు. కూటమిప్రభుత్వంలో మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పుడు చేసిన తొలి సంతకాన్ని నిలబెట్టుకుంటూ ఇప్పటికే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయించాడు. మరోవైపు అధికార మదంతో గతంలో ఇష్టానుసారం నోళ్లు పారేసుకున్న వైసీపీనేతలకు లోకేశ్ సింహస్వప్నంగా మారాడు." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో స్పష్టంచేశారు.

# రాజమహేంద్రవరం చరిత్రలో బుచ్చయ్యచౌదరి మమేకమై ఉన్నాడు



రాజమహేంద్రవరం (చైతన్యరథం): రాజమహేంద్రవరం చరిత్రలో బుచ్చయ్యచౌదరి మమేకమై ఉన్నాడని రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. రాజమహేంద్రవరంలో తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. నాడు ఎన్టీఆర్ తెలుగు వర్శిటీకి తన స్వహస్తాలతో శంకు స్థాపన చేసి అప్పట్లో 190 ఎకరాలతో ఉన్న భూమిలో కొంత భాగాన్ని కేటాయించారన్నారు. ఇందులోనే ప్రస్తుతం నాక్ భవనం, పాలిటెక్నిక్ కళాశాల,కలెక్టరేట్ తదితర సముదాయాలు ఉన్నాయన్నారు. తెలుగువర్శిటీకి కేటాయించిన దానిని అప్పట్లో అభివృద్ధి చేశారని.. దీనికి చరిత్ర ఉందన్నారు. ఇది తెలియని వారు కొత్తకొత్తగా తామేదో ఉద్ధరించినట్టు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. గత పుష్కరాలు.. అంతకు ముందు పుష్కరాలకు నగరంలో రహదారులు విస్తరించి అభివృద్ధి చేశామన్నారు. ఇప్పుడు రహదారులు విస్తరించే దమ్ము వీరికి ఉందా అని ప్రశ్నించారు. ఆక్రమణల తొలగింపు పేరుతో పేదోళ్లపై ప్రతాపం చూపుతున్నారని విమర్శించారు. గోదావరి బండ్ రోడ్డులో గౌతమి నందనవనం, పీవీ.నరసింహరావు పార్కు, ప్రముఖుల విగ్రహాలు ఏర్పాటు చేశామన్నారు. సెంట్రల్ లైటింగ్ తెచ్చామన్నారు. కందుకూరి వీరేశలింగం పంతులు విగ్రహం పగిలిపోతే ఎవ్వరు పట్టించుకోలేదని తానే కట్టించానన్నారు. ఆటోనగర్, హౌసింగ్ బోర్డు కాలనీ, ఈఎస్ఐ ఆసుపత్రికి తానే కృషి చేశానన్నారు. చరిత్ర తెలియని వారు ఏదేదో మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం కేంద్రంగా ఏర్పాటు చేయాలని అసెంబ్లీలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్లను కోరానన్నారు. తెలుగు వర్శిటీ ఏర్పాటు విషయం తొలుత మంత్రి కందుల దుర్గేష్ నోటీస్కు వచ్చి ఉంటుందన్నారు. ఆయన కూడా సపోర్ట్ చేశారన్నారు. ఇదేదో ఒక్కరే సాధించినట్టు చెప్పు కోవడం సరికాదన్నారు. అలా చెప్పాల్సి వస్తే సుబ్రహ్మణ్య మైదానంలో సభ పెట్టి మాట్లాడాల్సి వస్తుందని..అప్పుడు ఎవరు ఏమి చేశారో తేలుతుందన్నారు. లక్షలాది మంది కార్యకర్తలు ఎన్నో త్యాగాలు చేసి టీడీపీని పటిష్టం చేశారన్నారు. కడపలో జరిగే మహానాడుకు లక్షలాది మంది కార్యకర్తలు తరలివస్తున్నారని తెలిపారు. సమావేశంలో ఏఎంసీ చైర్మన్ మార్ని వాసుదేవ్, టీడీపీ రూరల్ అధ్య క్షుడు మత్సేటి శివసత్యప్రసాద్, టూరిజం డవప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు పాల్గొన్నారు.

# తూర్పుగోదావరి జిల్లాలో రోడ్డు ప్రమాదం - నలుగురు మృతి



కొంతమూరు (చైతన్యరథం): తూర్పు గోదావరి జిల్లాలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కొంతమూరు జాతీయ రహదారిపై లారీ కారు ఢీకొన్నాయి. ఈ ఘటనలో నలుగురు దుర్మరణం పాలయ్యారు. ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. మరొకరి పరిస్థితి విషమంగా ఉండటంతో బాధితుడిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. దీనిపై స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. ఏలూరు వైపు వెళ్తున్న లారీ డివైడర్ను ఢీకొని రోడ్డుకు అవతలివైపుకి వెళ్లిందని పోలీసులు పేర్కొన్నారు. ఈ క్రమంలో అటునుంచి విశాఖ వైపు వస్తున్న కారును లారీ ఢీ కొనడంతో ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. మృతదేహాలను పోస్ట్మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని చెప్పారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు వివరించారు. ప్రమాద సమయంలో కారులో ఐదుగురు ప్రయాణికులు ఉన్నారన్నారు. మృతుల్లో ఇద్దరు మహిళలు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.



# లోకేష్‌కు బాధ్యతలిస్తే మరో 40 ఏళ్లు అధికారంలో తెలుగుదేశం: చీఫ్ విప్ జీవీ

**●జనసమీకరణపై పులివెందుల నేతలతో చీఫ్ విప్ జీవీ, బీటెక్ రవి సమావేశం**

**●కడప మహానాడును విజయవంతం చేయాలని చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పిలుపు**



వినుకొండ (చైతన్యరథం): మంత్రి లోకేష్‌కు ఇప్పుడే తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక అధ్యక్ష పదవి ఇస్తే పార్టీ 40ఏళ్లు అధికారంలోనే ఉంటుందని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. పార్టీలో, ప్రభుత్వంలో, ప్రజల్లో తనను తాను నిరూపించుకున్న ఆయనకు ఆ బాధ్యతలు ఇచ్చేందుకు ఇదే సరైన సమయమన్నారాయన. తెలుగుదేశం పార్టీ కోటిమంది క్రియాశీలక సభ్యత్వం గల కార్యకర్తలు, యువత, మేధావులు, విద్యావేత్తలు కూడా అదే ఆకాంక్షిస్తున్నారని తెలిపారు. కడపలో 3రోజులపాటు నిర్వహిస్తున్న మహానాడును విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన ఆయన ఈ సందర్భంగానే లోకేష్‌ను కార్యనిర్వాహక అధ్యక్షుడిగా చూడాలని ఆశపడుతున్నట్లు చెప్పారు. సోమవారం ఈమేరకు పులివెందుల తెలుగుదేశం కార్యాలయంలో పార్టీ పరిశీలకుడు ఆదినారాయణ, బీటెక్ రవితో కలిసి నియోజకవర్గ ముఖ్యనేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన పులివెందులలో ఎక్కడికెళ్లినా మహానాడుపై విశేష స్పందన లభిస్తోందన్నారు. నియోజకవర్గం నుంచి 15 వేలమందికిపైగా తరలివెళ్తున్నారని చెప్పారు. ఈ మహానాడు ద్వారా తెలుగుదేశం పార్టీని రానున్న 4దశాబ్దాలకు మహాశక్తిగా మలిచే ప్రయత్నం జరుగుతోందన్నారు. కడప ప్రాంతంలో సీఎం చంద్రబాబు హయాంలో చేపట్టిన పనులు బ్రహ్మాండంగా ముందుకెళ్లాయన్నారు. రాజశేఖర్‌రెడ్డి హయాంలో మొదలుపెట్టిన పనులు, పూర్తికాని వాటిని కూడా తర్వాత పూర్తి చేయడాన్ని ప్రజలంతా అభినందిస్తున్నారని తెలిపారు గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు రాయలసీమ రైతులు రత్నాలు పండించే గొప్ప ప్రాజెక్టుగా పేర్కొన్నారు, వినుకొండ నియోజకవర్గంలో బొల్లాపల్లి జలాశయం ఏర్పాటుతో ఆ ప్రాంతంలో కొంతమంది నష్టపోయే పరిస్థితి ఉంటుందని, ఐనా బహుళార్ధ ప్రయోజనాల దృష్ట్యా త్యాగాలు చేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. సీఎం చంద్రబాబు విజన్-2047 సాధించడానికి కూడా లోకేష్ లాంటి నవయువ నాయకత్వం అవసరం ఎంతో ఉందన్నారు. నాడు ఐటీ, ఎలక్ట్రానిక్స్, పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా, ప్రస్తుతం ఐటీ, విద్యాశాఖ మంత్రిగా అనేక సంస్కరణలు తీసుకొచ్చి ఆ శాఖలకే వన్నె తీసుకొస్తున్నారని పేర్కొన్నారు. వాట్సాప్ ద్వారానే 200కిపైగా పౌర సేవలు ఆయన కృషి కారణంగానే సాధ్యమైందన్నారు. పార్టీ పరంగా ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా.. కార్యకర్తలకు కొండంత అండగా నిలుస్తున్నారని, అనుకోని ఘటనల్లో బాధితులైన వారి కుటుం బాలు రోడ్డున పడకుండా వారి పిల్లలకు చదువు అందిస్తున్నారన్నారు. ప్రమాదాలకు గురై ఇబ్బందులు పడుతున్న వేలాదిమంది కార్యకర్తలను ఆదుకున్నారని తెలిపారు. పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు 400 రోజుల పాయు యువగళం పాదయాత్ర చేపట్టి అధికారంలోకి రావడా నికి కృషి చేసిన ఆయనకు కార్యనిర్వాహక అధ్యక్ష పదవి ఇవ్వడం, అది కూడా కడప మహా నాడు వేదికగానే చేయడం ఎంతో సముచితంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జీడీసీసీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇకపై గుంటూరులోనే వ్యాగన్లకు మరమ్మతులు

**● మౌలిక వసతుల కల్పనకు రూ.72 కోట్లు మంజూరు చేసిన రైల్వే బోర్డు**

**● ఏడాదిన్నర కాలంలో అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకున్న అధికారులు**



గుంటూరు (చైతన్యరథం): ద.మ. రైల్వేలోనే ప్రత్యేక సదుపాయాలతో అత్యాధునిక వ్యాగన్ల ఓవర్ హాలింగ్ కేంద్రం గుంటూరులో త్వరలో అందుబాటులోకి రానుంది. దీనివల్ల వ్యాగన్లను పూర్తి స్థాయిలో మరమ్మతులు చేసే సౌకర్యం కలగనుంది. ఇందుకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు రైల్వే బోర్డు రూ.72 కోట్లు మంజూరు చేసింది. ఇందుకు సంబంధించి టెండర్లను ఆహ్వానించేందుకు అవసరమైన ప్రక్రియను ప్రారంభించారు. ఈ కేంద్రాన్ని ఏడాదిన్నర కాలంలో అందుబాటులోకి తేవాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.

సరకు రవాణా చేసే వ్యాగన్లను నిత్యం తప్పకుండా పర్యవేక్షిస్తుండాలి. గూడ్స్ రైలుకు వ్యాగన్లు ఏర్పాటు చేసే ముందు ఏ జాగ్రత్తలు తీసుకోవాలో నిర్దిష్టమైన ప్రమాణాలు ఉన్నాయి. భద్రతను దృష్టిలో ఉంచుకుని ఆ ప్రమాణాలు పూర్తిస్థాయిలో పాటించేలా అధికారుల పర్యవేక్షణ ఉంటుంది. ఇందులో భాగంగా 18 నెలలకు ఒకసారి వ్యాగన్లను పూర్తిస్థాయిలో తనిఖీ చేసి అవసరమైన మరమ్మతులు చేయాల్సి ఉంటుంది. ఈ సౌకర్యం ఇప్పటివరకు గుంటూరులో లేనందున విజయవాడకు పంపాల్సి వస్తోంది. వారికి ఖాళీ ఉన్నప్పుడే గుంటూరు నుంచి వచ్చిన వాటికి మరమ్మతులు చేసి పంపేవాళ్లు. దీనివల్ల డివిజన్‌లో డిమాండ్‌కు అనుగుణంగా వ్యాగన్ల సర్దుబాటు చాలా కష్టంగా ఉంది. 2003లో డివిజన్ ఏర్పాటు చేసినప్పటికీ ఈ సదుపాయం లేకపోవడం వల్ల ఎదురవుతున్న ఇబ్బందులను రైల్వేబోర్డుకు అధికారులు తెలియజేయడంతో గుంటూరులోనే మరమ్మతుల కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు నిధులు మంజూరు చేశారు. దీనివల్ల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.

**అన్నింటినీ పరిశీలించి :** ప్రతి 18 నెలలకు ఒకసారి వ్యాగన్లను ఓవర్ హాలింగ్ చేయాల్సి ఉంది. వ్యాగన్లను, చక్రాలను పూర్తిగా విడగొట్టి నిర్వహణ పనులు చేస్తారు. చక్రాలతోపాటు బ్రేక్‌ల వ్యవస్థ, స్ప్రింగ్‌లు సరిగా ఉన్నాయో లేదో క్షుణ్ణంగా పరిశీలించి తదనుగుణంగా అవసరమైతే మార్పులు, చేర్పులు చేస్తారు. వీటన్నింటినీ పరిశీలించి సరిచేయించేలా అధికారులకు బాధ్యతలు అప్పగిస్తారు. ఆ వ్యాగన్ సక్రమంగా ఉందని సంబంధిత అధికారి ధ్రువీకరణ పత్రం ఇచ్చిన తర్వాతనే పట్టాలెక్కిస్తారు.

**వీటిని ఏర్పాటు చేస్తారు :** ఇందుకోసం ప్రత్యేకంగా షెడ్డును నిర్మించనున్నారు. వ్యాగన్లను పైకి లేపేందుకు అవసరమైన భారీ క్రేన్‌లను ఏర్పాటు చేస్తారు. వాటి కింద ఉన్న వివిధ అమరికలు సక్రమంగా ఉన్నాయో లేవో నిపుణులు పరిశీలించాల్సి ఉంటుంది. షెడ్డు లోపల ప్రత్యేకంగా ట్రాక్‌ను కూడా నిర్మిస్తారు. దీనిపై వ్యాగన్లను ఉంచి సాంకేతిక లోపాల్ని గుర్తించి, సరిదిద్దే అవకాశం కలుగుతుంది.

# కడప మహానాడుకి 10 లక్షల విరాళం అందించిన దేగల ప్రభాకర్

కడప (చైతన్యరథం): కడపలో నేటి నుంచి మూడు రోజుల పాటు జరగనున్న తెలుగుదేశం పార్టీ పసుపు పండుగ మహానాడు 2025కి ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, దేగల ప్రభాకర్ రూ.10 లక్షల విరాలాన్ని చెక్కు రూపంలో టీడీపీ కేంద్ర కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ దేగల ప్రభాకర్ మాట్లాడుతూ... టీడీపీ ఆవిర్భావం తర్వాత కడపలో మహానాడు నిర్వహించడం ఇదే మొదటిసారని, కడప గడ్డపై మొదటిసారిగా జరుగుతున్న టీడీపీ మహానాడును చరిత్రలో నిలిచిపోయేలా జరుగుతుందన్నారు. కడప జిల్లాలో నిర్వహించనున్న మహానాడు కార్యక్రమాన్ని విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రతీ కార్యకర్తకు ఇది గర్వకారణమైన మహానాడు కావాలన్నారు. రాష్ట్ర నలుమూలల నుండి కడప వచ్చే వారికి వసతి, భోజన ఏర్పాటులో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి చక్కని వేదిక ప్రజా దర్బార్



గుంటూరు (చైతన్యరథం): స్థానిక కలెక్టరేట్లోని శంకరన్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వస్తున్న అర్జీలను నేరుగా అందుకుని, వారి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యలను బట్టి సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి ఆయా సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ప్రజలను అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి ముఖ్యమంత్రి చాలా మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని అన్నారు. మా కార్యాలయానికి కూడా ఎందరో సమస్యలు ఉన్నాయని వస్తూ ఉంటారు. ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి ఇది ఒక మంచి వేదిక. వచ్చిన అర్జీదారుల సమస్యలను ఉద్యోగులే పరిష్కరించాలి. వచ్చిన అర్జీదారుల సమస్యల పరిష్కారం మీ చేతుల్లోనే ఉంది. ప్రభుత్వానికి జరిగే మంచి అయినా, చెడు అయినా మీ చేతుల్లోనే ఉంది. గడిచిన ఐదేళ్లలో ఆ నాయకులు మీతో బలవంతంగా ఎలా పని చేయించారో మాకు తెలుసు. కానీ మా ప్రభుత్వం మీకు పూర్తి స్వేచ్ఛ ను ఇచ్చింది. ఆ స్వేచ్ఛను ఉపయోగించుకుని, ప్రజలకు సహకరించండి. ఇక్కడ ఏం జరుగుతుందో నాకు తెలుసు. మీ దగ్గరకు వస్తున్న సమస్యలను ఎలా హ్యాండిల్ చేస్తున్నారో కూడా ఐడియా ఉంది. మేము మిమ్మల్ని అడిగేది ఒకటే డిపార్ట్మెంట్ వారీగా ఆయా అధికారులు సమస్యలను పూర్తిగా పరిష్కరించగలిగిన నాడే ఈ కార్యక్రమానికి విలువ ఉంటుంది. ప్రజలకు కూడా ప్రభుత్వమేధా ప్రభుత్వ అధికారుల మీద నమ్మకం పెరుగుతుంది. "ఈ పరిష్కార వేదిక కార్యక్రమానికి ఎక్కువగా భూ వివాద సమస్యలు, స్థానిక సమస్యలు, ట్రాఫిక్ ఇతర ఇతర సమస్యలపై ప్రజలు ఎక్కువగా గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేస్తున్నారు. వచ్చిన అర్జీలపై 100% పరిష్కరిస్తామని కాదు గాని, సాధ్యమైన అంత వీలుగా, త్వరగా సమస్యలను పరిష్కరించే బాధ్యత మేము తీసుకుంటాం." అని పెమ్మసాని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ కలెక్టర్ భార్గవ్ తేజ, డీ ఆర్ వో ఎన్ ఎస్ కే ఖాజావలి, ఆర్డీవో శ్రీనివాసరావు శ్రీనివాసరావు, జడ్పీ సీఈవో జ్యోతి బస్సు తదితరులు పాల్గొన్నారు.

# పేదల గుండెల్లో రంగ స్థానం శాశ్వతం

**● వంగవీటి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**



గుడివాడ (చైతన్యరథం): పేద ప్రజల గుండెల్లో వంగవీటి మోహనరంగా స్థానం శాశ్వతమని మాజీ ఎమ్మెల్యే, రంగా తనయుడు వంగవీటి రాధాకృష్ణ పేర్కొన్నారు. గత ఆదివారం రాత్రి మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన రంగా, ఇతర కాపు ప్రముఖుల విగ్రహావిష్కరణల సందర్భంగా గుడ్లవల్లేరులో నిర్వహించిన సభా వేదికపై ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కులమతాలు, ప్రాంతాలకు అతీతంగా రంగాను అందరూ అభిమానించారన్నారు. తొలుత మండలంలోని చిత్రంలో ఏర్పాటు చేసిన రంగా విగ్రహాన్ని ఆయన, తదుపరి కౌతవరంలో ఏర్పాటు చేసిన రంగా విగ్రహాన్ని రాధా, కైకాల సత్యనారాయణ విగ్రహాన్ని ఆయన కుమార్లు లక్ష్మీనారాయణరావు, రామారావు, నాగేశ్వరరావు, గుడ్లవల్లేరులో ఏర్పాటు చేసిన రంగా విగ్రహాన్ని రాధా, శ్రీకృష్ణదేవరాయలు విగ్రహాన్ని ఎమ్మెల్యే రాము, ఎస్వీఆర్ విగ్రహాన్ని భీమిలి జనసేన ఇన్చార్జి పంచకర్ల సందీప్, ప్రాంగణాన్ని ఏఎంసీ మాజీ చైర్మన్ వల్లభనేని వెంకట్రావ్ల ఆవిష్కరించారు. పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు, మాజీమంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, గుడివాడ అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ పిన్నమనేని బాడ్జి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి శాయన పుష్పావతి, జనసేన గుడివాడ, మచిలీపట్నం ఇన్చార్జులు బూరగడ్డ శ్రీకాంత్, బండ్రెడ్డి రామకృష్ణ, చలమలశెట్టి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# పాపాల భైరవుడు కాకాణి

**కేరళలో మసాజ్ చేయించుకుంటూ దొరికిపోయాడు, మాజీమంత్రి సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి ఎద్దేవా**



నెల్లూరు, (చైతన్యరథం): మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిపై పోలీసులు అక్రమ కేసు బనాయించారంటూ వైసీపీ నేతలు తెగ బాధపడిపోతున్నారని, కాకాణికి సంబంధం లేకుండా వరదాపురం రుస్తుం నుంచి 60 వేల టన్నుల క్వార్ట్జ్ తరలిపోయిందా అని మాజీ మంత్రి సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విరుచుకుపడ్డారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మొగళ్లూరు, దేగపూడిలో అక్రమ మైనింగ్, తోడేరులో డంపింగ్ గోవర్ధన్ రెడ్డికి తెలియకుండానే జరిగాయా, మంత్రిగా వ్యవహరించిన కాకాణి ప్రమేయం లేకుండా ఆయన సొంత మండలం పొదలకూరులో ఇల్లీగల్ మైనింగ్, డంపింగ్ జరిగాయా అని నిలదీశారు. జీపీఎస్ లొకేషన్ ఆధారంగా పక్కా ఆధారాలతో అక్రమ మైనింగ్ గుట్టు రట్టు చేశామన్నారు. భారీ యంత్రాలు, పేలుడు పదార్థాలు, డంపర్లను మీడియాకు చూపించామన్నారు. కలెక్టర్, ఎస్పీ నుంచి సీఎస్, డీజీపీ వరకు, చివరకు ప్రధాన మంత్రికి కూడా ఆధారాలతో సహా ఫిర్యాదులు పంపామన్నారు. ప్రధానమంత్రి కార్యాలయం స్పందించిన తర్వాత వరదాపురంలో మైనింగ్ ఆగిందని గుర్తు చేశారు. ఇవన్నీ అబద్ధమని వైసీపీ నాయకులు చెబుతారా అని ప్రశ్నించారు. ప్రత్యక్ష సాక్ష్యాలు, పక్కా ఆధారాలతో నమోదు చేసిన కేసులో కాకాణి ముద్దాయిగా ఉన్నాడన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో గోవర్ధన్ రెడ్డి సాగించిన అరాచకాల్లో ఈ అక్రమ మైనింగ్ దందా ఒక భాగం మాత్రమేనన్నారు. తప్పుడు పనులు చేసి జైలుకు పోతున్న కాకాణి గోవర్ధన్ రెడ్డిపై వైసీపీ నేతలు సానుభూతి చూపడం దురదృష్టకరమన్నారు. నోటికొచ్చినట్టు మాట్లాడాడన్నారు. తల్లిదండ్రులను, కుటుంబసభ్యులను ఘోరమైన భాషతో దూషించాడన్నారు. నేను మత్తు పదార్థాలు తీసుకుంటాననిక్లబ్బుల్లో కూర్చుంటానని, వళ్లు కొవ్వెక్కిపోయి నా గురించి చాలా దారుణంగా మాట్లాడాడన్నారు. ఒకటికి రెండు సార్లు బేరియాట్రిక్ సర్జరీలు చేయించుకుని వంటికి పట్టిన కొవ్వు తీయించుకున్న కాకాణికి పూర్తిగా కరగలేదన్నారు. ఇప్పుడు ఆ కేరళలో కొవ్వు తగ్గించుకునే ప్రయత్నం చేసి పోలీసులకు దొరికిపోయాడన్నారు. దేవాలయాలు లాంటి న్యాయస్థానాలున్నాయి.. ఎవరు తప్పు చేసినా శిక్షిస్తాయన్నారు.

## పసుపు పండుగను

# విజయవంతం చేద్దాం తరలిరండి

**ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పిలుపు**

నెల్లూరురూరల్, (చైతన్యరథం): కడప మహానాడుకు తరలిరావాలని నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలకు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పిలుపునిచ్చారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో కడప మహానాడుకు జన సమీకరణ, రవాణా సౌకర్యాలపై నెల్లూరు రూరల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ 29వ తేదీ కడపలో జరిగే మహానాడు భారీ బహిరంగ సభకు నెల్లూరు రూరల్ నుంచి భారీగా జనసమీకరణ చేయాలన్నారు. డివిజన్లు, గ్రామాలవారీగా పలువురు నేతలకు బాధ్యతలు అప్పగించారు. మహానాడులో పాల్గొనే వారికి ఎక్కడా ఏ ఇబ్బందులు తలెత్తకుండా పక్కాగా ఏర్పాట్లు చేశామన్నారు.



# టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మంత్రి లోకేష్‌ను నియమించాలి

**- అధిష్టానాన్ని కోరిన రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్**



తిరుపతి, (చైతన్యరథం): మంత్రి, టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌కు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించాలని రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ కోరారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్టీఆర్ పుట్టిన రోజును పురస్కరించుకుని జరిగే టీడీపీ మహానాడు 27, 28,29 న భారీ బహిరంగ సభకు భారీగా తరలిరావాలని తిరుపతి టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ పిలుపు నిచ్చారు. నందమూరి తారకరామారావు జన్మదిన పురస్కరించుకొని 27 28 29 తేదీలలో తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమం ఆనవాయితీగా జరుగుతోంది తిరుపతి నుంచి అధిక సంఖ్యలో టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నాలని కోరారు, నగరపాలక డిప్యూటీ మేయర్ ఆర్‌సి మునికృష్ణ మాట్లాడుతూ తిరుపతి నుంచి భారీ ఎత్తున కూడా కడప మహానాడుకు తరలి వెళ్తున్నామని, అదేవిధంగా జిల్లా మహానాడు, తిరుపతి మహానాడు విజయవంతంగా జరిగాయని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్లో ప్రజల మెచ్చే పరిపాలన కొనసాగుతూ ఉందని రానున్న రోజుల్లో మహానాడు తీర్మానాల ద్వారా ఇంకా అభివృద్ధి పథంలో ఆంధ్రప్రదేశ్ నిలుస్తుందని అన్నారు. ఈ మహానాడు కార్యక్రమంలో తిరుపతి నుంచి కూడా కొన్ని ప్రతిపాదనలు చేస్తున్నట్లు తెలిపారు, అన్నిటినీ అందరూ ఆమోదించి ఆదర్శవంతమైన పాలనను ప్రజలకు అందించాలని ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయాలు తీసుకుంటారని ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు కార్యకర్తలు పలువురు మంత్రులు కూడా హాజరు కానున్నారని ఆయన తెలిపారు, ముఖ్యంగా 29వ తేదీన జరగబోయే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు, ఈతమాకుల హేమంత కుమార్ కట్టా జయరామ్ యాదవ్, రామారావు, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతి గౌరవాన్ని పెంచండి

**ఉత్తమ విద్యార్థులకు టీడీపీ నేత గంజాం రాఘవేంద్ర పిలుపు**

నెల్లూరు, (చైతన్యరథం): రోటరీ క్లబ్‌లో సోమవారం పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన రజక విద్యార్థుల అభినందసభలో రాష్ట్ర రజక నాయకుడు, టీడీపి బీసీ సెల్ అధికార ప్రతినిధి గంజాం రాఘవేంద్ర ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రజక విద్యార్థులను అభినందించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భం గా రాఘవేంద్ర మాట్లాడుతూ మాట్లాడుతూ రజక బిడ్డలు ఉన్నత చదువులుచదవాలని విద్యావంతులుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. చదువు లేకపోతే సమాజంలో విలువ లేదని, చదువు సమాజం లో గౌరవం ఇస్తుందని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి మంచి ఉద్యోగాలు చేయాలన్నారు.



# కాకాణిని పూర్తిగా విచారించాలి

**- వాళ్ల నాయకుడు జగన్ సంగతీ తేల్చాలి**

తిరుపతి, (చైతన్యరథం): స్థానిక తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో సోమవారం తిరుపతి టీడీపీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. మాజీ మంత్రి వైసీపీ నాయకుడు కాకాని గోవర్ధన్ రెడ్డిని పూర్తి విచారణ తరువాత ఆయనతోపాటు వాళ్ళ అధినాయకుడు జగన్మోహన రెడ్డి ఇంకా అనేకమంది అక్రమ తవ్వకాలు అక్రమ మద్యం అక్రమ ప్రభుత్వ నిధుల దోపిడీ వివరాలన్నీ వెలుగు చూస్తాయని పేర్కొన్నారు. అక్రమంగా ఖనిజ దోపిడీ చేయడమే కాకుండా ఆనాడు అక్రమ తవ్వకాలపై స్పందించి ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్న తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిపైన అక్రమ కేసులు బనాయించి ఆమరణ నిరాహార దీక్షను భగ్నం చేసిన చరిత్ర కాకానిదని వివరించారు.




# కడప మహానాడుకు తరలిరండి

**ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, అబ్దుల్ అజీజ్ పిలుపు**



నెల్లూరు, (చైతన్యరథం): నగరంలో సోమవారం ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ ఈ నెల 27, 28, 29 న జరిగే రాష్ట్ర మహానాడు కి నెల్లూరు పార్లమెంటు ప్రజలకు స్వాగతం సుస్వాగతం తెలిపారు. మహానాడు కేవలం టీడీపీ నాయకులకు కార్యకర్తలకు మాత్రమే కాదని యావత్ రాష్ట్ర ప్రజానీకానికి సంబంధించిన ముఖ్యమైన రోజని తెలిపారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం పలు ముఖ్యమైన నిర్ణయాలు మహానాడులో తీసుకుంటారని పేర్కొన్నారు. 27, 28 తేదీల్లో పార్టీ ప్రతినిధుల సమావేశం, పలు తీర్మానాలు ప్రవేశపెడతారని తెలిపారు. నెల్లూరు పార్లమెంట్ నుంచి 1935 మంది ప్రతినిధులు మొదటి రెండు రోజుల మహానాడు కార్యక్రమంలో పాల్గొంటారని అన్నారు. 29 వ తేదీ నాడు జరిగే బహిరంగ సభలో నెల్లూరు పార్లమెంట్ నుంచి 45 వేల మంది పాల్గొంటారని తెలిపారు. టిడిపి నాయకుల కోసం కార్యకర్తల కోసం ప్రజల కోసం రవాణా తో పాటు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసి ఉన్నారని అన్నారు.

# ఊపందుకున్న అభివృద్ధి పనులు

**టీడీపీ నేతలు ధర్మవరం సుబ్బారావు, డాక్టర్ గణేశ్ వెల్లడి**



నెల్లూరు, (చైతన్యరథం): స్థానిక రాజేంద్రనగర్‌లో టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు, డివిజన్ ఇంచార్జ్ డాక్టర్ గణేష్‌కుమార్ ఆధ్వర్యంలో నూతన బోరుపంపు స్థానిక మహిళలు ప్రారంభించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ 47వ వార్డులో పనులు ఊపందుకున్నాయన్నారు. చిన్న బజార్ స్టేట్ బ్యాంక్ సందులోముమ్మరంగా రోడ్డు పనులు జరుగుతున్నాయన్నారు. సుజల వాటర్ ప్లాంట్ల కోసం పలు ప్రాంతాలలో పాయింట్స్ గుర్తించామని త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పారు. డీసిల్టింగ్ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా 40 శాతం పూడికతీత పనులు పూర్తయ్యాయన్నారు. రంగుల హంగులతో లక్ష్మణ గుప్తా పార్కు పనులు కూడా దాదాపు పూర్తి త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. రాజేంద్రనగర్ డౌన్ ఏరియాలో మహిళల చేత డివిజన్‌లోనే మొట్టమొదట బోరుపంపు ప్రారంభించామన్నారు. చిన్న బజార్ స్టేట్ బ్యాంక్‌రోడ్డులో జేసీబీ, ట్రాక్టర్లతో మట్టి నీ తొలగించి లెవెలింగ్ చేశామన్నారు. నాణ్యతతో కూడిన రోడ్డును త్వరలోనే ప్రారంభించడానికి ముఖ్య అతిథులుగా మంత్రి పొంగూరు నారాయణ, కుమార్తె డాక్టర్ సింధూర పాల్గొంటారన్నారు. ఎన్నో ఏళ్లుగా, గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఆధ్వాన స్థితికి చేరుకొని ఉన్న చిన్న బజార్ స్టేట్ బ్యాంక్ రోడ్డుకు విముక్తి కలిగిందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రివర్యులు పొంగూరు నారాయణ, ధర్మవరం సుబ్బారావుకు ధన్యవాదాలు తెలిపారు. కడపలో జరిగే మహానాడుకు పెద్దఎత్తున తరలిరావాలని ప్రతి ఒక్కరూ తరలిరావాలని నగర ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్ డాక్టర్ గణేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి కల్వకుంట్ల భాస్కర్ , సునీల్ సింగ్ , సిద్ధ కళాచారి , కల్వకుంట సుదా, లోకేష్, కంచి కృష్ణ , మహిళ లీడర్ సారిక, మురళి రెడ్డి, మునికుమార్, హరీష్ కుమార్, వీరమల్లు చంద్ర, మునిశేఖర్, కంచి రాధాకృష్ణ, శ్రీమంతుల సుబ్బారావు, ఆవుల గోపి, గుత్తి శ్రీనివాసులు , కోవూరు నరేష్ , శశికళ, సువర్ణ , సులోచనమ్మ , సుహాసిని, కరమల ప్రభు, వెంకట శేషయ్య, స్థానికులు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

జోన్-5 (నంద్యాల, కర్నూలు, హిందూపురం, అనంతపురం, కడప) చైతన్యరథం

# జగన్‌రెడ్డి ఇలాకాలో పసుపుసైన్యం బలం చూపిద్దాం

## పార్టీ శ్రేణులకు అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపు

అనంతపురము, (చైతన్యరథం): ప్రతిపక్ష హోదా లేకపోయినా ప్రతిపక్ష నాయకుడిగా చెప్పుకునే పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డి ఇలాకాలో జరిగే మహానాడు ద్వారా పసుపు సైన్యం బలమెంతో చూపించాలని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. మూడు రోజుల పాటు జరిగే మహానాడుకి సంబంధించి ఆయన అర్బన్ నియోజకవర్గ నాయకులతో సోమవారం వరుస సమావేశాలు నిర్వహించారు. ఉదయం అర్బన్ టీడీపీ కార్యాలయంలో సమావేశం నిర్వహించగా మధ్యాహ్నం నియోజకవర్గ ముఖ్య నాయకులతో ఆర్.అండ్.బి అతిథి గృహంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహానాడు సమన్వయకర్త ఆకాశాపు స్వామి, జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, నియోజకవర్గ పరిశీలకుడు లక్ష్మీనారాయణ, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ అర్బన్ నియోజకవర్గం మహానాడుకు కేవలం 14గంటల ముందు పిలుపునిస్తే ఆరేడువేల మంది హాజరై దిగ్విజయం చేశారన్నారు. ఇప్పుడు అదే స్ఫూర్తితో జగన్‌రెడ్డి ఇలాకాలో జరిగే మహానాడును కూడా విజయవంతం చేద్దామన్నారు. గతంలో విశాఖపట్నంలో మహానాడు జరగడం వలన చాలా మంది వెళ్ళలేకపోయారని ఈసారి మనకు దగ్గర్లో ఉన్న కడపలో మహానాడు జరుగుతున్నందున నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున తరలి రావాలన్నారు. ఇందుకోసం 120 బస్సులు, వంద వరకు కార్లు, ఇతర వాహనాలు ఏర్పాటు చేశామన్నారు. 8వేల మంది వరకు వచ్చేలా



ప్రణాళికలు చేసినట్టు చెప్పారు. మహానాడుకు హాజరయ్యే కార్యకర్తలు, నాయకులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు గదులు, భోజన సౌకర్యం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈనెల 27, 28తేదీల్లో ముఖ్యనాయకుల సమావేశాలు మాత్రమే ఉంటాయన్నారు. డివిజన్‌లో కీలక నాయకులు, పార్టీ పదవుల్లో ఉండే నాయకులు మాత్రమే హాజరు కావాలన్నారు. ఈ నెల 29న మాత్రం ప్రతి కార్యకర్త ఈ కార్యక్రమానికి రావాలన్నారు. మహానాడుకు వెళ్లే ప్రతి కార్యకర్త మెడలో టీడీపీ సభ్యత్వ కార్డు ఉండాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. పార్టీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని దగ్గుపాటి అన్నారు. మహానాడు నియోజకవర్గ సమన్వయకర్త ఆకాశపు స్వామి, నియోజకవర్గ పరిశీలకు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అర్బన్ నియోజకవర్గంలోని 50డివిజన్లు, నాలుగు పంచాయతీల నుంచి కార్యకర్తలు మహానాడులో భాగస్వామ్యం కావాలన్నారు. పార్టీ ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలిస్తోందని ఇక్కడ ఎవరు బాగా పని చేస్తారో భవిష్యత్ వారికి గుర్తింపు ఉంటుందని వారు స్పష్టం చేశారు.

# జెండా మోసిన కార్యకర్తల రుణం తీర్చుకుంటాం

**మంత్రి డాక్టర్ నారాయణ కుమార్తె షరణి, - ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని క్రమక్రమంగా నెరవేరుస్తున్నాం, కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉంటాం, నెల్లూరు పదో డివిజన్లో కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం**

నెల్లూరు, (చైతన్యరథం): జెండా మోసిన కార్యకర్తల రుణం తీర్చుకోవడం తమ బాధ్యత అని, ఇందుకోసం కార్యకర్తల సంక్షేమంతో పాటు నెల్లూరు నగర అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ వ్యూహాత్మకంగా ముందుకెళ్తున్నారని మంత్రి కుమార్తె షరణి తెలియజేశారు. నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని పదవ డివిజన్లో తెలుగు యువత జిల్లా అధ్యక్షులు తిరుమల నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో షరణి పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన ఆమెకు టీడీపీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. కార్యకర్తలతో ఎంతో ఆత్మీయంగా మాట్లాడిన ఆమె వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పొంగూరు షరణి మాట్లాడుతూ జరిగిన ఎన్నికల్లో మంత్రి నారాయణ కోసం జెండా పట్టి ఎవరైతే నిరంతరం కష్టపడ్డారో వారి రుణం తీసుకునేందుకు తాము ఎప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు. ఎన్నికల సమయంలో ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు పలు సమస్యలను తన దృష్టికి తీసుకు వచ్చారని వాటన్నిటిని పరిష్కరించేందుకు అంచెలంచలుగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యకర్తల కృషి ఫలితమే మంత్రి నారాయణకు 10వ డివిజన్లో అత్యధిక మెజార్టీ తీసుకొచ్చేలా చేసిందన్నారు. అలాంటి



కార్యకర్తల రుణం తీర్చుకునేందుకు నారాయణ కుటుంబం ఎప్పుడూ ముందుంటుందన్నారు. ఇందుకు విశేషంగా కృషి చేస్తున్న తిరుమల నాయుడికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఏ సమస్య వచ్చిన తమను కార్యకర్తలు సంప్రదించవచ్చని ఆమె భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు తిరుమల నాయుడుతో పాటు డివిజన్ అధ్యక్షులు వెంకటరావు,బూత్ కన్వీనర్ గురు ప్రసాద్ మల్లి కార్జున శ్రీనివాస్ యాదవ్. హరి, బాబు, రమేష్, రవి టీడీపీ ముఖ్య నేతలు నాయకులు పాల్గొన్నారు.





కడపలో మంగళవారం జరిగే మహానాడు వేదిక వద్ద ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానీ, ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్సన్ బాబు తదితరులు

# జగన్ చౌకబారు రాజకీయాలు

## మద్యం కుంభకోణం నుండి దృష్టి మరల్చడానికే మార్కాపురం పర్యటన : ఎమ్మెల్యే నారాయణరెడ్డి

మార్కాపురం, (చైతన్యరథం): మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి పొదిలి పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం వేలం ప్రక్రియ ముగిసేంతవరకు పొదిలి బోర్డులోనే ఉండి బయ్యర్లతో కలిసి పొగాకు కొనుగోలు ప్రక్రియను స్వయంగా పర్యవేక్షించారు. దాదాపు ఐదు గంటల పాటు పొదిలి బోర్డు లోనే ఉండి స్వయంగా రైతులకు లాభం చేకూర్చే విధంగా దాదాపు ప్రతి బేలు కొనుగోలు అయ్యేటట్లు చేశారు. ఈ సందర్భంగా రైతులు తమ సంతోషాన్ని తెలియజేశారు. అనంతరం ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూ ఈ సీజన్‌కు 11 మిలియన్ల పొగాకు ఉత్పత్తికి పొగాకు పర్మిషన్ ఇస్తే రైతులు దాదాపు 18 మిలియన్ల పొగాకును పండించారని అన్నారు. బయర్లు ఈ సీజన్‌లో లో గ్రేడ్ పొగాకును కొనడానికి కొంత ఆసక్తి చూపించలేదని ఈనెల 20వ తేదీన 14 బెళ్ళు, 21వ తారీఖున 15 బెళ్ళు, 22వ తారీఖున 17 బేళ్లు మాత్రమే కొనుగోలు చేశారని తరువాత తాను వచ్చి కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి ఒప్పించి మెప్పించి 24వ తేదీన 72 బేళు ,, ఈరోజు 133 బెళ్ళ లోగ్రేడ్ పొగాకును కొనుగోలు చేశారని అదే రకంగా అన్ని కంపెనీలు ఈనెల 20వ తేదీన 72 0 బేళ్లు, 21 వ తేదీన 840 బేళ్లు, 22 వ తేదీన 684 బేళ్లు, 23 వ తేదీన 1000 బేళ్లు, 24 వ తేదీన 1090 బేళ్లు ఈ రోజున 1100 బేళు ,, అన్ని రకాల పొగాకు కంపెనీ ప్రతినిధులు కొనుగోలు చేశారని ఓ పద్ధతి ప్రకారం కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి వారిని ఒప్పించి మెప్పించి క్రమంగా కొనుగోళ్లను పెంచుతున్నామని అన్నారు. ఏదో ఇక్కడ జరిగిపోతున్నట్టు ఎల్లుండి వైసీపీ నాయకులు పర్యటన చేయబోతున్నారని గత ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణాన్ని డైవర్ట్ చేసేందుకు జగన్ రెడ్డి పొదిలికి వస్తున్నారని డైవర్ట్ పాలిటిక్స్ వైసీపీకి వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. రైతులు దిగులు చెందవలసిన అవసరం లేదని ప్రతి పొగాకు బెళ్ళ ను కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపడతామని ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మద్యం కుంభకోణం, మట్టి మాఫియా, ఇసుక మాఫియా లు రాష్ట్రాన్ని పట్టిపీడించారని ఇప్పుడు ఒక్కొక్కటి బయటికి వస్తున్నాయని అన్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఇన్ని రోజులు ఈ వైసీపీ నాయకులు ఎక్కడికి పోయారని తమ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి విచ్చేసి ప్రతి పొగాకు బేళ్ళు కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, రైతులు రైతు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





కడప మహానాడు ప్రాంగణాన్ని సందర్శించిన కేంద్ర మాజీమంత్రి పనబాక లక్ష్మి తదితరులు

## మహానాడుకు తరలిరండి : మంత్రి సవిత

కడప, (చైతన్యరథం): జమ్మలమడుగు నియోజకవర్గం జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు నాయకులతో మంత్రి సవిత సమావేశమయ్యారు. ఆమె మాట్లాడుతూ కడప మహానాడును విజయవంతం చేయాలని నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు తరలిరావాలని పిలుపునిచ్చారు. జమ్మలమడుగు నియోజకవర్గ ఇంచార్జి భూపేష్, ఎమ్మిగనూరు శాసనసభ్యులు జయ నాగేశ్వర్ రెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ తదితరులు పాల్గొన్నారు..



# ఉగ్రవాదమే పాక్‌కు ఊపిరి

## ప్రధాని మోదీ ధ్వజం - గుజరాత్‌లో రూ.వేల కోట్ల ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం




దాహెూద్: కేవలం భారత్‌పై ద్వేషంతో ఉగ్రవాదమే ఊపిరిగా పాకిస్థాన్ బతుకుతోందని ప్రధాని నరేంద్ర మోదీ విమర్శించారు. అదే సమయంలో భారత్ మాత్రం అభివృద్ధిపై దృష్టి సారించి ముందుకు వెళుతోందన్నారు. సోమవారం గుజరాత్‌లోని దాహెూద్‌లో రూ.24వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగిస్తూ పాకిస్థాన్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ దేశం ఏకైక లక్ష్యం భారత్‌ను ద్వేషించడం. మనకు నష్టం కలిగించే మార్గాల గురించి ఆలోచించడమేనని మండిపడ్డారు. కానీ, భారత్ మాత్రం దేశంలోని పేదరికాన్ని నిర్మూలించి ఆర్థికాభివృద్ధి సాధించే లక్ష్యంతో ముందుకెళుతోందన్నారు.

ఇటీవల భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసించిన ప్రధాని.. మన సోదరీమణుల సిందూరాన్ని తుడిచిపెట్టే దుస్సాహసానికి ఒడిగట్టిన వారికి రోజులు మూడినట్లేననే విషయం స్పష్టంగా తెలిసేలా చేశామన్నారు. దేశ విభజన తర్వాత ఏర్పాటైన పాకిస్థాన్ భారత్ పట్ల ద్వేషంతో బతుకుతోందని.. మనకు హాని చేయాలనుకుంటోందని మండిపడ్డారు. కానీ, భారత్ మాత్రం పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధి సాధించడం, అభివృద్ధి చెందిన దేశంగా ఎదగడమే లక్ష్యంగా నిర్దేశించుకొని ముందుకెళ్తాందని చెప్పారు.

2014లో ఇదేరోజు తొలిసారి పీఎంగా బాధ్యతలు చేపట్టానని నరేంద్రమోదీ గుర్తుచేసుకున్నారు. తొలుత గుజరాత్ ప్రజలు తనను ఆశీర్వదించారని, తర్వాత కోట్లాది మంది భారతీయులు ఆశీస్సులు అందించారని వ్యాఖ్యానించారు.

ఈ పర్యటనలో దాహెూద్‌లో వేల కోట్ల రూపాయల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రారంభించారు. వెరావల్-అహ్మదాబాద్ మధ్య వందే భారత్ ఎక్స్‌ప్రెస్, వల్సాద్-దాహెూద్‌ల మధ్య ఎక్స్‌ప్రెస్ రైలుకు జెండా ఊపారు. ఎలక్ట్రిక్ లోకోమోటివ్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు సంవత్సరాల క్రితం ఈ ప్లాంట్‌కు శంకుస్థాపన చేశాను. దీనిపై ఎన్నో విమర్శలు వినిపించాయి. ఎన్నికల సమయం కాబట్టి ప్లాంటుకు పునాది వేశారు కానీ ఏ నిర్మాణాలు చేపట్టరని విమర్శించారు. కానీ ఈ రోజు ఇక్కడ ఎలక్ట్రిక్ లోకోమోటివ్ తయారైంది. అది మనకు కనిపిస్తోందని మోదీ అన్నారు. దేశాన్ని వికసిత్ భారత్ దిశగా మార్చేందుకు 140 కోట్ల మంది ప్రజలు ఐక్యంగా పనిచేస్తున్నారు. ఈ 11 ఏళ్లలో ఎన్నో నిర్ణయాలు తీసుకున్నాం. దశాబ్దాల నాటి సంకెళ్లను బద్దలు కొట్టి, దేశాన్ని తయారీ కేంద్రంగా మార్చుతున్నాం. కార్లు, ఫోన్లు, బొమ్మలు, ఆయుధాలు ఎగుమతి చేస్తున్నాం. దేశంలో దీపావళి, గణపతి సహా పండగ ఏదైనా సరే భారతదేశంలో తయారైన ఉత్పత్తులనే ఉపయోగించాలని ప్రజలకు పిలుపు ఇచ్చారు. గుజరాత్ లోని దాహెూద్‌లో లోకోమోటివ్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. భారతదేశ ప్రజలు ఆదాయం సంపాదించి ముందుకు సాగాలంటే, ప్రతి భారతీయుడూ ఇక్కడి వస్తువులే వినియోగిస్తామని ప్రతిజ్ఞ చేయాలన్నారు. మన దేశంలో తయారైన ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందుతున్న వేళ, మనం దేశీయ ఉత్పత్తులను ఎందుకు ఉపయోగించకూడదని ప్రశ్నించారు. భారతదేశ చరిత్రలో తొలిసారిగా గిరిజన గ్రామాల అభివృద్ధికి సాధికారత కల్పించడానికి అనేక కొత్త పథకాలను ప్రారంభించామని ప్రధాని మోదీ గుర్తు చేశారు. గిరిజన నేత బిర్సా ముండా గౌరవార్థం గిరిజన గ్రామ ఉదయ్ అభియాన్‌ను ప్రారంభించినట్లు తెలిపారు.

అనంతరం రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ.. 2022లో ఆధునిక ఎలక్ట్రిక్ ఇంజిన్లను తయారు చేయాలని నిర్ణయం తీసుకున్నారన్నారు. 2023లో ఆ దిశగా పని మొదలైంది. ఇప్పుడు ఆ ఫ్యాక్టరీ సిద్ధమైందని వెల్లడించారు.

వేదికవద్దకు చేరుకోవడానికి ముందు మోదీ ర్యాలీలో పాల్గొన్నారు. ప్రజలకు అభివాదం చేశారు. ఆ ర్యాలీలో కర్నల్ సోఫియా ఖరేష్ కుటుంబం కూడా పాల్గొంది. ఆపరేషన్ సిందూర్ వివరాలను మీడియాకు వివరించడంతో సోఫియా పేరు వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే.

### రైల్వే రంగానికి కొత్త శక్తి

దాహెూద్ లో ప్రారంభించిన ప్లాంట్‌లో 9,000 హార్స్‌పవర్ విద్యుత్ లోకోమోటివ్స్ తయారు చేయబడతాయి. ఇవి 4,500 టన్నుల బరువును 120 కిలోమీటర్ల వేగంతో తీసుకెళ్లగల సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. ఈ ప్లాంట్‌లో తయారైన లోకోమోటివ్స్ భారతదేశంలోనే అత్యంత శక్తివంతమైనవి కానున్నాయి. అలాగే, ఈ లోకోమోటివ్స్‌ను విదేశాలకు ఎగుమతి చేసే లక్ష్యంతో తయారు చేయనున్నారు. తద్వారా ఇది మేక్ ఫర్ వరల్డ్ కార్యక్రమానికి తోడ్పాటునివ్వనుంది. ఈ లోకోమోటివ్స్ రెజెనరేటివ్ బ్రేకింగ్ టెక్నాలజీతో రూపొందించబడ్డాయి. ఇవి శక్తి వినియోగాన్ని తగ్గించి పర్యావరణానికి అనుకూలంగా ఉంటాయి. అలాగే, డిజిటల్ ట్రాకింగ్ సిస్టమ్ (కవచ్) వంటి ఆధునిక సాంకేతికతలు ఈ లోకోమోటివ్స్‌లో అమర్చారు. ఇవి రైల్వే భద్రతను మరింత పెంచుతాయి. ఈ ప్లాంట్ ప్రారంభంతో దాహెూద్ ప్రాంతంలో దాదాపు 10,000 కొత్త ఉద్యోగాలు వస్తాయి. అందులో 3,500 ప్రత్యక్ష, 7,000 పరోక్ష ఉద్యోగాలు ఉంటాయి. ఈ ప్లాంట్ స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంతోపాటు యువతకు ఉద్యోగ అవకాశాలను అందిస్తుంది.

# ముంబయిని ముంచెత్తిన వర్షాలు

- కుండపోతతో దేశ ఆర్థిక రాజధాని అతలాకుతలం
- దేశవ్యాప్తంగా జోరుగా వర్షాలు




ముంబయి: దేశ వ్యాప్తంగా జోరుగా వర్షాలు కురుస్తున్నాయి. 16ఏళ్ల తర్వాత ముందే దేశంలోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు బలంగా ఉండటంతో దాదాపు దేశమంతా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈదురుగాలులతో కూడిన వర్షాల కారణంగా అనేక రాష్ట్రాల్లో బీభత్సకర పరిస్థితులు ఏర్పడ్డాయి. కేరళ వర్షాలకు తడిసిముద్దైంది. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కేరళలోని 11 జిల్లాలకు ఐఎండీ రెడ్ అలర్ట్ జారీ చేసింది. అటు, తమిళనాడు, కర్నాటక, ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. తమిళనాడు ఊటీలో చెట్టుపడి బాలుడి మృతి చెందగా, కర్ణాటకలో బెళగావి జిల్లాలో గోడకూలి నిద్రలోనే మూడేళ్ల బాలిక ప్రాణాలొదిలింది. దేశ రాజధాని ఢిల్లీకి ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. ఎడతెరిపిలేకుండా కురిసిన వానతో నగరంలోని పలు చోట్ల లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. చెట్లు, కరెంటు స్తంభాలు నేలకొరిగాయి. ఢిల్లీ కంటోన్మెంట్, ధౌలా కువాన్, సుబ్రోతో పార్క్, నానక్ పురాలు పూర్తిగా నీట మునిగాయి. ఉత్తరప్రదేశ్ లోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. మహారాష్ట్రలో వర్షాలు దంచికొడుతున్నాయి. ముంబయిలో ఎడతెరిపిలేని వర్షం కురుస్తోంది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులు జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. పలు ప్రాంతాల్లో సబర్బన్ రైలు సర్వీసులు నిలిచిపోయాయి. విమానాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దాదార్, మహిమ్, పరెల్, బాంద్రా, కాలాచౌకీతో పాటు మరిన్ని ప్రాంతాలకు వాతావరణశాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

ముంబయిలో భారీ వర్షాలు బీభత్సం సృష్టించాయి. ఆదివారం అర్ధరాత్రి నుంచి కురుస్తోన్న కుండపోత వానలకు దేశ ఆర్థిక రాజధాని నగరంలో జనజీవనం స్తంభించింది. ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం ఉదయం 11 గంటల సమయానికి బీఎంసీ పరిధిలోని చాలా ప్రదేశాల్లో 200 మిల్లీమీటర్లకు పైగా వర్షపాతం నమోదైంది. ముఖ్యంగా దక్షిణ ముంబయిలో వానల ప్రభావం తీవ్రంగా ఉంది. సోమవారం మధ్యాహ్నం ముంబయి, దానే, రాయగడ్, రత్నగిరి ప్రాంతాలకు ఐఎండీ రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఈ ప్రాంతాలతో పాటు వీటి పొరుగు జిల్లాల్లో కూడా అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. మంగళవారం ఉదయం వరకు ఈ హెచ్చరికలు అమల్లో ఉంటాయని పేర్కొంది.

బీఎంసీ పరిధిలో నారిమన్ పాయింట్ స్టేషన్ (252 మి.మీ.), బైకుల్లా ఈవార్డ్ (213మి.మీ.), కొలాబా (207మి.మి.). దుటకి స్టేషన్ (202మి.మీ.), మెరైన్ లైన్స్, చందన్వాడీ (180 మి.మీ.). మెమోన్వాడ (183 మి.మి.), వర్లీ (171 మి.మీ.) వర్షపాతం నమోదైంది. కొలాబాలో భారీ వర్షం కురిసింది. కొలాబా అబ్జర్వేటరీలో మే నెలలో వర్షపాతం 295 మి.మి. గా నమోదైంది. మే నెలలో 107 ఏళ్లలో కురిసిన అత్యధిక వర్షపాతం ఇదే. 1918లో అత్యధికంగా 279.4 మి.మిగా నమోదైంది. కానీ, ఇప్పుడు ఆ రికార్డు బద్దలైంది. ఈ సారి మహారాష్ట్రలో పది రోజుల ముందుగానే.. నైరుతి రుతుపవనాల ప్రభావం మొదలైంది. సాధారణంగా జూన్ 5 నుంచి ఇవి ప్రారంభమవుతూ ఉంటాయి. 1990 తర్వాత సీజన్ కంటే ఇంత ముందుగా ముంబయిలో వర్షాలు పడటం ఇదే తొలిసారి.

రోడ్లన్నీ జలమయం కావడంతో ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర అవస్థలు ఎదుర్కొన్నారు. 107 ఏళ్ల నాటి వర్షపాత రికార్డును బ్రేక్ చేసేలా కురిసిన ఈ వర్షం ప్రభావానికి మెట్రో సర్వీసులు, రైళ్లు, విమాన సర్వీసులకు అంతరాయం ఏర్పడంతో రవాణా వ్యవస్థ స్తంభించింది. ముంబయిలోని లోతట్టు ప్రాంతాలైన కుర్లా, సియాన్, దాదర్, పరేల్ వంటి ప్రాంతాలు జలమయమయ్యాయి. వరదనీరు రోడ్లపైనుంచి పెద్ద ఎత్తున పొంగి ప్రవహిస్తోంది. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావొద్దని బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) విజ్ఞప్తి చేసింది.

ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు ముంబయిలోని ఆక్వా లైన్ 3లో కొత్తగా ప్రారంభించిన ఆచార్య ఆత్రే చౌక్ భూగర్భ మెట్రో స్టేషన్ నీట మునిగింది. రెండు వారాల క్రితమే ప్రారంభించిన ఈ భూగర్భ కారిడార్లో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఆచార్య ఆత్రే చౌక్, వర్లి స్టేషన్ల మధ్య రైలు సర్వీసులను నిలిపివేశారు. ఆయా స్టేషన్లలోకి నీరు ప్రవహించడంతో పలువురు ప్రయాణికులు చిక్కుకుపోయారు. మెట్రో కోచ్‌ల్లోకి నీరు ప్రవేశించడం, ఎస్కలేటర్లు మూసివేయడం వంటి దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్గా మారాయి.

# పెరుగుతున్న కోవిడ్ కేసులు

### ఆందోళన వద్దన్న ఐసీఎంఆర్ చీఫ్

న్యూఢిల్లీ: దేశంలో మళ్లీ కొవిడ్ కేసులు కలకలం రేపుతున్నాయి. గత వారం రోజులుగా కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీ, గుజరాత్, తమిళనాడు, కర్ణాటకలాంటి పలు రాష్ట్రాల్లో కొత్త కేసులు నమోదవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇండియన్ కౌన్సిల్ అఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజీవ్ బహల్ కీలక సూచనలు చేశారు. కరోనా కొత్త వేరియంట్ల పట్ల భయాందోళనలు అవసరం లేదన్నారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ప్రభుత్వం, ఇతర ఏజెన్సీలు ప్రస్తుత పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నాయని తెలిపారు. ఆందోళన అవసరం లేదని, ప్రాథమిక జాగ్రత్తలు తీసుకోవడం మాత్రం అవసరమని పేర్కొన్నారు. ఎవరైనా క్యాన్సర్ రోగులు, రోగనిరోధక శక్తి సంబంధిత సమస్యలు ఉన్నవారైతే.. ఎలాంటి ఇన్ఫెక్షన్ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దేశవ్యాప్తంగా క్రియాశీల కేసుల సంఖ్య 1000గా ఉండగా.. వారం వ్యవధిలో 750 మందికి కొత్తగా కరోనా సోకిందని సోమవారం కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. డేటాబోర్డులో వెల్ల డించిన సమాచారం ప్రకారం.. సోమవారం ఉదయం 8గంటల వరకు రాష్ట్రా ల వారీగా కొవిడ్ యాక్టివ్ కేసుల వివరాలు పరిశీలిస్తే.. కేరళలో అత్యధికంగా 430 క్రియాశీల కేసులు ఉండగా.. మహారాష్ట్ర (209), దిల్లీ (104), గుజరాత్ (83), తమిళనాడు (69), కర్ణాటక (47), ఉత్తరప్రదేశ్ (15), రాజస్థాన్ (13), పశ్చిమబెంగాల్ 12, పుదుచ్చేరి 9, హరియాణా 9. ఏపీ 4, మధ్యప్రదేశ్ 2, తెలంగాణ, గోవా, ఛత్తీస్ గఢ్ లో ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి.

# పాకిస్థాన్‌కు సమాచారం చేరవేత

### సీఆర్‌పీఎఫ్ ఉద్యోగి అరెస్ట్

న్యూఢిల్లీ: దేశానికి సంబంధించిన రహస్య సమాచారాన్ని పాకిసాన్‌కు చేరవేస్తున్న సీఆర్పీఎఫ్ ఉద్యోగి మోతీరామ్ జాట్‌ను జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) అదుపులోకి తీసుకుంది. 2023 నుంచి పాక్ ఇంటెలిజెన్స్ అధికారులతో అతడు టచ్‌లో ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. నిందితుడు మోతీరామ్ జాట్ గూడచర్యానికి పాల్పడ్డాడు. దేశ భద్రతకు సంబంధించిన సమాచారాన్ని పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ అధికారుల (ఐఎస్ఐ)తో పంచుకున్నాడు. వేర్వేరు మార్గాల్లో పాకిస్థాన్ ఏజెంట్ల నుంచి అతడికి డబ్బులు అందినట్లు గుర్తించామని ఎన్ఐఏ ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ అభియోగాలపై అతడిని ఢిల్లీలో అదుపులోకి తీసుకున్నారు. ప్రత్యేక న్యాయస్థానం అతడిని జూన్ 6వరకు ఎన్ఐఏ కస్టడీకి అప్పగించింది. పాకిస్థాన్‌తో సంబంధం ఉన్న గూఢచర్య నెట్వర్క్ పై అధికారులు ఉక్కుపాదం మోపుతున్న సంగతి తెలిసిందే. కొన్ని వారాల వ్యవధిలో యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా సహా 10 మందికిపైగా అరెస్టయిన సంగతి తెలిసిందే. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ఈ మేరకు చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. నిందితులు పాక్ నిఘావర్గాలకు రహస్య సమాచారాన్ని చేరవేస్తున్నట్లు ఇప్పటివరకు చేపట్టిన దర్యాప్తులో వెల్లడైందన్నారు. వారి ఆర్థిక లావాదేవీలను సునిశితంగా పరిశీలిస్తున్నామని, ఎలక్ట్రానిక్ పరికరాల ఫోరెన్సిక్ విశ్లేషణ కూడా చేస్తున్నట్లు చెప్పారు.

# భారత్‌కు చైనానే ప్రథమ శత్రువు

### బీజింగ్ వద్ద 1000 అణ్వాయుధాలు - అమెరికా రక్షణ నిఘా సంస్థ నివేదిక వెల్లడి



చైనా తన సైనిక శక్తిని వేగంగా ఆధునికీకరిస్తోందని, తైవానును ఆక్రమించే ప్రయత్నాల్లో భాగంగా మిలిటరీ సామర్థ్యాన్ని పెంచుకుంటోందని అమెరికా నివేదిక వెల్లడించింది. 'వరల్డ్‌వైడ్ థ్రెట్ అసెస్మెంట్' పేరుతో అగ్రరాజ్య రక్షణ నిఘా సంస్థ ఈ నివేదికను విడుదల చేసింది. ఇందులో భారత్‌కు పొరుగు దేశాలతో ఉన్న ముప్పు అంచనాలనూ వెల్లడించింది. 2030నాటికి చైనావద్ద కనీసం 1000 అణ్వాయుధాలు ఉంటాయని దీనిలో అంచనా వేసింది. "చైనాను ప్రధాన శత్రువుగా భారత్ భావిస్తోంది. అందుకు తగినట్లుగానే న్యూఢిల్లీ రక్షణపరమైన నిర్ణయాలు ఉంటున్నాయి. బీజింగ్‌ను ఎదుర్కోవడం కోసం తన సైనిక బలం పెంచుకోవడంపై దృష్టి సారిస్తోంది. తూర్పు ఆసియాలో బలమైన శక్తిగా ఉండేందుకు చైనా తన వ్యూహాత్మక లక్ష్యాలను కొనసాగిస్తోంది. తైవాన్, ఫిలిప్పీన్స్ వంటివాటిపై బహుముఖ ఒత్తిడి పెంచాలని చూస్తోంది. వాణిజ్యం, దౌత్యం, భద్రతపరంగా అమెరికా ప్రపంచ నాయకత్వాన్ని సవాల్ చేస్తోంది" అని అగ్రరాజ్య నివేదిక వెల్లడించింది. ఇందులో చైనా ఆయుధ సంపత్తి గురించి కూడా అగ్రరాజ్య రక్షణ నిఘా సంస్థ ప్రస్తావించింది. "2025లో తమ మిలిటరీ బడ్జెట్‌ను 5.2శాతం పెంచి 247 బిలియన్ డాలర్లు కేటాయిస్తున్నట్టు చైనా ప్రకటించింది. కానీ, రక్షణరంగంపై బీజింగ్ చేస్తున్న ఖర్చు ఇంతకంటే ఎక్కువగానే ఉండే అవకాశం ఉంది. గతేడాది ఈ దేశం అనధికారికంగా దాదాపు 304-977 బిలియన్ డాలర్లు ఖర్చు చేసినట్టు అంచనా. చైనావద్ద ఆపరేషనల్ న్యూక్లియర్ వార్‌హెడ్‌లు ఇప్పటికే 600 దాటాయి. 2030నాటికి ఈ సంఖ్య 1000కి పైగా ఉండొచ్చు. 2035 వరకు బీజింగ్ తన సైనిక శక్తిని పెంచుకుంటూనే ఉంటుందని అంచనా" అని ఆ నివేదిక వెల్లడించింది. పాకిస్థాన్ గురించి కూడా ఈ నివేదికలో ప్రస్తావించిన సంగతి తెలిసిందే. ఆ దేశానికి సైనిక, ఆర్థికపరంగా చైనానుంచి పూర్తి మద్దతు లభిస్తున్నా.. భారత్‌ను మాత్రం ఓ అస్తిత్వ ముప్పుగానే భావిస్తోందని పేర్కొంది. న్యూఢిల్లీ సైనిక శక్తిని దృష్టిలో ఉంచుకొని.. అణ్వాయుధాల అభివృద్ధి సహా సైనిక ఆధునికీకరణ ప్రయత్నాలు కొనసాగిస్తోందని తెలిపింది.

# బంగ్లా యువతుల మోజులో పడొద్దు

### - అక్రమ వివాహాలు మనకొద్దంటూ చైనా అడ్వైజరీ



'మ్యారేజ్ స్కామ్స్' విషయంలో తమ పౌరులకు చైనా హెచ్చరికలు జారీ చేసింది. పెళ్లి చేసుకోవడానికి ఆ దేశంలో యువతుల కొరత ఏర్పడటంతో దానిని అధిగమించడానికి అక్రమమార్గంలో వివాహాలు చేసుకొంటున్నట్టు గుర్తించిన నేపథ్యంలో కీలక చర్యలు చేపట్టింది. ఆ దేశ మీడియా కథనాల ప్రకారం.. మోసపూరిత క్రాస్ బోర్డర్ డేటింగ్ వీడియోలు, సమాచారం, అనధికారిక మ్యాట్రిమోనీల విషయంలో జాగ్రత్తగా ఉండాలని బంగ్లాదేశ్‌లోని చైనా రాయబార కార్యాలయం తమ పౌరులను హెచ్చరించింది. బంగ్లా యువతులతో అక్రమ వివాహాలు వద్దని, అక్కడ పెళ్లిళ్లు చేసుకొనేముందు అన్ని అంశాలను జాగ్రత్తగా పరిశీలించాలని సూచించింది. చైనాలో కొన్నేళ్లుగా వివాహాల సంఖ్య తగ్గుముఖం పడుతూవస్తోంది. రోజురోజుకు ఉద్యోగావకాశాలు తగ్గుతుండటం, ఉద్యోగాల్లో స్థిరపడిన అనంతరమే కుటుంబం ఏర్పాటు చేసుకోవాలనే ఆలోచన, యువతుల సంఖ్య తగ్గుతుండటం వంటివి కారణమవుతున్నాయి. మరోపక్క దాదాపు మూడు కోట్లమంది యువకులకు జీవిత భాగస్వాములు దొరకని పరిస్థితి నెలకొంది. ఈ వివాహాల కోసం బంగ్లా యువతులను చైనాకు అక్రమరవాణా చేస్తున్నారని ఇటీవల మీడియాలో కథనాలు వచ్చాయి. చట్ట విరుద్ధంగా ఈ పెళ్లిళ్ల తంతు నడుస్తోందని, ఆ తర్వాత న్యాయపరమైన చిక్కులకు దారితీయొచ్చని ఎంబసీ తన అడ్వైజరీలో పేర్కొంది. సరిహద్దు ఆవల లైంగిక సంబంధాలు, వివాహాల బాధితులు వెంటనే పబ్లిక్ సెక్యూరిటీ అథారిటీకి ఫిర్యాదు చేయాలని సూచించింది. ఈ తరహా పెళ్లిళ్లు చేసుకుంటే. మానవ అక్రమరవాణా కింద చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది. బంగ్లా చట్టాల ప్రకారం.. మానవ అక్రమరవాణాకు పాల్పడి, దోషిగా తేలితే ఏడేళ్ల జైలు శిక్ష విధిస్తారు. కేసు తీవ్రతను బట్టి యావజ్జీవ, మరణశిక్షలు కూడా ఉండొచ్చు. కొన్ని క్రిమినల్ నెట్వర్క్‌లు గతంలో ఆ దేశ యువతులను భారత్‌కు ట్రాఫికింగ్ చేసిన సందర్భాలూ ఉన్నాయి. ఇలాంటి ఆరోపణలతో కొన్నేళ్ల కిందట ఢాకాలో 11మందిని అరెస్టు చేశారు. యువతుల అక్రమ రవాణకు టిక్ టాక్ వంటి ఫ్లాట్‌ఫాంలను వినియోగించారని అప్పట్లో మీడియా కథనాలు వెల్లడించాయి.

# భారత్ 'బాయ్‌కాట్' వేళ..

### తుర్కియేతో పాక్ తొలి భేటీ



ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు సాయంచేసిన తుర్కియేపై భారత్‌లో తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఆ దేశ ఉత్పత్తులను నిషేధించాలంటూ 'బాయ్‌కాట్ తుర్కియే' నినాదం మార్మోగుతోంది. ఈ క్రమంలోనే తాజాగా కీలక పరిణామం చోటుచేసుకుంది. తుర్కియే అధ్యక్షుడు ఎర్డోగాన్‌తో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ భేటీ అయ్యారు. ఇస్తాంబుల్‌లో ఆదివారం రాత్రి వీరి సమావేశం జరిగింది. ఈ విషయాన్ని వెల్లడిస్తూ పాక్ ప్రధాని చేసిన పోస్ట్ చర్చనీయాంశంగా మారింది. "నా ప్రియమైన సోదరుడు ఎర్డోగాన్‌తో గౌరవప్రద భేటీ జరిగింది. భారత్‌తో ఉద్రిక్తతల సమయంలో మాకు అండగా నిలిచినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. వాణిజ్యం, పెట్టుబడులకు సంబంధించి ఇరు దేశాల మధ్య ఉన్న ద్వైపాక్షిక ఒప్పందాలను సమీక్షించాం. ఇరు దేశాల మధ్య పరస్పర సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్తాం. పాక్-తుర్కియే స్నేహబంధం సుదీర్ఘకాలం కొనసాగాలి" అని షెహబాజ్ షరీఫ్ పోస్టులో రాసుకొచ్చారు. అటు పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ కూడా షెహబాజ్ వెంట వెళ్లారు.

దీనిపై ఎర్డోగాన్ కూడా స్పందించారు. ఇరు దేశాల మధ్య బలమైన స్నేహబంధం ఉందన్నారు. రాజకీయ, వాణిజ్య రంగాల్లో చారిత్రక బంధాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. 'ఆపరేషన్ సిందూర్' తర్వాత వీరిద్దరూ భేటీ అవడం ఇదే తొలిసారి. భారత్-తుర్కియే మధ్య విభేదాలు నెలకొన్న వేళ.. ఈ పరిణామాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

పహల్గాం ఉగ్రదాడి జరిగిన తర్వాత ప్రపంచమంతా ఉగ్రవాదుల చర్యలను ఖండిస్తున్న సమయంలో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌ను ఎర్డోగాన్ కలిసిన సంగతి తెలిసిందే. ఆ దేశానికి వత్తాసు పలికారు. పహల్గాం ఉగ్రదాడిని ఖండించలేదు సరికదా.. మృతి చెందిన పర్యాటకుల కుటుంబాలకు సానుభూతి కూడా వ్యక్తం చేయడానికి ఆయన ఇష్టపడలేదు. ఇక, 'ఆపరేషన్ సిందూర్' సమయంలోనూ డ్రోన్ల సాయమే కాకుండా.. తుర్కియే తమ సైనిక సిబ్బందిని కూడా పంపినట్లు వార్తలు వచ్చాయి. పాక్ ప్రయోగించిన వాటిల్లో చాలావరకు ఆ దేశానికి చెందిన 'అసిస్ గార్డ్ సోనగర్' డ్రోన్లుగా గుర్తించారు. దీంతో భారత్‌లో తుర్కియేపై నిరసన సెగ మొదలైంది.

# కాల్పుల కలకలం

### - సౌత్ కరోలినాలో 11మందికి గాయాలు




అమెరికాలోని దక్షిణ కరోలినాలో కాల్పులు చోటుచేసుకు న్నాయి. లిటిల్ రివర్ ప్రాంతంలో ఆదివారం రాత్రి 9.30 గంటల సమయంలో గుర్తు తెలియని దుండగులు ఈ దారుణానికి తెగబడ్డారు. దీంతో ప్రాణాలను కాపాడుకోవడానికి ప్రజలు పరుగులు పెట్టారు. ఈ దాడిలో 11మంది గాయపడగా వారిని ఆస్పత్రికి తరలించినట్టు హారీ కౌంటీ పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే అత్యవసర విభాగాలు ఘటనాస్థలికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టాయి. భారీసంఖ్యలో అంబులెన్సు అక్కడికి చేరుకున్నాయి. నివాస సముదాయాల మధ్య ఎవరు కాల్పులు జరిపారనే విషయాలు తెలియాల్సి ఉందని.. త్వరలో పూర్తి వివరాలు వెల్లడిస్తామని అధికారులు పేర్కొన్నారు. ఇటీవల సౌత్ కరోలినాలో అరాచకశక్తుల ఆగడాలు విపరీతంగా పెరిగిపోయాయి. గతనెలలో ఇదే విధంగా దక్షిణ కరోలినాలోని ప్రసిద్ధ పర్యాటక ప్రాంతమైన మిర్టిల్ బీచ్‌లో దుండగులు కాల్పులకు పాల్పడడంతో ఓ వ్యక్తి మరణించగా.. 11మంది తీవ్రంగా గాయపడ్డారు. మరో ఘటనలో నార్త్ ఓషన్ బౌలేవార్డ్‌లో ఓ వ్యక్తి ప్రజలపై ఒక్కసారిగా కాల్పులకు తెగబడడంతో పలువురు గాయపడ్డారు. పోలీసులు జరిపిన ఎదురు కాల్పుల్లో అతడు మరణించినట్లు అధికారులు పేర్కొన్నారు.

# అనవసరంగా చంపేస్తున్నారు

### పుతిన్‌ది పిచ్చి ప్రవర్తన

### రష్యా గగనతల దాడిపై ట్రంప్ వ్యాఖ్యలు





కాల్పుల విరమణ కోసం ఒకవైపు మంతనాలు జరుగుతున్న వేళ ఉక్రెయిన్‌పై రష్యా అతి పెద్ద వైమానిక దాడి చేసింది. దీంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. ఈ పరిణామాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందిస్తూ.. రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై విరుచుకుపడ్డారు. ఆయన పూర్తిగా పిచ్చిపట్టినట్లుగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. ఉక్రెయిన్‌ను పూర్తిగా స్వాధీనం చేసుకునే ఏ ప్రయత్నమైనా.. రష్యా పతనానికి దారితీస్తుందని గట్టిగా హెచ్చరించారు. ఈమేరకు తన ట్రూత్ సోషల్లో ఓ పోస్ట్ చేశారు. "పుతిన్‌తో నాకు మంచి సంబంధాలే ఉన్నాయి. కానీ కొన్నిసార్లు ఆయనకు ఏం అవుతుందో అర్థం కావట్లేదు. పూర్తిగా పిచ్చిపట్టినట్లుగా ప్రవర్తిస్తున్నారు. అవసరం లేకపోయినా చాలామందిని చంపేస్తున్నారు. ఇక్కడ నేను కేవలం సైనికుల గురించే మాట్లాడట్లేదు. కారణం లేకపోయినా ఉక్రెయిన్ నగరాలపై క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడుతున్నారు. ఆయన ఉక్రెయిన్‌లో కొంత భూభాగాన్ని కాదు.. ఆ దేశం మొత్తాన్ని స్వాధీనం చేసుకోవాలని కోరుకుంటున్నారు. ఆయన దృష్టిలో అది సరైనదే కావొచ్చు. కానీ, అది రష్యా పతనానికే దారితీస్తుంది" అని ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తీరుపైనా విమర్శలు గుప్పించారు. "జెలెన్‌స్కీ మాట్లాడే విధానం కూడా ఆయన దేశానికి ఏమాత్రం మేలు చేయదు. ఆయన మాట్లాడే ప్రతి మాటా సమస్యలు సృష్టిస్తోంది. ఇది మంచి పద్ధతి కాదు. ఇకనైనా ఆపాలి. మూడేళ్ల క్రితం నేను అమెరికా అధ్యక్షుడిగా ఉండి ఉంటే.. ఈ యుద్ధం మొదలయ్యేదే కాదు. అసమర్థత, ద్వేషంతో మొదలైన ఈ ఉద్రిక్తతల జ్వాలలను ఆపేందుకు నేను ప్రయత్నిస్తున్నా" అని అమెరికా అధ్యక్షుడు రాసుకొచ్చారు.

ఉక్రెయిన్‌పై రష్యా ఆదివారం భీకర దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. రాజధాని కీవ్ సహా పలు ప్రాంతాలు లక్ష్యంగా 367 డ్రోన్లు, క్షిపణులు ప్రయోగించింది. మూడేళ్లుగా జరుగుతున్న యుద్ధంలో ఇదే అతిపెద్ద వైమానిక దాడి అని ఉక్రెయిన్ అధికారులు తెలిపారు. ఈ ఘటనలో 12 మంది ప్రాణాలు కోల్పోయారు. దీనిపై జెలెన్ స్కీ స్పందిస్తూ.. అమెరికా మౌనంగా ఉంటే అది పుతిన్‌ను మరింత ఉత్సాహపర్చినట్టు అవుతుందని విమర్శించారు.

# టాప్ ప్లేస్‌లోకి పంజాబ్ కింగ్స్

**- నాలుగో స్థానంతో సరిపెట్టుకున్న ముంబై**
**- 185 పరుగుల లక్ష్యాన్ని అలవోకగా ఛేదించిన పంజాబ్**
**- మెరిసిన ప్రియాన్ష్ ఆర్య, జోస్ ఇంగ్లిస్**





ఐపీఎల్ 2025 క్వాలిఫయర్-1 తొలి జట్టు నిర్ణయం జరిగిపోయింది. పంజాబ్ కింగ్స్ మే 29న వారి సొంత మైదానం ముల్లన్‌పూర్‌లో మొదటి క్వాలిఫయర్ మ్యాచ్ ఆడనుంది. ఐపీఎల్ 2025లో భాగంగా ముంబై ఇండియన్స్ జట్టుతో జరిగిన కీలక మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ అద్భుత విజయాన్ని సాధించి పాయింట్ల పట్టికలో టాప్ ప్లేస్‌కు చేరుకుంది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన పంజాబ్ కింగ్స్ జట్టు ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. ఈ క్రమంలో బ్యాటింగ్ చేసిన హార్దిక్ సేన నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 184 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో పంజాబ్ కింగ్స్ 3 వికెట్లు కోల్పోయి 18.3 ఓవర్లలో 9 బంతులు మిగిలి ఉండగానే అలవోకగా లక్ష్యాన్ని ఛేదించింది.

పంజాబ్ బ్యాటర్లలో ప్రియాన్ష్ ఆర్య, జోష్ ఇంగ్లిస్‌లు అద్భుతంగా రాణించారు. వారిద్దరు హాఫ్ సెంచరీలతో అదరగొట్టారు. ప్రియాన్ష్ ఆర్య 35 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సులతో 62 పరుగులు చేశాడు. జోష్ ఇంగ్లిస్ 42 బంతుల్లో 9 ఫోర్లు,3 సిక్సులతో 73 పరుగులు చేశాడు. మరో వైపు పంజాబ్ బ్యాటర్లలో ప్రభ్‌సిమ్రాన్ సింగ్(13), శ్రేయస్ అయ్యర్(26లి), నేహాల్ వధేరా(2) పరుగులు చేశాడు. ముంబై బౌలర్లలో మిచెల్ సాంట్నర్ 2 వికెట్లు పడగొట్టగా.. జస్ప్రీత్ బుమ్రా ఒక వికెట్ తీశాడు. పాయింట్ల పట్టికలో 4వ స్థానంలో ఉన్న ముంబై ఇండియన్స్ ఎలిమినేటర్ మ్యాచ్ ఆడనుంది.

ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 184 పరుగులు చేసింది. ముంబై తరపున సూర్యకుమార్ యాదవ్ 39బంతుల్లో 6ఫోర్లు, 2సిక్సులతో 57పరుగులు చేసి ముంబై జట్టును మంచి స్థాయిలో నిలబెట్టాడు. ఓపెనర్లు ర్యాన్ రికెల్టన్(27), రోహిత్ శర్మ(24) పరవాలేదనిపించారు. హార్దిక్ పాండ్యా(26), నమన్ ధీర్(20), విల్ జాక్స్(17) పరుగులు చేశారు. ముంబై బ్యాటర్లలో తిలక్ వర్మ(1) దారుణంగా నిరాశపరిచాడు. బంజాబ్ కింగ్స్ బౌలర్లలో మార్కో యాన్సెన్, అర్ష్‌దీప్ సింగ్, విజయ్ కుమార్ వైశాఖ్ తలో 2వికెట్లు పడగొట్టగా.. హర్ ప్రీత్ బ్రార్ ఒక వికెట్ తీశాడు.

# ఐపీఎల్‌లోకి తిరిగి రానున్న సురేష్ రైనా?.. కోచ్ కీలక ప్రకటన



టీమిండియా మాజీ బ్యాటర్ సురేష్ రైనా చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో ముఖ్యమైన పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. ఐపీఎల్ ప్రారంభమైనప్పటి సురేష్ రైనా ఈ జట్టు తరపున ఆడాడు. ఇదిలా ఉండగా సురేష్ రైనా ఇప్పుడు రిటైర్ అయ్యాడు. కామెంట్రీ చేస్తూ బిజీగా ఉన్నాడు. ఆదివారం ఐపీఎల్ 2025లో చెన్నై సూపర్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో తాను మళ్లీ ఐపీఎల్‌లోకి తిరిగి రావడం గురించి కీలక విషయం చెప్పాడు. అయితే ఈ విషయం తనకు తెలియదని చెన్నై కోచ్ అన్నారు.

సీఎస్కేకు ఐపీఎల్-2025లో అంత గొప్పగా రాణించలేదు. ఈ జట్టు ఈ సీజన్‌లో కేవలం నాలుగు మ్యాచ్‌ల్లో మాత్రమే గెలిచి ప్లేఆఫ్‌కు చేరుకోలేకపోయింది. ఐపీఎల్ పాయింట్ల పట్టికలో చెన్నై చివరి స్థానంలో నిలవడం ఇదే తొలిసారి. ఇప్పుడు వచ్చే సీజన్‌లో విజయవంతమైన పునరాగమనం చేయాలని సీఎస్కే చూస్తోంది.

చెన్నై, గుజరాత్ మ్యాచ్ సందర్భంగా సురేష్ రైనా వచ్చే సీజన్‌లో చెన్నైకి తిరిగి రావచ్చని సూచించాడు. రైనా వచ్చే సీజన్‌లో చెన్నై జట్టుకు బ్యాటింగ్ కోచ్ గా రానున్నట్లు పేర్కొన్నాడు. అయితే చెన్నై స్పిన్ బౌలింగ్ కోచ్ ఎస్.శ్రీరామ్‌ను దీని గురించి అడిగినప్పుడు.. తనకు దీని గురించి ఏమీ తెలియదని అన్నాడు. “నాకు తెలియదు. అతను అలా చెప్పి ఉంటే మనం అతడినే అడగాలి” అని గుజరాత్‌తో జరిగిన మ్యాచ్ తర్వాత జరిగిన విలేకరుల సమావేశంలో శ్రీరామ్ అన్నాడు.

ప్రస్తుతం ఆస్ట్రేలియా మాజీ లెజెండ్ మైక్ హస్సీ చెన్నై బ్యాటింగ్ కోచ్‌గా ఉన్నాడు. మైక్ హస్సీ కూడా చాలా కాలం చెన్నై జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. ఆటగాడిగా రిటైర్ అయిన తర్వాత కూడా మైక్ హస్సీ చెన్నైని వదిలి వెళ్లలేదు. బ్యాటింగ్ కోచ్‌గా తిరిగి వచ్చాడు. సురేష్ రైనా చెన్నైకి తిరిగి వస్తాడా లేదా అనేది వచ్చే సీజన్‌లోనే తెలుస్తుంది.

అయితే వచ్చే సీజన్ వేలానికి ముందు చెన్నై చాలా మార్పులు చేయవచ్చు. ఈ సీజన్‌లో బాగా రాణించని, ఎటువంటి సామర్థ్యాన్ని చూపించని చాలా మంది ఆటగాళ్లను సీఎస్కే విడుదల చేయవచ్చు. అదే సమయంలో మెరుగైన భవిష్యత్తు కోసం ఆశలు పెట్టుకున్న కొంతమంది యువ ఆటగాళ్లను నిలుపుకునే ఛాన్స్ ఉంది. వీటిలో ఆయుష్ మాత్రే, ఉర్విల్ పటేల్, డెవాల్డ్ బ్రెవిస్ వంటి పేర్లు ఉంటాయి.

మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపుల కేసు..

# బ్రిజ్ భూషణ్ సింగ్‌కు ఉపశమనం



భారత రెజ్లింగ్ సమాఖ్య మాజీ అధిపతి బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై పోక్సో చట్టం కింద లైంగిక వేధింపుల కేసులో ఢిల్లీ పోలీసులు దాఖలు చేసిన క్లోజర్ రిపోర్టును ఢిల్లీ కోర్టు సోమవారం అంగీకరించింది. కేసును కొట్టివేయడాన్ని అంగీకరిస్తున్నట్లు అదనపు సెషన్స్ జడ్జి గోమతి మనోచా వెల్లడించారు. ఈ కేసును మైనర్ అయిన రెజ్లర్ దాఖలు చేసింది. గతేడాది రెజ్లర్లు చేపట్టిన నిరసన దేశవ్యాప్తంగా ఆందోళనలను రేకెత్తించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు కోర్టు క్లోజర్ రిపోర్టును అంగీకరించడంతో కేసు ముగిసింది.

జూన్ 13, 2023న సమర్పించబడిన క్లోజర్ రిపోర్టు ప్రకారం.. రెజ్లర్ తండ్రి తన కుమార్తెకు జరిగిన అన్యాయంపై బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌తో వ్యక్తిగత విభేదాలను పరిష్కరించుకోవడానికి తప్పు ఫిర్యాదు చేశానని దర్యాప్తులో అంగీకరించాడు. దీని ఆధారంగా ఢిల్లీ పోలీసులు ధ్రువీకరించే ఆధారాలు లేవని తేల్చి కేసును రద్దు చేయాలని కోరారు. ఆగస్టు 1, 2023న జరిగిన ఇన్-ఛాంబర్ విచారణలో ఫిర్యాదుదారుడు దర్యాప్తుతో సంతృప్తి చెందానని, కేసు ముగింపుకు వ్యతిరేకం కాదని న్యాయమూర్తికి తెలియజేశారు. మే 26,స 2025న ధ్రువీకరణ కోసం ఫిర్యాదుదారును మళ్లీ పిలిపించిన న్యాయమూర్తి గోమతి మనోచా ముందు ఇది తిరిగి ధ్రువీకరించబడింది.

పోక్సో కేసులో బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌కు ఉపశమనం లభించినప్పటికీ.. ఆరుగురు మహిళా రెజ్లర్లు దాఖలు చేసిన లైంగిక వేధింపుల కేసులో అతను విచారణను ఎదుర్కొంటున్నాడు. ఆ కేసులో రౌస్ అవెన్యూ కోర్టులో పలు సెక్షన్ల కింద ఛార్జ్ షీట్ దాఖలు చేయబడింది. అదే కేసులో ఆయన సహచరుడు వినోద్ తోమర్ పేరు కూడా ఉంది. ఐపీసీ సెక్షన్లు 109, 506 కింద అదనపు అభియోగాలను ఎదుర్కొంటున్నారు. ఈ కేసులో అభియోగాలు నమోదు చేయాలని కోర్టు ఇప్పటికే ఆదేశించింది. విచారణ ప్రక్రియలు కొనసాగనున్నాయి. ప్రాసిక్యూషన్ సాక్షులను విచారించాల్సి ఉంది. మరో వైపు బీజేపీ మాజీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ లైంగిక వేధింపుల ఆరోపణలన్నింటినీ నిరంతరం ఖండిస్తూ వచ్చారు.

# టీ20 జట్టులోకి తిరిగి రావాలనుకుంటున్నా : కేఎల్ రాహుల్

ఐపీఎల్-2025లో రాణించిన దిల్లీ క్యాపిటల్స్ స్టార్ ఆటగాడు కేఎల్ రాహుల్ టీ20లోకి పునరాగమనంపై స్పందించారు. తాను తిరిగి టీ20 జట్టులోకి రావాలని అనుకుంటున్నట్లు చెప్పారు. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన రాహుల్ తన టీ20 కెరీర్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. ‘నేను టీ20 జట్టులోకి తిరిగి రావాలనుకుంటున్నాను. 2026లో జరిగే ప్రపంచ కప్ నా లక్ష్యం’ అని రాహుల్ వ్యాఖ్యానించారు. తన ఆట గురించి ఆలోచించడానికి తనకు సమయం దొరికిందని రాహుల్ వివరించారు.

అయితే, దాదాపు మూడు సంవత్సరాలుగా కేఎల్ రాహుల్ టీ20 అంతర్జాతీయ మ్యాచ్ ఆడలేదు. 2022 టీ20 ప్రపంచ కప్‌లో ఇంగ్లాండ్‌పై భారత్ సెమీఫైనల్ ఓటమి తర్వాత రాహుల్ ఈ ఫార్మాట్‌లో మళ్లీ మైదానంలోకి దిగలేదు. ఈ క్రమంలో రాహుల్ లేకుండానే టీమిండియా గతేడాది టీ20 ప్రపంచ కప్‌ను గెలుచుకుంది. అయితే గతేడాది వరల్డ్ కప్ జట్టులో చోటును కోల్పోయిన రాహుల్ 2026లో జరగబోయే టీ20 మెగా టోర్నీలో ఎలాగైనా చోటు దగ్గించుకోవాలని చూస్తున్నారు. వచ్చే ఏడాది శ్రీలంకతో భారత్ కలిసి ప్రపంచ కప్‌ను నిర్వహించనుంది.

ఐపీఎల్ 2025లో అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తున్న రాహుల్ త్వరలో జరగనున్న బంగ్లాదేశ్‌తో జరిగే సిరీస్ జట్టులో చోటుదక్కే అవకాశం ఉంది. ఈ సీజన్‌లో దిల్లీ క్యాపిటల్స్ తరపున రాహుల్ 149.72 స్ట్రైక్ రేట్‌తో 539 పరుగులు చేశాడు. ఐపీఎల్ 6 ఆరు సీజన్లలో అతను 500 కంటే ఎక్కువ పరుగులు చేయడం ఇది ఐదోసారి. రాహుల్ ఇప్పటివరకు 72 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడి 2,265 పరుగులు చేశాడు.



చైతన్య రథం సినిమా
మంగళవారం 27 మే 2025


# అందుకే.. భైరవం లేటైంది

బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్ నటించిన సినిమా 'భైరవం'. అదితి శంకర్, ఆనంది, దివ్య పిళ్లై తదితరులు కీలక పాత్రలు పోషించారు. విజయ్ కనకమేడల దర్శకత్వం వహించిన సినిమా మే30వ విడుదల కానుండటంతో.. ప్రీ రిలీజ్‌ను నిర్వహించారు. అందులో దర్శకుడు, నటీనటులు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. సినిమా చూశాక కచ్చితంగా అందరికీ గూస్‌బంప్స్ వస్తాయని దర్శకుడు విజయ్ కనకమేడల తెలిపారు. సినిమా విడుదల తర్వాత గ్రాండ్‌గా సక్సెస్ మీట్ నిర్వహిస్తామని చెప్పారు.

చిత్రబృందానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. "ఈ ప్రీరిలీజ్‌ను చాలా గ్రాండ్‌గా చేయాలనుకున్నాం. కానీ, కొన్ని కారణాల వల్ల కుదర్లేదు. చిత్రం ఫైనల్ కట్ చూశాను. బాగా వచ్చింది. మే 30న అందరికీ పండగ రోజు. మీ అందరి ఆదరాభిమానాలు మాపై ఉండాలి" అని సాయిశ్రీనివాస్ కోరారు. నారా రోహిత్ మాట్లాడుతూ.. "మనోజ్, సాయి శ్రీనివాస్‌తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడం నాకెంతో ప్రత్యేకం. అనుకున్న సమయానికి సినిమాను విడుదల చేయాలని విజయ్ ఎంతో కష్టపడ్డారు. భవిష్యత్తులో ఆయన గొప్ప



దర్శకుడు అవుతారు. ఈ సినిమా ఆలస్యం కావడానికి మా ఇంట్లో జరిగిన ఒక దురదృష్టకర సంఘటనే కారణం. ఆ సమయంలో చిత్ర బృందం ఎంతో సపోర్ట్ చేసింది" అంటూ భావోద్వేగానికి గురయ్యారు.

## బ్లో అప్




# బెగ్గర్ ప్రాజెక్టులో నాగ్?



డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్.. లైగర్, డబుల్ ఇస్మార్ట్ వంటి డిజాస్టర్ల తర్వాత తన కొత్త సినిమా బెగ్గర్‌ని విజయ్ సేతుపతి హీరోగా ప్రకటించాడు. ఈ సినిమాలో సీనియర్ బ్యూటీ టబు ఓ కీలక పాత్రలో నటిస్తోంది. ఇప్పుడు ఈ సినిమాలో మరో స్టార్ క్యామియో కూడా ఉండబోతుందని తెలుస్తోంది. ఆ క్యామియో రోల్‌లో నాగార్జున కనిపించబోతున్నట్టు తాజాగా రూమర్స్ వినిపిస్తున్నాయి. గతంలో నాగార్జున –పూరి కలయికలో "సూపర్", "శివమణి"లాంటి హిట్ సినిమాలు వచ్చాయి. కాబట్టి, విజయ్ సేతుపతి బెగ్గర్‌లో నాగ్ గెస్ట్‌గా నటించే అవకాశం ఉందని అంటున్నారు. అయితే, ఈ వార్తపై ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. మొత్తానికి పూరి ఈసారి కొత్తగా ట్రై చేస్తున్నాడు. పూరి జగన్నాథ్ దర్శకత్వంలో ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా వచ్చిన "డబుల్ ఇస్మార్ట్" ఆశించిన స్థాయిలో పాజిటివ్ టాక్‌ను తెచ్చుకోలేక పోయింది. ముఖ్యంగా పూరి గత సినిమాలతో పోల్చుకుంటే.. ఈ సినిమాలో బలమైన కంటెంట్ మిస్ అయ్యింది అంటూ కామెంట్స్ వినిపించాయి. ఈ నేపథ్యంలో పూరి, విజయ్ సేతుపతి కోసం ఎలాంటి కథను రాశాడో చూడాలి.

# 28న 'తారా తారా' సాంగ్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న ది మోస్ట్ అవైటెడ్ మూవీ 'హరిహర వీరమల్లు'. నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది. కీరవాణి స్వరపరచిన "తారా తారా –ది సిజ్లింగ్ సింగిల్" అనే లిరికల్ ట్రాక్ రిలీజ్ టైమ్‌ను టీమ్ అధికారికంగా ప్రకటించింది. మే 28న ఉదయం 10:20కి పూర్తి పాట విడుదల కానుంది. ఈ సాంగ్ కోసం పవన్ ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే ఈ ట్రాక్ చాలా బాగా వచ్చిందని టాక్ నడుస్తోంది. అన్నట్టు డైరెక్టర్ జ్యోతి కృష్ణ దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుంది. ఈ సినిమాలో బాబీ డియోల్, సునీల్, రఘుబాబు, సుబ్బరాజు, నోరా ఫతేహి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. మెగా సూర్య




ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఎ దయాకర్ రావు నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు. అన్నట్టు క్రిష్ జాగర్లమూడి ఈ సినిమాలోని పలు సన్నివేశాలకు దర్శకత్వం వహించిన సంగతి తెలిసిందే.

# గోపీచంద్‌తో బాలయ్య ప్రాజెక్టు?





బాలయ్య బాబు ప్రస్తుతం వీరసింహారెడ్డి, భగవంత్‌కేసరి, డాకుమహారాజ్ వంటి చిత్రాలతో వరుస హిట్లు అందుకుని ఫుల్ ఫామ్‌లో ఉన్నారు. ప్రస్తుతం బోయపాటి శ్రీనుతో 'అఖండ–2' సినిమా చేస్తున్నాడు. ఇప్పుడు, గోపీచంద్ మలినేని, బాలయ్యతో మరో మూవీ చేసేందుకు రెడీ అవుతున్నాడని తెలుస్తోంది. ఇప్పటికే గోపీచంద్, బాలయ్యకు కథ చెప్పినట్టు తెలుస్తోంది. ఆకథ కూడా బాలయ్యకు నచ్చినట్టు తెలుస్తోంది. త్వరలోనే ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తారని తెలుస్తోంది. ఎలాగూ, జూన్ 10న బాలయ్య బర్త్ డే ఉంది.కాబట్టి ఆరోజు ఈ మూవీని ప్రకటించే అవకాశాలున్నాయని తెలుస్తోంది. గోపీచంద్ రీసెంట్‌గా సన్నీ డియోల్‌తో మంచి హిట్ అందుకున్న సంగతి తెలిసిందే. 'అఖండ 2' తర్వాత బాలయ్యబాబు సినిమా ఉండే అవకాశం ఉంది. ఈ సినిమాను కూడా మైత్రీ మూవీ మేకర్స్ వాళ్లే నిర్మించే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. ఇక బోయపాటి దర్శకత్వం లో బాలయ్య చేస్తున్న అఖండ–2 షూటింగ్ ప్రస్తుతం జార్జియాలో నడుస్తోంది.

# ప్రభాస్‌కి రుణపడివున్నా

మంచు విష్ణు ప్రధాన పాత్రలో ఆయన డ్రీమ్ ప్రాజెక్ట్‌గా రానున్న చిత్రం 'కన్నప్ప'. ముకేశ్ కుమార్‌సింగ్ దర్శకుడు. ప్రీతి ముకుందన్ కథానాయిక. జూన్ 27న ప్రేక్షకుల ముందుకురానుంది. దీంతో విష్ణు ప్రచారంలో జోష్ పెంచారు. వరుస ఇంటర్వ్యూల్లో కొన్ని ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.



### పాత్రల నిడివి ఎంతంటే..

ప్రభాస్‌ను మొదట అతిథి పాత్ర కోసం తీసుకున్నాం. కానీ 30 నిమిషాలు పెంచాం. 'కన్నప్ప'లో ముఖ్యమైన చివరి 50 నిమిషాలు ప్రేక్షకులు అతడిని చూస్తారు. మోహన్‌బాబు, ప్రభాస్ మధ్య సన్నివేశాలు అద్భుతంగా ఉంటాయి. మోహన్‌లాల్ పాత్ర 15 నిమిషాలు కనిపిస్తుంది. శివుడిగా అక్షయ్‌కుమార్ 10 నిమిషాలు స్క్రీన్‌పై కనిపిస్తారు. దీని మొత్తం రన్‌టైం 3 గంటల 10 నిమిషాలు.

### బాధ్యతతో పాటు భయం..

ఇప్పటివరకూ నా కెరీర్లో ఇంత భారీ సినిమా చేయలేదు. వీఎఫ్ఎక్స్ విషయంలో భయపడ్డాను. దీని ట్రైలర్ విడుదలైనప్పుడు అందులో కొన్ని తప్పులున్నాయని నాకు కొంతమంది మెసేజ్ చేశారు. వాళ్లను పిలిచి మాట్లాడాను. వీఎఫ్ఎక్స్ బాధ్యతలు వారికి అప్పగించాను. వాళ్లు ఓకే అంటేనే ఇప్పుడు ఫైనల్ అవుట్‌పుట్ బయటకు వస్తుంది. టీజర్, ట్రైలర్లలో చిన్న తప్పులు కనిపెట్టిన వారిని కూడా నేను అభినందించాను. అందుకే వారికి బాధ్యతలిచ్చాను.

### వారిపై పుస్తకం రాయిస్తున్నా..

తెలుగు సినిమా చరిత్రపై పుస్తకం రాయిస్తున్నాను. దీనికంటే ముందు ఇండస్ట్రీలోని నటీనటుల గురించి రాయించాలి. మరో 25 ఏళ్ల తర్వాత ఎస్వీ రంగారావు ఎవరనే ప్రశ్న ఎవరూ వేయకూడదు. ఈరోజు ఇండస్ట్రీలోని కొంతమంది హీరోలకు కూడా చిత్తూరు నాగయ్య ఎవరంటే తెలియకపోవచ్చు. అందుకే వారందరిపై ఒక పుస్తకం తీసుకురానున్నాను.

### ప్రభాస్‌కు రుణపడి ఉన్నా..

ప్రభాస్ కెరీర్లోనే నటనపరంగా 'కన్నప్ప' చిత్రం బెస్ట్ అవుతుందని ఆశిస్తున్నాను. ఈ సినిమా ఇంత భారీస్థాయిలో తెరకెక్కడానికి ప్రభాస్ ప్రధాన కారణం. ఇందులో పాత్ర గురించి చెప్పగానే వెంటనే అంగీకరించాడు. 'కన్నప్ప' పెద్ద హిట్ అవుతుందని ప్రతిసారి చెబుతూనే ఉన్నాడు. రక్తం పంచుకొని పుట్టకపోయినా ప్రభాస్ నా మంచి కోరుకుంటాడు. గతంలోనూ నా సినిమాల విడుదలకు ముందు సోషల్ మీడియాలో పోస్టు ఏమైనా చేయమంటావా అని అడిగేవాడు. ఈరోజుల్లో అలా ఎవరు ఉంటారు. అందుకే అతడికి రుణపడి ఉన్నాను.